ఆదివారం
18•2•2018
హైదరాబాద్
• వెల.6 రూ.
• సంపుటి 7 • సంచిక 252
• పేజీలు : 16 + (24/16) + 36 పేజీల ఆదివారం అనుబంధం

నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక
WWW. NTNEWS.COM
/NTDAILYONLINE
PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | KHAMMAM | NALGONDA | MAHABUBNAGAR | NIZAMABAD





శనివారం ప్రగతిభవన్‌లో తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపేందుకు పెద్ద సంఖ్యలో వచ్చిన ప్రజలకు అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు. (ఇన్‌సెట్) ప్రగతి భవన్‌లోని మైసమ్మ అమ్మవారి దేవాలయంలో సతీమణి శోభతో కలిసి ప్రత్యేక పూజలు చేస్తున్న ముఖ్యమంత్రి.

శతమానం భవతి!

ధూంధాంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా ఉత్సవాలు

- మహంకాళి దేవాలయంలో కవిత ప్రత్యేక పూజలు
- పెద్దఎత్తున రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు
- తెనాలిలో ఫ్లెక్సీలతో అభిమానం చాటుకున్న ఆంధ్రులు
- పోలండ్‌లో ఉత్సవాలు జరిపిన తెలంగాణ ఎన్నారైలు
- కేసీఆర్‌కు రాష్ట్రపతి, ప్రధాని, గవర్నర్ శుభాకాంక్షలు
- సీఎంను కలిసేందుకు వచ్చినవారితో కిక్కిరిసిన ప్రగతిభవన్
- నివాస ప్రాంగణంలోని మైసమ్మ ఆలయంలో సీఎం దంపతుల పూజలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

తెలంగాణ పండుగ చేసుకుంది! తెలంగాణలో ప్రతి పల్లెకు పండుగ తెచ్చిన అపూర్వనేత పుట్టిన రోజును తమ ఇంటి శుభకార్యంలా జరుపుకొంది! ప్రతి గ్రామం, మండలం, జిల్లా కేంద్రాల్లో పెద్ద ఎత్తున జన్మదిన వేడుకల్ని నిర్వహించారు. తమ భవితవ్యాన్ని బంగారుమయం చేస్తున్న జననేత జన్మదినం సందర్భంగా యువత బైకుల ప్రదర్శనలతో ఉత్సాహాన్ని చాటారు! నీళ్లుపారుతున్న చెలకల మధ్య జల నేతకు పాలాభిషేకాలు చేసి.. రైతులు మురిసిపోయారు! కేకులు కట్‌చేసి, పండ్లు పంచి కొందరు.. రక్తదానం చేసి మరికొందరు.. ముఖ్యమంత్రి పేరిట ఆలయాల్లో, మసీదులు, చర్చిల్లో పూజలు, ప్రార్థనలు చేసి ఇంకొందరు.. తోచిన మార్గాల్లో.. తోచిన పద్ధతుల్లో తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇటు హైదరాబాద్‌లో స్వయంగా ముఖ్యమంత్రిని కలిసి శుభాకాంక్షలు అందించేందుకు వచ్చినవారితో ప్రగతిభవన్ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. మంత్రులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు తరలివచ్చి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వేదపండితులు శతమానం భవతి అంటూ దీవెనలందజేశారు! ఆంధ్రప్రదేశ్, ఢిల్లీ, పోలండ్ తదితర చోట్ల కూడా కేసీఆర్‌పట్ల అభిమానం పెల్లుబికింది. టీఆర్‌ఎస్‌తోపాటు అనుబంధ సంఘాలు, ఉద్యోగ సంఘాలు, సామాజిక సేవా సంఘాలు, పలు సంస్థల ఆధ్వర్యంలోనూ వేడుకలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. జన్మదినం సందర్భంగా శనివారం

మిగతా 2వ పేజీలో



భారత పర్యటనలో ఉన్న ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహానీని ప్రధాని మోదీ శనివారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ద్వైపాక్షిక చర్చలకు తోడ్కొని వెళుతున్న దృశ్యం

ఉగ్రవాదం లేని ప్రపంచం కావాలి

భారత్, ఇరాన్ ఆకాంక్ష
తొమ్మిది ఒప్పందాలపై సంతకాలు

5

పీఎన్‌బీ కుంభకోణం

ముగ్గురి అరెస్టు

సీబీఐ అదుపులో గోకుల్‌నాథ్‌శెట్టి సహా మరో ఇద్దరు

- రూ.5,674 కోట్ల ఆభరణాలు సీజ్
- 293 ఎల్‌వోయూల దుర్వినియోగం మరో 224 ఎల్‌వోసీల అక్రమ వాడకం
- కుంభకోణం జరిగింది 2017-18లోనే
- సీబీఐ ఎఫ్‌ఐఆర్ స్కాంతో యూకో, ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంకులకు రూ.5,500 కోట్లకుపైగా నష్టం

కొనసాగుతున్న ఈడీ దాడులు



మహేశ్వరం యూనిట్ మూసివేస్తే రోడ్డునపడనున్న 900 మంది కార్మికులు

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) రూ.11,400 కోట్ల కుంభకోణం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తున్నది. ఇప్పటికే మొండి బకాయిల సమస్యతో ఉక్కిరిబిక్కిరవుతున్న భారతీయ బ్యాంకింగ్ రంగానికి.. పీఎన్‌బీ కుంభకోణం గుదిబండలా మారుతున్నది. మరోవైపు ఈ కేసును విచారిస్తున్న సీబీఐ.. ఈ వ్యవహారంలో ప్రధాన నిందితుడు నీరవ్ మోదీకి సహకరించిన ముగ్గురిని శనివారం అరెస్టు చేసింది. వీరిలో పీఎన్‌బీ మాజీ డిప్యూటీ జనరల్ మేనేజర్ గోకుల్‌నాథ్ శెట్టి కూడా ఉన్నారు. అటు దేశవ్యాప్తంగా నీరవ్ ఆస్తులపై దాడులు నిర్వహిస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఇప్పటిదాకా రూ. 5,674 కోట్ల విలువైన ఆభరణాలు సీజ్ చేసింది. ఈ కుంభకోణం హైదరాబాద్‌లోని మహేశ్వరం యూనిట్‌ను ప్రభావితం చేస్తుండగా, ఇది మూతబడితే దాదాపు 900 మంది రోడ్డునపడనున్నారు. ఇందులో 110 మంది వికలాంగులే కావడం గమనార్హం. ఇదిలావుంటే సీబీఐ తాజా ఎఫ్‌ఐఆర్‌లో పెద్ద ఎత్తున ఎల్‌వోయూలు, ఎల్‌వోసీలు దుర్వినియోగానికి గురైనట్లు తేలగా, ఈ కుంభకోణం జరిగింది ఈ ఆర్థిక సంవత్సరంలోనేనని, 2011లో జరిగితే దీని విలువ మరింత ఎక్కువగా ఉండొచ్చన్న అంచనాను సీబీఐ వ్యక్తం చేస్తుండటం గమనార్హం.

వివరాలు 11వ పేజీలో

రైతుకు పెట్టుబడిపై కన్నడనాట ప్రశంసలు

దేశం దృష్టిని ఆకర్షించిన సీఎం కేసీఆర్ ఆలోచన

పథకంపై కర్ణాటక అధ్యయనం.. రాష్ట్ర అధికారులతో కర్ణాటక అదనపు ప్రధాన కార్యదర్శి భేటీ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

వ్యవసాయాన్ని పండుగ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషికి అన్ని వర్గాల నుంచి ప్రశంసలు లభిస్తున్నాయి. రైతులకు పెట్టుబడి సాయం పథకాన్ని కేంద్ర ప్రభుత్వంతోపాటు, పలు రాష్ట్రాలు అభినందిస్తున్నాయి. ఇప్పటికే నీతి ఆయోగ్ ఈ పథకం ప్రాముఖ్యాన్ని గుర్తించగా.. తాజాగా కర్ణాటక ప్రభుత్వం కూడా తమ రాష్ట్రంలో అమలుచేయాలని ఆలోచిస్తున్నది. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య.. ఆ రాష్ట్ర ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి రాజీవ్‌చావ్లాను పథకాన్ని అధ్యయనం చేయాలని రాష్ట్రానికి పంపించారు. శనివారం రాజీవ్‌చావ్లా తెలంగాణ సచివాలయంలో రెవెన్యూ, వ్యవసాయశాఖ ఉన్నతాధికారులతో సమావేశమై చర్చించారు. పథకానికి సంబంధించిన పూర్తివివరాలు, సాధ్యాసాధ్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. కర్ణాటకలో 'రైత బేలకు' పేరుతో పథకాన్ని అమలుచేయాలని భావిస్తున్నట్టు చావ్లా తెలిపారు. తెలంగాణలో మాదిరిగా రెండుపంటలకు కాకుండా కేవలం వర్షాధార పంటలకే పెట్టుబడి ఇవ్వనున్నట్టు చెప్పారు. మరోవైపు పెట్టుబడిని కూడా తెలంగాణ రాష్ట్రంలో ఎకరానికి రూ.4,000 ఇవ్వనుండగా, కర్ణాటకలో రూ.రెండు వేలు మాత్రమే ఇవ్వనున్నట్టు వివరించారు. తెలంగాణలో ఎలాంటి పరిమితులు విధించకుండా పథకం అమలుచేస్తుండగా, కర్ణాటకలో మాత్రం ఐదు హెక్టార్ల పరిమితి విధిస్తున్నట్టు తెలిపారు. తెలంగాణలో

మిగతా 2వ పేజీలో



ఉప్పల్ స్టేడియంలో స్వచ్ఛ సర్వేక్షణ - 2018 కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేయిస్తున్న మంత్రులు నాయిని, మహేందర్‌రెడ్డి, ఎంపీ మల్లారెడ్డి, మేయర్ బొంతు రామ్మోహన్, ఎమ్మెల్యేలు, తదితరులు

అందరం కలిస్తేనే స్వచ్ఛత

పరిశుభ్రతలో హైదరాబాద్‌ను అగ్రగామిగా నిలుపుదాం
మహిళలు, విద్యార్థులు ముందుండాలి.. నగరవాసులకు ప్రముఖుల విజ్ఞప్తి
ఉప్పల్ స్టేడియంలో అట్టహాసంగా స్వచ్ఛ సర్వేక్షణ చైతన్య సభ
సీఎం కేసీఆర్ సేవలను కొనియాడిన వక్తలు

6



ఆదిలాబాద్ రిమ్స్‌లో నాణ్యమైన వైద్యసేవలు

కేంద్రమంత్రి హన్స్‌రాజ్ గంగారాం కితాబు

14

2553 లైన్‌మెన్ పోస్టుల భర్తీ

3

విద్యుత్‌శాఖలో భారీ నోటిఫికేషన్.. 21 నుంచి దరఖాస్తులు.. ఏప్రిల్ 8న పరీక్ష

అమ్మ కడుపులోనే అమ్మాయికి సమాధి!

17 రాష్ట్రాల్లో గణనీయంగా పడిపోయిన బాలబాలికల పుట్టుక నిష్పత్తి
గుజరాత్‌లో అత్యంత దారుణం.. వెయ్యి మంది బాలురకు 854 మంది బాలికలే
పిండనిర్ధారణ పరీక్షలు, అబార్షన్లే కారణం.. వెల్లడించిన నీతిఆయోగ్ నివేదిక
ప్రభుత్వాలు మేల్కొవాలని హితవు



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: మహిళలు పాలకులవుతున్నారు.. శాస్త్రవేత్తలవుతున్నారు.. వాణిజ్యవేత్తలు, విద్యావేత్తలవుతున్నారు.. అయినా కూడా.. కాస్త చీకటి పడిన తర్వాత ఒంటరిగా తిరుగలేని పరిస్థితులు ఉన్న మన సమాజంలో తల్లి కడుపులోంచి బయటికి రావటానికి కూడా అన్ని అడ్డంకులే నెలకొని ఉన్నాయి. దేశంలో 'బాలబాలికల పుట్టుక నిష్పత్తి' (సెక్స్ రేషియో ఎట్ బర్త్ – ఎస్‌ఆర్‌బీ)కి సంబంధించిన తాజా గణాంకాలు దీనికి అద్దం పడుతున్నాయి. 21 పెద్ద రాష్ట్రాలకుగాను 17 రాష్ట్రాల్లో ఈ నిష్పత్తి గతంలోకంటే మరింత క్షీణించింది. అంటే, జన్మిస్తున్న బాలుర సంఖ్యకు బాలికల సంఖ్యకు మధ్య పొంతన ఉండటం లేదు. ప్రధాని స్వరాష్ట్రం గుజరాత్‌లో ఈ పరిస్థితి మరింత ఘోరంగా ఉంది. అక్కడ ప్రతి వెయ్యి మంది బాలురకు 854 మంది బాలికలు మాత్రమే

మిగతా 5వ పేజీలో



శనివారం ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి






శనివారం ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు చెప్తున్న ఆర్థికమంత్రి ఈటల రాజేందర్, విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, చిత్రంలో మిషన్‌భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి, శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, చిత్రంలో సీఎం మనుమడు హిమాన్షు కూడా ఉన్నారు.



శనివారం ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు చెప్తున్న ఎంపీ బాల్క సుమన్, ఎమ్మెల్సీలు శంభీపూర్‌రాజు, కర్నె ప్రభాకర్, టీఎస్ ఐఐసీ చైర్మన్ గ్యాదరి బాలమల్లు



శనివారం ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు చెప్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషి



సీఎం కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు చెప్తున్న డీజీపీ మహేందర్‌రెడ్డి

శతమానం భవతి!

మొదటిపేజీ తరువాయి...

ప్రగతిభవన్‌లోని మైసమ్మ అమ్మవారి దేవాలయంలో ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన సతీమణి శోభ ప్రత్యేక పూజలుచేశారు. ప్రగతిభవన్‌లో పనిచేసే కార్మికులతో సీఎం కేసీఆర్ గ్రూపు ఫొటో దిగారు. కేసీఆర్‌కు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర ఆరోగ్య మంత్రి ప్రకాశ్‌నడ్డా, గవర్నర్ నరసింహన్, మహారాష్ట్ర గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు, బీహార్ గవర్నర్ సత్యపాల్ మాలిక్, ఏపీ సీఎం చంద్రబాబు, ఛత్తీస్‌గఢ్ సీఎం రమణ్‌సింగ్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు. కేసీఆర్‌కు ఫోన్ చేసిన రాష్ట్రపతి.. ఆయురారోగ్యాలతో నిండు జీవితం గడుపాలని ఆకాంక్షించారు. ఇటువంటి మరెన్నో పుట్టినరోజులను జరుపుకోవాలని ప్రధాని మోదీ ట్విట్టర్‌లో ఆకాంక్షించారు. దీర్ఘకాలం ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్ర ప్రజలకు సేవ చేయాలని నరసింహన్ తన సందేశంలో ఆకాంక్షించారు. కేసీఆర్ జన్మదినం సందర్భంగా సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారి ఆలయంలో కవిత పూజలుచేశారు. ఏపీ, తమిళనాడుతోపాటు పోలండ్‌లోనూ వేడుకలు నిర్వహించారు.

తెలంగాణ భవన్‌లో..

సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకల్ని ఎమ్మెల్సీ, టీఆర్‌ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్లతో ఎంపీ కవితను ఆహ్వానించారు. తెలంగాణ తల్లికి పూల మాల వేసిన అనంతరం కవిత కేక్ కట్‌చేశారు. యువజన విభాగం, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో శంభీపూర్‌రాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల అకాంక్షను నెరవేర్చిన యోధుడు సీఎం కేసీఆర్ అన్నారు. వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ మాట్లాడుతూ తెలంగాణ సాధించినందుకు ప్రజలందరూ కేసీఆర్‌కు రుణపడి ఉన్నారని అన్నారు. భవిష్యత్‌లో బంగారు తెలంగాణ సాఫల్యం అవుతుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద విశ్వాసం వ్యక్తంచేశారు. 60 ఏండ్ల తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన యోధుడు సీఎం కేసీఆర్‌ను రాష్ట్ర ప్రజలు దేవుడిలా భావిస్తున్నారని టీఆర్‌ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మహమూద్‌అలీ, మంత్రి తలసాని, విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు కర్నె ప్రభాకర్, ఎం శ్రీనివాస్‌రెడ్డి, గొర్రెలు, మేకల అభివృద్ధి సంస్థ చైర్మన్ రాజయ్యయాదవ్, టాంకాం చైర్మన్ రంగారెడ్డి, హజ్ కమిటీ చైర్మన్ మసిఉల్లాఖాన్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సయ్యద్ అక్బర్‌హుస్సేన్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రైవేటు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గంధం రాములు, తెలంగాణ జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేడే రాజీవ్ సాగర్, నాయినేని రాజేశ్వర్‌రావు, కేసీఆర్ సేవాదళం అధ్యక్షుడు అమీర్ తదితరులు పాల్గొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన శంకర్‌గౌడ్ తెచ్చినకేక్‌ను ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, టాంకాం చైర్మన్ రంగారెడ్డి కట్‌చేశారు. మాజీ కార్పొరేటర్ చెకోలేకర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ కేక్‌ను మంత్రి పద్మారావు కట్‌చేశారు. నానక్‌రామ్‌గూడలోని చిత్రపురి కాలనీలో ఏర్పాటు చేసిన కేక్‌ను రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి టీ హరీశ్‌రావు, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి కట్‌చేశారు.

జలవిహార్‌లో..

నెక్లెస్‌రోడ్‌లోని జలవిహార్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను నిజామాబాద్ ఎంపీ కవిత కట్‌చేశారు. మహిళలకు చీరెలు పంపిణీచేశారు. రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. వికలాంగులకు ట్రై సైకిళ్లు, చేతి కర్రలు, పేద మహిళలకు కుట్టుమిషన్లు అందించారు. కార్యక్రమంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్సీలు మైనంపల్లి హన్మంతరావు, శంభీపూర్ రాజు, టీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోగినపల్లి సంతోష్‌కుమార్, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ అయాచితం శ్రీధర్, టీఆర్‌ఎస్ కార్పొరేటర్లు, స్థానిక నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఢిల్లీలో...

దేశ రాజధాని ఢిల్లీలోని కేసీఆర్ అధికార నివాసంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. సీఎం వ్యక్తిగత అదనపు కార్యదర్శి అమరేందర్‌రావు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. చిన్నారి గనిష్క చేతుల మీదుగా కేక్ చేయించారు.

సీఎంకు పలువురి శుభాకాంక్షలు

కేసీఆర్‌కు మండలి చైర్మన్, స్పీకర్, మంత్రులు, ఇతర ప్రముఖులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సీపీఏ) సమావేశంలో పాల్గొనేందుకు బీహార్ రాజధాని పాట్నాకు వెళ్లిన స్వామిగౌడ్, మధుసూదనాచారి అక్కడి నుంచి వేర్వేరుగా సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సీఎంకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మండలి చైర్మన్ స్వామిగౌడ్ మీడియాకు వీడియో సందేశం పంపించారు. తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నవి కేసీఆర్ ఈ రోజు నిజం చేస్తున్నారన్నారు. స్పీకర్ మధుసూదనాచారి సీఎంకు ఫోన్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యంతో మెలగాలని, తెలంగాణ రాష్ట్రానికి మరింత సేవ చేసి దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలుపాలని, ప్రపంచంలోనే గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. కేసీఆర్‌కు ఉప ముఖ్యమంత్రి కడియం శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ ఆశించినట్టుగా తెలంగాణ విద్యారంగాన్ని దేశంలో అంతా ప్రశంసించే స్థాయికి తీసుకెళుతామన్నారు.

ముద్దులొలికెడు పద్యాల ముఖ్యమంత్రి..

అవధాన సరస్వతీ పీఠానికి చెందిన మాడుగుల నాగఫణిశర్మ కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ముద్దులొలికెడుపద్యాల ముఖ్యమంత్రి.. వర తెలంగాణ వీణకు ప్రథమతంత్రి.. ఆయురారోగ్యమైశ్వర్య మన్ని కలిగి అలరుగావుత విపుల చంద్రార్క మనగ.. అంటూ తేటగీతి పద్య రూపంలో సందేశం పంపించారు.



శనివారం ప్రగతిభవన్‌లో శుభాకాంక్షలు చెప్పేందుకు వచ్చిన ప్రజాప్రతినిధులు, ప్రముఖులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్. చిత్రంలో ఎంపీ బాల్క సుమన్, ఎమ్మెల్సీలు శంభీపూర్‌రాజు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, నారదాసు లక్ష్మణరావు, ఎమ్మెల్యేలు వీ శ్రీనివాస్‌గౌడ్, కేపీ వివేకానంద్, టీఎస్ఐఐసీ చైర్మన్ గ్యాదరి బాలమల్లు కూడా ఉన్నారు.



ఆవేశపు విల్లంబతడు

హ్యాపీ బర్త్‌డే డాడ్.. అంటూ ట్వీట్ చేసిన మంత్రి కేటీఆర్.. ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. 'వీ రాధి వీరుడు అతడు.. విజయానికి బావుటా అతడు.. ఆవేశపు విల్లంబతడు.. ఆలోచన శిఖరంబడతడు.. అంటూ చిన్న కవితను కూడా ట్విటర్ పోస్ట్‌చేశారు.



మీ కూతురిగా పుట్టడం నా అదృష్టం

'హ్యాపీ బర్త్‌డే డియర్ ఫాదర్' అంటూ ట్వీట్ చేసిన కేసీఆర్ కుమార్తె, ఎంపీ కల్వకుంట్ల కవిత.. 'మీ కూతురిగా పుట్టడం అదృష్టంగా భావిస్తున్నాను. మీకు అనుచరురాలిగా ఉన్నందుకు గర్విస్తున్నాను' అని పేర్కొన్నారు.

కిక్కిరిసిన ప్రగతిభవన్ పరిసరాలు

ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పలువురు మంత్రులు, టీఆర్‌ఎస్ నాయకులు, ప్రముఖులు, అధికారులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అభిమానులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలతో బేగంపేట ప్రగతిభవన్ పరిసర ప్రాంతాలు కిక్కిరిశాయి. సీఎంను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో టీఆర్‌ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కే కేశవరావు, డిప్యూటీ సీఎంలు మహమూద్‌అలీ, కడియం శ్రీహరి, మంత్రులు ఈటలరాజేందర్, ఇంద్రకరణ్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, నాయిని నర్సింహారెడ్డి, పోచారంశ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, చందూలాల్, తలసాని, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి, సమాచార హక్కు ప్రధాన కమిషనర్ రాజాసదారాం, కమిషనర్ బుద్ధామురళి, మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, ప్రభుత్వ ప్రధాన సలహాదారు రాజీవ్‌శర్మ, జీహెచ్‌ఎంసీ మేయర్ బొంతు రామ్మోహన్, టీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోగినపల్లి సంతోష్‌కుమార్, అసెంబ్లీ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్, మండలి చీఫ్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి, టీఎస్ఎండీసీ చైర్మన్ శేరి సుభాష్‌రెడ్డి, ఎంపీలు బీబీ పాటిల్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, గుత్తా సుఖేందర్‌రెడ్డి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, పసునూరి దయాకర్, మల్లారెడ్డి, బాల్క సుమన్, ఎమ్మెల్యేలు వీ శ్రీనివాస్ గౌడ్, ఆర్ కృష్ణయ్య, వివేకానంద, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, నారదాసు లక్ష్మణ్‌రావు, టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషి, డీజీపీ మహేందర్‌రెడ్డి, సలహాదారు అనురాగ్‌శర్మ, సినీనటులు నారాయణమూర్తి, నరేశ్, పరుచూరి వెంకటేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు. టీఎస్ఐఐసీ చైర్మన్ గ్యాదరి బాలమల్లు, సాంస్కృతిక సారథి రసమయి బాలకిషన్, ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి సీఎంకు ప్రత్యేక జ్ఞాపికను అందచేశారు. బొంతు రామ్మోహన్ దంపతులు కేసీఆర్ దంపతులకు నూతన వస్త్రాలు అందించారు. నమస్తే తెలంగాణ ఎడిటర్ కట్టా శేఖర్‌రెడ్డి, తెలంగాణ టుడే ఎడిటర్ కే శ్రీనివాస్‌రెడ్డి, ఐజేయూ నేతలు కే శ్రీనివాస్‌రెడ్డి, దేవులపల్లి అమర్, విరాహత్‌అలీ, హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు రాజమౌళిచారి, ప్రధానకార్యదర్శి విజయ్‌కుమార్‌రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్‌రెడ్డి, తెలంగాణ హోటల్స్ అసోసియేషన్ నేతలు సద్ది వెంకట్‌రెడ్డి, జగదీశ్వర్‌రావు, దండేశ్వర్‌రావు, తెలంగాణ గ్రూప్ 1 అధికారుల సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్‌గౌడ్, నేతలు హన్మంత్‌నాయక్, అలోక్‌కుమార్, అజయ్, నాగరాజు తదితరులు కూడా ముఖ్యమంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ధర్మపురి, వేములవాడ ఆలయాల పూజారులు జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా ఆశీర్వదించారు. ఆయురారోగ్యాలతో ఉండాలని దీవించారు. వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు వీరితోపాటు ఉన్నారు.



పేరు పెట్టి.. అభిమానాన్ని చాటి..

వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండల కేంద్రంలోని హనుమాండ్ల గడ్డకు చెందిన బోడోళ్ల శిరీష, సాయి దంపతులకు రెండో కాన్పులో శనివారం స్థానిక పీహెచ్‌సీలో బాబు పుట్టాడు. సీఎం కేసీఆర్ పుట్టిన రోజు కలిసిరావడంతో ఆ బిడ్డకు చంద్రశేఖర్‌గా నామకరణం చేసి సీఎం కేసీఆర్‌పై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. – **గోపాల్‌పేట**

రైతుకు పెట్టుబడిపై కన్నడనాట ప్రశంసలు

మొదటిపేజీ తరువాయి...

వ్యవసాయ, ఉద్యాన, తోటపంటలకు విస్తరించడం, రెండుపంటలకు పెద్దమొత్తంలో పెట్టుబడి ఇస్తుండటం పట్ల చావ్లా ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌పై ప్రశంసలు కురిపించారు. ఇంత గొప్ప పథకం అమలుచేయడం వల్ల రైతుల కష్టాలు తీరే అవకాశం ఉందని, ఇదేవిధంగా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆలోచిస్తే వ్యవసాయం పండుగగా మారుతుందని అభిప్రాయపడ్డారు.



కేసీఆర్ తాతను చూశాడు..!

అనారోగ్యంతో బాధపడుతూ కేసీఆర్‌ను చూడాలని కోరుకున్న 11 ఏండ్ల విఘ్నేశ్ కల నెరవేరింది. వరంగల్ జిల్లా కాజీపేటకు చెందిన విఘ్నేశ్ జన్యుసంబంధ వ్యాధితో మూడేండ్లుగా ఇంటికే పరిమితమయ్యాడు. సీఎం కేసీఆర్‌ను టీవీలో చూస్తూ ఆయనపై అభిమానం పెంచుకున్నాడు. దీంతో కేసీఆర్ తాతను చూడాలనుకుంటున్నట్లుగా ఇటీవల తల్లిదండ్రులకు చెప్పాడు. విషయం తెలుసుకున్న సీఎం తన పుట్టిన రోజున విఘ్నేశ్‌ను ప్రగతిభవన్‌కు పిలిపించారు. ప్రగతి భవన్ చేరుకున్న విఘ్నేశ్‌ను కేసీఆర్ అప్యాయంగా పలుకరించారు. షేక్ హ్యాండ్ ఇచ్చి బాబులో కొత్త ఉత్సాహాన్ని నింపారు. బాలుడి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. బాలుడికి అయ్యే వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు.

ముహూర్తం



సూర్యోదయం: 6.45 గంటలకు



సూర్యాస్తమయం: 6.15 గంటలకు

హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర రుతువు, ఫాల్గుణమాసం, శుక్లపక్షం, విదియ తె. 4.53 వరకు, తదుపరి తదియ. నక్షత్రం: పూర్వాభాద్ర మ. 12.47 వరకు తదుపరి ఉత్తరాభాద్ర. అమృత ఘడియలు: తె. 4.21 నుంచి 5.57 వరకు, రాహుకాలం: సాయంత్రం 4.49 నుంచి 6.15 వరకు, దుర్ముహూర్తం: సాయంత్రం 4.43 నుంచి 5.29 వరకు, వర్జ్యం: లేదు

లోకం పోకడ



పిల్లలందరికీ బుక్స్‌తో పాటు బుల్లెట్లు.. పెన్నులతోపాటు గన్నులు మనమే పంపిణీ చేద్దాం..

కాంగ్రెస్‌ను ప్రజలే పాతరేస్తరు

- కేసులు, అబద్ధాలు, దగాకు అడ్రస్ ఆ పార్టీ
- 60 ఏండ్లలో తాగునీరు కూడా ఇవ్వలేదు
- మిషన్ భగీరథతో ఇంటింటికీ తాగునీళ్లు
- కృష్ణా జలాల్లో పాలమూరుకే ప్రాధాన్యం
- నీటిపారుదలశాఖ మంత్రి టీ హరీశ్‌రావు
- నారాయణపేటలో రూ.40 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు




మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేటలో జరిగిన బహిరంగసభకు భారీసంఖ్యలో హాజరైన ప్రజలు. పట్టణంలో వెజ్-నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి హరీశ్‌రావు, చిత్రంలో మంత్రి లక్ష్మారెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

వనపర్తి, నమస్తే తెలంగాణ ప్రధాన ప్రతినిధి: సాగునీటి ప్రాజెక్టులపై కేసులు వేస్తున్న కాంగ్రెస్‌ను ప్రజలు మరో పదేండ్ల వరకు పాతరేస్తారని నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు హెచ్చరించారు. అరవైఏండ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన పార్టీలు ప్రజలకు తాగునీటి వసతిని కూడా కల్పించలేకపోయాయని ఆయన విమర్శించారు. కానీ, రెండు, మూడునెలల్లో మిషన్ భగీరథ పనులన్నీ పూర్తి చేసి ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరందిస్తామని ప్రకటించారు. బ్రిజేశ్‌కుమార్ అవార్డు పాసైన తర్వాత కేటాయించే కృష్ణానీటి వాటాలో మొదటి ప్రాధాన్యం ఉమ్మడి పాలమూరు జిల్లాకే దక్కుతుందని చెప్పారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేట నియోజకవర్గంలో రూ.40 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు హరీశ్‌రావు శంకుస్థాపనలు చేశారు. అనంతరం నారాయణపేటలో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన భారీ బహిరంగసభలో మంత్రి హరీశ్‌రావు మాట్లాడారు. నీళ్ల కోసమే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని, అదేస్ఫూర్తితో టీఆర్‌ఎస్ ప్రభుత్వం అవకాశమున్న ప్రాజెక్టులన్నింటినీ చేపట్టిందని చెప్పారు. ప్రధానంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను సస్యశ్యామలం చేయాలని పదిలక్షల ఎకరాల ఆయకట్టు సామర్థ్యంతో పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టును సీఎం కేసీఆర్ చేపట్టారని పేర్కొన్నారు. జూరాల ప్రాజెక్టుపై ఆధారపడ్డ భీమా, కోయిల్‌సాగర్, నెట్టెంపాడు ఎత్తిపోతల పథకాలకే నీళ్లు సక్రమంగా అందివ్వడంలేదని, అలాంటిది పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని సైతం జూరాలపై ఏర్పాటుచేయాలంటున్న ప్రతిపక్షాల మాటలను ప్రజలు అర్థం చేసుకోవాలని మంత్రి హరీశ్‌రావు కోరారు. 'రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 24 గంటల కరంట్‌ను ఉచితంగా అందిస్తుంటే కాంగ్రెస్ అబద్ధపు ప్రచారంతో ప్రజలను గందరగోళపరిచే ప్రయత్నం చేస్తున్నది. దేశంలో కరంట్ సమృద్ధిగా ఉందని చెప్పే ఇక్కడి కాంగ్రెస్ నాయకులు.. కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో 24 గంటల కరంట్‌ను రైతులకు ఎందుకు తెప్పించడం లేదు? టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై కాంగ్రెస్ పూటకోమాట మాట్లాడుతున్నది. కాంగ్రెస్ అంటే కేసులు, కాంగ్రెస్ అంటే అబద్ధాలు, కాంగ్రెస్ అంటే మోసం, దగా అన్నట్టు తెలంగాణలో ఆ పార్టీ నాయకులు వ్యవహరిస్తున్నారు. వీటిని ప్రజలు గమనిస్తున్నారు' అని హరీశ్‌రావు పేర్కొన్నారు. నారాయణపేట నియోజకవర్గానికి పాలమూరు ఎత్తిపోతల ద్వారా 1.2 లక్షల ఎకరాలకు సాగునీరు అందించి తీరుతామని ప్రకటించారు. కార్యక్రమాల్లో మంత్రులు జూపల్లి కృష్ణారావు, లక్ష్మారెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రాజేందర్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ పాల్గొన్నారు.

పుట్టగతులుండవని కాంగ్రెస్ కుట్రలు

'ప్రాజెక్టు పనులు పూర్తయి సాగునీరందితే, కాంగ్రెస్‌కు పుట్టగతులు ఉండవన్న ఉద్దేశంతో ఆ పార్టీ అడుగడుగునా ఆటంకాలు కల్గిస్తున్నది. ఢిల్లీస్థాయిలో పాలమూరు ఎత్తిపోతలపై కేసులు వేయిస్తూ పనులను అడ్డుకుంటున్నది. కాంగ్రెస్ తప్పిదాల వల్ల రైతులు, ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. అడవుల పేరుతో గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసులు వేసి ప్రాజెక్టులకు ఆటంకం కలిగిస్తూ కాంగ్రెస్ కాలం గడుపుతున్నది. దీంతో ప్రాజెక్టు పనుల్లో వేగం తగ్గింది. అయినప్పటికీ హైకోర్టు ద్వారా వెసులుబాటు తీసుకొని పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పరిధిలోని కాల్వలు, రిజర్వాయర్ల పనులను వేగవంతం చేస్తున్నాం'అని మంత్రి హరీశ్‌రావు చెప్పారు.

కోటి ఎకరాల మాగాణి లక్ష్యం

గతంలో జూరాల ప్రాజెక్టు నిర్మాణానికి 25ఏండ్లకు పైగా సమయం తీసుకున్న కాంగ్రెస్‌కు.. నేడు రాష్ట్రంలో యుద్ధప్రాతిపదికన చేపడుతున్న ప్రాజెక్టుల పనితీరు ఏ మాత్రం నచ్చడం లేదు. కాంగ్రెస్ హయాంలో నీటిపారుదల శాఖ మంత్రులుగా పనిచేసిన పొన్నాల, సుదర్శన్‌రెడ్డి ఏ ఒక్కరోజు ప్రాజెక్టుల పనులను సందర్శించిన చరిత్ర లేదు. మంత్రి హరీశ్‌రావు మూడేండ్లలో ఒక్కో ప్రాజెక్టును 30 దఫాలుగా పర్యవేక్షించారు. కోటి ఎకరాల మాగాణి లక్ష్యంగా ప్రాజెక్టులు పనులు సాగుతున్నాయి.

– మంత్రి జూపల్లి కృష్ణారావు

ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

ప్రజారోగ్యంపై టీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నది. రాష్ట్రంలోని ప్రజలందరికీ కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన ఆపరేషన్లు, అద్దాల పంపిణీ ఉచితంగా చేపట్టబోతున్నది. కొడంగల్, నారాయణపేటకు సాగునీరందించే విషయాన్ని కాంగ్రెస్ నాయకులు రాజకీయం చేస్తున్నారు. పాలమూరు ఎత్తిపోతలతో నారాయణపేట సస్యశ్యామలమవుతుంది.

–వైద్యారోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి

కాంగ్రెస్‌ది కపటనాటకం

రాష్ట్రంలో కాంగ్రెస్ కటప నాటకం ఆడుతున్నది. 2014లో గవర్నర్ పాలనలో జీవో నంబరు 69 తీసుకొచ్చారు. దీని ద్వారా నారాయణపేట, కొడంగల్ ప్రాంతానికి సాగునీరు వచ్చే అవకాశం లేదు. నీళ్లురాని ఈ జీవో ద్వారా రాజకీయం చేయాలని కాంగ్రెస్ చేస్తున్న ప్రయత్నాలను ఈ ప్రాంత ప్రజలు తిప్పికొట్టాలి.

–ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి





శనివారం ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, తలసాని శ్రీనివాస్‌యాదవ్, అజ్మీరా చందూలాల్



భూదాతకు క్షీరాభిషేకం: ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు జన్మదినాన్ని ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ముక్రా(కే) దళిత బస్తీలో ఘనంగా జరుపుకున్నారు. బస్తీవాసులకు ప్రభుత్వం అందజేసిన 90 ఎకరాల్లో వేసుకున్న పంటల మధ్య కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి అభిమానాన్ని చాటుకున్నారు. - ఆదిలాబాద్, నమస్తే తెలంగాణ ప్రతినిధి



శనివారం ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న మండలి చీఫ్ విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి

టీఎస్‌ఆర్టీసీలో 280 కానిస్టేబుళ్ల భర్తీకి ప్రభుత్వం అనుమతి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్‌ఆర్టీసీ)లో 280 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా ఈ పోస్టులను భర్తీ చేసేందుకు అనుమతిస్తూ ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి ఎన్ శివశంకర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. పోస్టుల భర్తీకి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డుకు ఆయన సూచించారు.

2553 లైన్‌మెన్ పోస్టుల భర్తీ

విద్యుత్‌శాఖలో భారీ నోటిఫికేషన్

21 నుంచి దరఖాస్తులు.. ఏప్రిల్ 8న పరీక్ష

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: విద్యుత్‌శాఖలో భారీ నోటిఫికేషన్ విడుదలయింది. నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ (టీఎస్‌ఎన్పీడీసీఎల్) పరిధిలోని 5 సర్కిళ్లలో మొత్తం 2553 జూనియర్ లైన్‌మెన్ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇందుకోసం ఏప్రిల్ 8న పరీక్ష నిర్వహిస్తారు. ఈ నెల 21 నుంచి మార్చి 19 సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో www.tsnpdcl.in ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సంస్థ చైర్మన్, ఎండీ అన్నమనేని గోపాల్‌రావు శనివారం ఓ ప్రకటనలో సూచించారు. ఏప్రిల్ 2 నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, ఏప్రిల్ 8న పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. పూర్తి వివరాలకు సంస్థ అధికారిక వెబ్‌సైట్‌ను చూడాలని పేర్కొన్నారు.

పోస్టుల వివరాలు

సర్కిల్	పోస్టులు
వరంగల్	575
కరీంనగర్	674
ఖమ్మం	365
నిజామాబాద్	500
ఆదిలాబాద్	439
మొత్తం	**2553**

తెలంగాణ రాత మార్చిన కేసీఆర్

- విప్లవాత్మక నిర్ణయాలతో మూడేండ్లలోనే అద్భుత విజయాలు
- జూలైలోగా మిషన్‌భగీరథ ద్వారా 10 లక్షల కుటుంబాలకు తాగునీరు
- లెర్నింగ్ టు గ్రోకు సిసలైన నిర్వచనం తెలంగాణ
- మద్రాస్ మేనేజ్‌మెంట్ సభలో మంత్రి కే తారకరామారావు



శనివారం చెన్నైలో మద్రాస్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ మంత్రి కేటీఆర్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ప్రజలకు మేలు చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని.. వాస్తవిక దృష్టితో.. అకుంఠిత దీక్షతో, అహర్నిశలు శ్రమిస్తే.. అతిపిన్న రాష్ట్రమైనప్పటికీ.. అద్భుతాలు సృష్టించవచ్చనే విషయాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు నిరూపించారని ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కే తారకరామారావు అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాత మార్చిన మహానేత కేసీఆర్ అని చెప్పారు. మద్రాస్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ చెన్నైలో నిర్వహిస్తున్న 2018 వార్షిక సమావేశానికి కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 'లెర్నింగ్ టు గ్రో' అనే అంశంపై తెలంగాణ రాష్ట్ర అనుభవాలను వివరించారు. అనేక సందేహాలను నివృత్తి చేసి.. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్‌వన్‌గా నిలబెట్టిన విధానాన్ని తెలియజేశారు. గత మూడేండ్లలో ప్రభుత్వం సాధించిన ఘనవిజయాలను సభ ముందుంచారు.'అభివృద్ధి చెందే క్రమంలో అనేక విషయాలను నేర్చుకుంటూ అద్భుతమైన ఫలితాల్ని సాధించిన రాష్ట్రంగా తెలంగాణ దేశంలోనే ఖ్యాతినార్జించింది. తెలంగాణ ఒక స్టార్టప్ స్టేట్. దాదాపు నాలుగేండ్లు ప్రత్యేకరాష్ట్రంగా కొనసాగిన హైదరాబాద్ రాష్ట్రంలో మద్రాస్ నుంచి విడిపోయిన ఆంధ్ర రాష్ట్రాన్ని తీసుకొచ్చి 1956లో కలిపేశారు. దీంతో సరికొత్త సమస్యలు పుట్టుకొచ్చాయి.. అనేక ఆందోళనలు జరిగాయి' అన్నారు. ఫలితంగా 2014లో కొత్త రాష్ట్రం ఆవిర్భవించినప్పుడు అనేక ఆందోళనలు, అపోహలు నెలకొన్నాయని.. హైదరాబాద్‌లో పెట్టుబడులు తగ్గుతాయని, కొత్త పెట్టుబడులు రావని.. ఇలా రకరకాలుగా మాట్లాడుకున్నారని చెప్పారు. రైతులకు, పరిశ్రమలకు విద్యుత్తు కూడా సక్రమంగా సరఫరా చేయలేని పరిస్థితులుండేవన్నారు. కానీ, లక్ష్యాలు వాస్తవికంగా ఉన్నప్పుడు.. వాటిని ఎలాగైనా సాధించాలన్న పట్టుదల ఉన్నప్పుడు తప్పకుండా విజయం సాధిస్తామని.. తమ ముఖ్యమంత్రి నిరూపించారని తెలిపారు. నష్టాలతో నడుస్తున్న విద్యుత్తులో స్వయం సమృద్ధియే కాకుండా ఎవరికైనా ఇవ్వగలిగే స్థాయికి చేరుకున్నామన్నారు. తాగునీటి సమ స్య పరిష్కారానికి మిషన్ భగీరథ అనే బృహత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. ఈ ఏడాది జూలైలోగా మిషన్ భగీరథ ద్వారా పది లక్షల కుటుంబాలకు తాగునీటిని అందిస్తామన్నారు. మంచినీటి పైపులతో ఫైబర్ ఆప్టిక్‌ను జత చేసి ఇంటింటికి ఇంటర్నెట్ కనెక్షన్‌ను మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఎవరు దరఖాస్తు చేసినా టీఎస్ ఐపాస్ విధానం ద్వారా పదిహేను రోజుల్లో పరిశ్రమలకు అనుమతిని మంజూరు చేస్తున్నామన్నారు. మన దేశంలోనే ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ప్రప్రథమ రాష్ట్రంగా తెలంగాణ అవతరించిందన్నారు. 'లెర్నింగ్ టు గ్రో'కు సిసలైన నిర్వచనం.. తెలంగాణ రాష్ట్రమని చెప్పారు.

సభలో నవ్వులు..

మద్రాస్ మేనేజ్‌మెంట్ సభలో మంత్రి కేటీఆర్ నవ్వులు పూయించారు. డాక్టర్ వేలుమణి ప్రసంగం తర్వాత మాట్లాడటమంటే.. కోహ్లీ తర్వాత బ్యాటింగ్‌కు దిగినట్లేనని అనగానే సభ నవ్వులతో నిండిపోయింది. నిజంగా చెప్పాలంటే.. ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి అన్నారు. రజనీకాంత్ సినిమా విడుదలైన రోజే మరో సినిమా విడుదలైనట్టు అనగానే సభలో మళ్లీ నవ్వులు విరజిమ్మాయి. 'దేశంలోనే 149వ సంపన్నుడైన వ్యక్తి ఇక్కడ ఉన్నాడు.. 148వ స్థానంలో ముకేష్ అంబానీ ఉన్నాడనుకుంటా..' అనగానే అందరూ నవ్వుకున్నారు. ఆయన చేసిన ప్రసంగం మేనేజ్‌మెంట్ విద్యార్థులు ఆద్యంతం ఆసక్తిగా విన్నారు.



కేసీఆర్ జన్మదినం సందర్భంగా నాంపల్లి యూసుఫియేన్ దర్గాలో ప్రార్థనలు చేస్తున్న డిప్యూటీ సీఎం మహమూద్ అలీ



సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి దేవాలయంలో ఆయుష్షు హోమంలో పాల్గొన్న ఎంపీ కవిత, మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్.

జన నేతకు జేజేలు

జలవిహార్‌లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

కేక్ కట్‌చేసిన ఎంపీ కవిత, డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, మంత్రి తలసాని

మహంకాళి ఆలయంలో ఆయుష్యహోమం • డబుల్ బెడ్‌రూం ఇండ్లకు శంకుస్థాపన



సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా జలసౌధలో భారీకేక్‌ను కట్‌చేస్తున్న ఎంపీ కల్వకుంట్ల కవిత. చిత్రంలో మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, గ్రంథాలయసంస్థ చైర్మన్ అయాచితం శ్రీధర్

హైదరాబాద్/ ఖైరతాబాద్, నమస్తే తెలంగాణ: ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు జన్మదినం సందర్భంగా హైదరాబాద్‌లో పలు కార్యక్రమాలు నిర్వహించారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నేతృత్వంలో నెక్లెస్‌రోడ్‌లోని జలవిహార్ వేదికగా జరిగిన వేడుకల్లో ఎంపీలు కల్వకుంట్ల కవిత, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మల్లారెడ్డి, డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, దేవాదాయశాఖమంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, టీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోగినపల్లి సంతోష్ కుమార్, చీఫ్‌విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, వక్ఫ్‌బోర్డు చైర్మన్ సలీం, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, గ్రంథాలయ అభివృద్ధి సంస్థ చైర్మన్ అయాచితం శ్రీధర్, హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ప్రసన్న రామ్మూర్తి పాల్గొన్నారు. వేలమంది అభిమానులు, కార్యకర్తల సమక్షంలో భారీకేక్‌ను ఎంపీ కవిత కట్ చేశారు. జలవిహార్‌లో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన, ఆరోగ్యశిబిరాన్ని కవిత ప్రారంభించారు. వందలాది మంది మహిళలకు చీరెలు, కుట్టుమిషన్లు, దివ్యాంగులకు వీల్‌చైర్లు, చేతికర్రలను పంపిణీ చేశారు. అంతకుముందు శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవస్థానంలో నిర్వహించిన ఆయుష్యహోమానికి ఎంపీ కవిత, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి హాజరయ్యారు. బన్సీలాల్‌పేట డివిజన్‌లోని చాచానెహ్రూనగర్‌లో రూ.2.64 కోట్ల చేపట్టనున్న 265 డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్పొరేటర్లు శేషుకుమారి, అరుణ, రూప, తరుణి, హేమలత, టీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

యూసుఫియేన్ దర్గాలో ముస్లింల ప్రార్థనలు

కేసీఆర్ జన్మదినం సందర్భంగా డిప్యూటీ సీఎం మహమూద్ అలీ నాంపల్లి యూసుఫియేన్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలుచేశారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సయ్యద్ అక్బర్‌హుస్సేన్, హజ్ కమిటీ చైర్మన్ మహ్మద్ మసీఉల్లాఖాన్, సెట్విన్ చైర్మన్ మీర్ ఇనాయత్ అలీబాక్రీ పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే, టీఎన్జీవో నేతల శుభాకాంక్షలు

తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ సారథ్యంలో టీయూడబ్ల్యూజే నాయకులు శనివారం సీఎం కేసీఆర్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే డైరీని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. సీఎంను కలిసినవారిలో టీయూడబ్ల్యూజే ఉపాధ్యక్షుడు పల్లె రవికుమార్, ప్రధానకార్యదర్శి క్రాంతి, సాగర్, యోగానంద్ తదితరులు ఉన్నారు. ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుకు టీజీవో వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్యే వీ శ్రీనివాస్‌గౌడ్, తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ దేవీప్రసాద్ జన్మదినశుభాకాంక్షలు తెలిపారు. టీఎస్‌పీఎస్సీ సభ్యుడు విఠల్, మామిండ్ల చంద్రశేఖర్‌గౌడ్, ప్రవీణ్ శుభాకాంక్షలు తెలిపినవారిలో ఉన్నారు.

'తెలంగాణ లింక్' పక్ష పత్రిక ఆవిష్కరణ

ములుండ్: ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా ముంబైలోని ములుండ్‌లో 'తెలంగాణ లింక్' పక్ష పత్రికను కార్మికనేత డీ సాయిలు ఆవిష్కరించారు. లింక్ సంపాదకులు బద్ది హేమంత్‌కుమార్, విద్యావంతుల వేదిక కన్వీనర్లు బ్రహ్మాచారి, శ్రీనివాస్, రాజేశ్, లావణ్య, కోమల పాల్గొన్నారు.

బకాయిలు బయటపెట్టాలె

ఆర్థికం

ఎన్నమనేని వేణు

దేశ ఆర్థిక పురోగతి బ్యాంకుల పరిపుష్టిపై ఆధారపడి ఉంటుంది. నిరర్థక ఆస్తులు, రాజకీయ నాయకుల జోక్యం, అధికారుల అవినీతి, ఉద్దేశపూరిత ఎగవేతలు, బోగస్ ట్రాక్ రికార్డుల వంటి సమస్యలను ఎదుర్కొంటున్న బ్యాంకులకు నీరవ్ మోదీ ఒక కొత్త సవాలు విసిరాడు. బ్యాంకింగ్ వ్యవస్థలో లొసుగులు అందరూ అంటున్నట్టు విజయ్ మాల్యా, నీరవ్ మోదీలను ఒక గాటిన కట్టలేం. ఈ ఉదంతంలో విజయ్ మాల్యా విష యం వేరు. మాల్యా తన వ్యాపారాల కోసం బ్యాంకుల దగ్గర రూ.9 వేలు అప్పుగా తీసుకొ ని, జల్సాలు చేసి నష్టం వాటిల్లిన క్రమంలో బ్యాంకులకు ఎగనామం పెట్టి పరారయ్యాడు. ఇది ఒక రకమైన మోసం. కానీ నీరవ్ మోదీకి అసలు పెట్టుబడే లేదు. ఇతర దేశాల్లో వ్యాపారం చేసే వ్యాపారస్తుల కోసం ఇక్కడి బ్యాంకులు సమకూర్చే లెటర్ ఆఫ్ అండర్ టేకింగ్ అనే అంశాన్ని ఆయుధంగా చేసుకొని, బ్యాంకింగ్‌రంగ రహస్య సంక్షిప్త సమాచార వ్యవస్థ (స్విఫ్ట్) రక్షణ కవచంగా మల్చుకొని పైసా పెట్టుబడి లేకుండా వ్యాపారం చేసి కోట్లు గడించాడు.

2011 నుంచి ఇదే తరహా తతంగం నడుస్తుంటే 2017లో ఆలస్యంగా నిద్రలేచిన బ్యాంకు యాజమాన్యం డిప్యూటీ మేనేజర్‌తో సహా 10 మంది ఇతర ఉద్యోగులను విధుల నుంచి తప్పించింది. అంతకుముందే అసలు ఘనుడు దేశం దాటాడు. ఇప్పటికే అత్యధిక నిరర్థక ఆస్తులు కలిగిన రెండో బ్యాంక్‌గా పంజాబ్ నేషనల్ బ్యాంక్ కష్టాలు ఎదుర్కొంటున్నది. ప్రస్తుత నష్టం అంచనా 12 వేల కోట్ల రూపాయలు. మార్కెట్లో ఈ బ్యాంక్ షేర్ విలువ 10 శాతం తగ్గింది. బ్యాంకు అధికారులు చేసిన తప్పులకు బ్యాంకును నమ్మి పెట్టుబడి పెట్టిన మదుపర్లు నష్టపోవాల్సిన పరిస్థితి తలెత్తింది. తమ నగదును డిపాజిట్ చేసిన ఖాతాదారుల గుండెల్లో గుబులు మొదలైంది.

సామాన్య రైతు రూ॥10,000 కనీస వ్యవసాయానికి అప్పు అడిగితే చుట్టుపక్కల పది బ్యాంకుల నుంచి నిరభ్యంతర ఉత్తరాలు తెమ్మని, చివరిగా మొత్తం భూమిని తనాఖా పెట్టుకొని మంజూరుచేస్తాయి. ఒక చిన్న వ్యాపారి చెక్‌బౌన్స్ అయితే పదిరకాల రుసుములు విధించి, ఆపై సిబిల్ స్కోర్‌లో కోతలు పెట్టి మళ్లా అప్పు పుట్టడానికి ఆస్కారం లేకుండా చేస్తాయి. మధ్య తరగతి ప్రజలు కనీస నిల్వలు నిర్వహించలేదని ప్రతి నెలా లక్షలు దండుకుంటాయి బ్యాంకులు. ఈ తరహా ఫైన్ల రూపంలో ఒక్క ఎస్‌బీఐ బ్యాంకే 2016-17 ఆర్థిక సంవత్సరానికి తమ ఖాతాదారుల నుంచి అక్షరాల 17,000 కోట్ల రూపాయలు రాబట్టింది. ఇదే బ్యాంకు విజయ్‌మాల్యాకు 1200 కోట్ల రూపాయల అప్పును మాఫీచేసింది. కాకులను కొట్టి గద్దలకు పెట్టడం అంటే ఇదేనేమో.

ఇలాంటి బ్యాంకులు కార్పొరేట్ల చేతుల్లో ఎలా మోసపోతున్నాయి? గ్యారంటీలు లేకుండా అప్పులు ఎందుకిస్తున్నాయి? ఎందుకు నిరర్థక ఆస్తులను మూటకట్టుకుంటున్నాయి? చివరగా వీటినన్నింటిని జనం సొమ్ముతో ఎందుకు రద్దుచేస్తున్నాయి. ఇలాంటి ప్రశ్నలకు సమాధానం దొరుకాలంటే భారత బ్యాంకింగ్‌రంగ వ్యవస్థ తీరుతెన్నులను పరిశీలించాలి.

1969లో 14 బ్యాంకులను జాతీయం చేసిన ముఖ్య ఉద్దేశం వ్యవసాయానికి అధికంగా పరపతిని అందుబాటులోకి తేవటం. 1990 ఆర్థిక సంస్కరణ ల దరిమిలా పరపతి కూర్పు క్రమంగా వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక రంగానికి మళ్ళింది. అది మొదలు నేటివరకు చిన్నాచితకా వ్యాపారులకు, చెమటోడ్చే రైతులకు బ్యాంకుల వద ఛీత్కారాలు తప్పట్లేవు. బ్యాంకర్ల చూపంతా బడా కార్పొరేట్ సూట్(కేస్)ల వైపే. దేశంలో కేవలం పదిమంది కార్పొరేట్లకు ఇచ్చిన అప్పుతో 6 లక్షల మంది రైతులకు తలా లక్ష రూపాయలు అప్పుగా ఇవ్వొచ్చంటే కార్పొరేట్ కంపెనీలకు బ్యాంకులు ఏ తరహాలో దాసోహమయ్యాయో చెప్పవచ్చు.

బ్యాంకుకు నష్టం వాటిల్లితే ఉద్యోగులకు పోయేదేముంది. ప్రభుత్వం ఎప్పటికైనా మూలధన పెట్టుబడి బీమా రూపంలో నిధులు సమకూరుస్తుందన్న ధీమా. అంతకూ కాకపోతే ఖాతాదారుల డిపాజిట్లకు కొర్రి విధించవచ్చన్న ధైర్యం. 1990 దశకం మొదట్లో 200 బిలియన్ రూపాయలు బెయిల్ అవుట్‌ను బ్యాంకులు పొందాయి. ఆ తర్వాత సంవత్సరాల్లో సంభవించిన ఆర్థికమాంద్యం కారణంగా మరో 586 బిలియన్ రూపాయలను బెయిలవుట్ రూపంలో పొందాయి. ఇది జాతి సంపద కాదా? ప్రజలు చెల్లించిన పన్నుల్లో నుంచి వచ్చింది కాదా? అంటే ప్రభుత్వాలే అధికారికంగా ప్రజల నుంచి పన్నులరూపంలో వసూలుచేసి బ్యాంకుల రూపంలో కార్పొరేట్లకు కట్టబెడుతున్నాయనేది నగ్నసత్యం. వీటన్నింటిని నియంత్రించాల్సిన అత్యున్నత బ్యాంక్ ఏం చేస్తున్నట్టు. మొత్తం ఉదంతంలో ఆర్‌బీఐ పాత్ర లేకపోలేదు.

ఒక జాతీయ ఆంగ్ల దినపత్రిక రుణమాఫీలు, బెయిలవుట్ ప్యాకేజీలపై ఆర్‌బీఐని సమాచారం కోరగా ఆ సమాచార సంకలనం ఇంకా రాలేదని తప్పించుకున్నది. జాతీయ బ్యాంకుల నుంచి భారీ అప్పులను ఎగవేసినవారి, ఎగవేసిన సొమ్ము వివరాలను సమర్పించాలని, ఒక ప్రజాహిత వ్యాజ్యం ఆధారంగా, సుప్రీంకోర్టు రిజర్వు బ్యాంక్‌ను ఆదేశించింది. అందుకు సమాధానంగా రిజర్వ్ బ్యాంక్ రూ. 500 కోట్లు ఆపై చిలుకు అప్పులను తీసుకొని ఎగ్గొట్టిన వాళ్ల పేర్లు, సొమ్ముతో సహా సుప్రీంకోర్టుకు ఒక జాబితాను సమర్పిస్తూ, వాళ్ల పేర్లను రహస్యంగానే ఉంచమని కోరింది. ఎందుకంటే వ్యాపార లావాదేవీలు దెబ్బతింటాయని, వాళ్ల భవిష్యత్ వ్యాపారంపై, రుణాల చెల్లింపులపై తీవ్ర ప్రభావం ఉండగలదని బ్యాంక్ వాపోయింది. అంటే దేశ అత్యున్నత బ్యాంక్ ఎవరి పక్షం వహించింది? ప్రజా ధన సంరక్షణ వైపా? బ్యాంకుల సంక్షేమం వైపా లేక కార్పొరేట్ దిగ్గజాల సౌఖ్యం వైపా?

అంతేగాక అప్పులను సకాలంలో పొందలేని పెట్టుబడిదారుడు వాటిని సత్వరం ఉపయోగించుకోలేకపోవచ్చని, కొందరికి మేనేజ్‌మెంట్ విషయ పరిజ్ఞానం కూడా కొరవడి ఉండవచ్చునని, మరి కొందరు ఎంతమంచిగా వ్యాపారం చేసినా ఉత్పత్తిని పెంచినా అనుకోని పరిస్థితులు ఎదురై నష్టం వాటిల్లి ఉండవచ్చునని రిజర్వ్ బ్యాంకు డిఫాల్టర్స్‌కు వంతపాడుతూ సుప్రీంకోర్టును ప్రాధేయపడే రీతిలో తన అఫిడవిట్‌ను సమర్పించింది.

మనది పొదుపు ఆధారిత ఆర్థిక వ్యవస్థ. 2016-17 ఆర్థిక సంవత్సరంలో పబ్లిక్, ప్రైవేట్ బ్యాంకుల్లోని డిపాజిట్‌లు మొత్తం 96 లక్షల కోట్లు. మాల్యా, నీరవ్ మోదీల పరంపర కొనసాగితే బ్యాంకింగ్ వ్యవస్థపై నమ్మకం సన్నగిల్లి ఈ మొత్తం డిపాజిట్లు హరించుకుపోయే ప్రమాదం ఉన్నది. బ్యాంకుల మనుగడ ప్రశ్నార్థకమవుతుంది. దీనికి సులువుగా చాలామంది బ్యాంకుల ప్రైవేటీకరణను సూచిస్తున్నారు. ప్రైవేటీకరణతో అన్ని కష్టాలు తీరిపోవు. అప్పుడుండే కష్టాలు అప్పటివే. నష్టాలను జాతీయం చేసి లాభాలను ప్రైవేటీకరణ చేయటం తగదు. దానికన్నా పీఎస్‌బీల అన్నింటిని బహిరంగపరిచేలా చర్యలు చేపట్టాలి. గుప్త ఖాతాల నిర్వహణ ఉండకూడదు. అప్పుడు మిగిలిన బ్యాంక్‌లు ఎగవేతదారుల గురించి తెలుసుకొని అప్పులు ఇవ్వటంలో జాగ్రత్త వహిస్తాయి. నిరర్థక ఆస్తులు పెరుగటంలో ఎగవేతదారుల పాత్రే కాదు. బ్యాంకుల వ్యవహారశైలి కూడా కారణం. బ్యాంకుల వ్యవహారశైలిలో మార్పుల కోసం విధివిధానాలను ప్రకటించి తక్షణం అమలయ్యేలా చూడాలి. ఈ మొత్తం తతంగంలో రాజకీయ నాయకుల జోక్యం ఉండరాదు. బ్యాంకుల మధ్య సమాచార మార్పిడి వ్యవస్థను పటిష్ఠం చేయాలి. మధ్య తరగతి పొదుపు ఖాతాల్లోని కనీస నిల్వలు, ఇతర శాఖల పొదుపులపై ఉండే బ్యాంకుల నిఘా కార్పొరేట్ కంపెనీల కరెంట్ ఖాతాలపై ఎందుకు కొరవడింది. అవసరమైతే బ్యాంకులు పరిమిత సిబ్బందితో సొంత నిఘా వ్యవస్థను ఏర్పాటుచేసుకోవాలి.

ఆర్‌బీఐ ప్రేక్షక పాత్ర వహించకుండా క్రియాశీలంగా వ్యవహరించాలి. అయినా ఆర్థిక నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు అమలుచేయాలి. ఇతర దేశాల్లోని నేరస్తుల అప్పగింతకు ద్వైపాక్షిక సంబంధాల్లో ఒప్పందాలు కుదుర్చుకోవాలి. దేశం దాటిన దేశద్రోహుల కోరలు పీకి భవిష్యత్‌లో ఇలాంటి నేరాలకు మరెవ్వరూ పాల్పడకుండా కఠినంగా శిక్షలు విధించాలి.

> మాల్యా, నీరవ్ మోదీల పరంపర కొనసాగితే బ్యాంకింగ్ వ్యవస్థపై నమ్మకం సన్నగిల్లి ఈ మొత్తం డిపాజిట్లు హరించుకుపోయే ప్రమాదం ఉన్నది. బ్యాంకుల మనుగడ ప్రశ్నార్థకమవుతుంది. దీనికి సులువుగా చాలామంది బ్యాంకుల ప్రైవేటీకరణను సూచిస్తున్నారు. ప్రైవేటీకరణతో అన్ని కష్టాలు తీరిపోవు. అప్పుడుండే కష్టాలు అప్పటివే. నష్టాలను జాతీయం చేసి లాభాలను ప్రైవేటీకరణ చేయటం తగదు. దానికన్నా పీఎస్‌బీల అన్నింటిని బహిరంగపరిచేలా చర్యలు చేపట్టాలి.

మాయదారి మల్లిగాడు

జ్ఞాపకాలు



బుద్ధా మురళి

తెల్లని ఖద్దరు దుస్తులు, బొజ్జ, తలపై టోపీ. చూడగానే విలన్ అనిపించేట్టు చూపులు. ఇవన్నీ కనిపిస్తే అతను రాజకీయ నాయకుడు. మన సినిమాలు మన బుర్రలో నింపిన రాజకీయ నాయకుని రూపం ఇది. హీరోలను మించిన అందంతో కళ్ళముందు ఎంతమంది రాజకీయ నాయకులు కనిపించినా మనం నాయకుడు అంటే ఇలానే ఉంటాడు అని సినిమాలు చూపిన రూపానికి ఫిక్స్ అయిపోయాం.

దేశరాజకీయాల్లో రాజీవ్‌గాంధీ అంత అందగాడు సినిమా హీరోల్లో కూడా లేడు. రాజీవ్‌గాంధీ విధానాలను, పాలనను వ్యతిరేకించిన వారుండవచ్చు. రాజకీయాల్లో ఆయనకు ప్రత్యర్థులు ఉండవచ్చు కానీ, రాజీవ్‌గాంధీ అందగాడు కాదు అని ఆయన ప్రత్యర్థులు కూడా అనరు. ఆయనే కాదు, రాజకీయాల్లో కొన్ని వందలమంది అందగాళ్ళు, అందమైన మహిళలున్నారు. కానీ, మన మెదడులో సినిమాలు చిత్రించినరూపమే ఉండిపోయింది. ఐఐటీల నుంచి వచ్చినా, చిన్నప్పుడు చదువుకున్న పద్యాలనూ అలవోకగా ఇప్పటికీ చెప్పే ముఖ్యమంత్రులున్నా సినిమా పుణ్యమాని రాజకీయ నాయకుడు అంటే ఏమీ తెలియని వారు అనే బలమైన ముద్ర సినిమాలు వేసేశాయి.

గళ్ళ లుంగీ, మెడలో రుమాలు, చేతిలో కర్ర.. ఈ రూపం వర్ణిస్తే ఎవరు గుర్తుకు వస్తారని ప్రశ్న పూర్తికాకముందే ఇంకెవరు పాత సినిమాల్లో చిల్లర రౌడీ గుర్తుకువస్తాడు అనే సమాధానం వస్తుంది. నిజమే మన పాత సినిమాలన్నింటిలో విలన్ల రూపం ఇదే. జగ్గారావుకు ఈ రౌడీ రూపంపై పేటెంట్ హక్కులు కల్పించవచ్చు కూడా. మరి అదే గళ్ళ లుంగీ, చేతిలో దొడ్డుకర్ర, మెడలో రుమాలుతో ఎవరైనా సినిమా హాల్లోకి ప్రవేశిస్తే బ్లాక్ టికెట్లు అమ్ముకొనేవాడేమోనని చూస్తారేమో. కానీ, 1973లో అలా చూడలేదు, వింతగా చూశారు. వీధిరౌడీ డ్రెస్‌లో ఉన్న సూపర్ స్టార్ సినిమాను విరగబడి చూశారు. అదే డ్రెస్‌లో సినిమాకు వచ్చిన అభిమానిని వింతగా చూశారు.

1973లో సూపర్‌స్టార్ కృష్ణ నటించిన మాయదారి మల్లిగాడు సినిమా సూపర్‌హిట్. గళ్ళ లుంగీ, మెడలో రుమాలు, చేతి కర్రతో అచ్చం పాత సినిమాలో విలన్‌లా ఉంటాడు, ఈ సినిమాలో హీరో కృష్ణ. కృష్ణ అభిమాని ఒకరు అచ్చం ఇలాంటి దుస్తులతోనే హైదరాబాద్ నగరంలో సినిమా టాకీసుల్లో హడావుడి చేశాడు. అందరూ అతన్ని వింతగా చూసినా అతను పట్టించుకోలేదు. ఆ సినిమా నడిచినన్నిరోజులు అలానే ఉన్నాడు. మేకప్ లేకపోయినా ఎంతో అందంగా ఉండే మంజుల మాయదారి మల్లిగాడు సినిమాలో హీరోయిన్. అంతందంగా ఉన్న, మంజుల రౌడీని ప్రేమించేస్తుంది. ఎవరు ఎవరిని ఎందుకు ప్రేమిస్తారో తెలియదు. అందుకే ప్రేమ గుడ్డిది అన్నారేమో. పాపం మంజుల అయినా ఏంచేస్తుంది. అసలే తెలుగులో హీరోయిన్‌గా తొలి సినిమా. దర్శకుడు ఎవరిని ప్రేమించమంటే వారిని ప్రేమిస్తుంది. నిజ జీవితంలో మాత్రం ఆమె సహనటుడు విజయకుమార్ ప్రేమించి పెళ్లిచేసుకున్నది.

వారి ప్రేమ సంగతి వదిలేస్తే..

అవింకా మార్కెట్‌ను రెడీమేడ్ దుస్తులు ఆక్రమించుకోని కాలం. వీధికో టైలర్ ఉండేవాడు. ఆ వీధిలోనివారికి అతనే ఫ్యాషన్ డిజైనర్. వాణిశ్రీ, భారతి చీరలు, జాకెట్లు, కొప్పు, మంజుల బుగ్గల జాకెట్లు అంటూ అమ్మేవారు. కానీ చందన బొమ్మనా, చెన్నైలు ఇంకా పుట్టనికాలం.

ఆ రోజుల్లో ఎన్టీఆర్, అక్కినేని, కృష్ణ, శోభన్‌బాబు లాంటి వారు సినిమాల్లో ఏ దుస్తులు వేసుకుంటే వారి అభిమానులు పలువురు తమ గల్లీలోని ఫ్యాషన్ డిజైనర్‌తో అలాంటి దుస్తులు కుట్టించుకొని అవి వేసుకొని దర్జాగా సినిమాకు వెళ్లేవారు. వీరి సంఖ్య తక్కువే అయినా సినిమా హాలులో వీరు ప్రత్యేక ఆకర్షణగా కనిపించేవారు. ఆ సినిమాకు సంబంధించిన ప్రకటన మాసపత్రికలు, వారపత్రికల్లో ముందుగానే వచ్చేది కాబట్టి ఆ ప్రకటనలోని పోస్టర్ చూసి హీరోలా దుస్తులు కుట్టించుకొనేవారు.

వేటగాడు, అడవిరాముడు కాలంలో ఎన్టీఆర్ బెల్‌బాటమ్ దుస్తులు ఫ్యాషన్ ప్రపంచంలో ఓ ఊపు ఊపాయి. అలాఇలా ఊపడం కాదు, ఒకరకంగా స్వచ్ఛభారత్‌కు శ్రీ కారం చుట్టింది ఆ కాలంలోనే. బెల్‌బాటం ప్యాంట్లు రోడ్డును. ఆ ప్యాంట్‌కు కిందివైపు ఓ జిప్పు కూడా ఉండేది. రోడ్డును ఊడ్చడం వల్ల ప్యాంట్ త్వరగా చిరిగిపోకుండా జిప్పు ఏర్పాటు చేసేవారు. దాదాపు నాలుగైదేండ్ల పాటు బెల్‌బాటం ప్యాంట్లు రాజ్యమేలాయి.

సినిమాలో హీరోను అనుకరించడం బహుశా అక్కినేని సినిమాతోనే ప్రారంభమై ఉంటుంది. ఎవరినైనా వన్‌సైడ్ ప్రేమ అయినా, ప్రేమ విఫలమైనా నలుగురి దృష్టిలో పడేవిధంగా గడ్డం పెంచి దీనంగా దేవదాసులా కనిపించేవారు. ఇప్పుడు కాలం మారింది, ఎందుకైనా మంచిదని ఒకేసారి అరడజను మందిని ప్రేమించేస్తున్నారు. ఒకరు కాకపోతే ఒకరైనా తిరిగి ప్రేమిస్తారని. తుం నహీతో ఔర్ సహీ ఔర్ నహితో ఔర్ సహీ అని ఈ ప్రేమల మీద చాలాకాలం కిందట రాష్ట్రీయ సహారా పత్రిక ఓ కథనం రాసింది. దేవదాసులా ఒకరి కోసమే ఎదురు చూసే రోజులు పోయాయని నువ్వు కాకపోతే మరొకరు, ఇంకొకరు కాకపోతే మరొకరు అంటూ నేటి యువత కెరీర్‌కు ప్రాధాన్యం ఇస్తూ ప్రేమను వెనక్కినెట్టారు.


సినిమాలో ముస్లిం అంటే తెలుగు మాట్లాడటం రాదు, సగం తెలుగు సగం ఉర్దూ కలిపి మాట్లాడుతారు. ముస్లిం అంటే సినిమాల పుణ్యమాని మన బుర్రలో ముద్రించుకుపోయిన రూపమిదే. బాబూ బయట సమాజం సంగతి వదిలేయ్, మీ సినిమాల్లోనే చక్కగా తెలుగులో పాటలు పాడే నాగూర్‌బాబు ముస్లిం. తెలంగాణ వ్యక్తి అంటే రౌడీలా మాట్లాడుతాడు అని సినిమా వారి గట్టి నమ్మకం. సినిమానే నిజమైన ప్రపంచం అనుకొనే వారి నమ్మకం కూడా..

తెలంగాణకు చెందిన సి.నారాయణరెడ్డి, దాశరథి లాంటి ఉద్ధండ పండితులు సినిమారంగంలో ఉన్నా.. తొలి తెలుగు గేయ రచయిత చందాల కేశవదాసు తెలంగాణకు చెందినవారే అయినా.. సినిమా వారు ఆ ముద్ర నుంచి బయటపడలేదు. చివరకు తెలంగాణనే వారినుంచి బయటపడింది.

సినిమాలో చూపించేది అవాస్తవికం, సినిమాలో చూపేది వేరు వాస్తవ ప్రపంచంలో కనిపించేది వేరు అని వాదిస్తుంటాం. కానీ కొన్నిసార్లు రెండూ ఒకటే. ఎన్నో తెలుగు సినిమాల్లో విలన్ అందమైన అమ్మాయిలతో జల్సాచేసి విదేశాలకు పారిపోతాడు. అచ్చం విజయ్ మాల్యా అలానే చేశాడు కదా. అందమైన అమ్మాయిలతో జల్సా జీవితం తానూ గడపడమే కాకుండా నలుగురి కోసం అందమైన అమ్మాయిల క్యాలెండర్లు మన కోసం వదిలి తాను మాత్రం సినిమా విలన్ లానే విదేశాలకు పారిపోయాడు. ఆయనెవరో వజ్రాలు, నగల వ్యాపారి నీరవ్ మోదీ కూడా అలానే గుట్టుచప్పుడు కాకుండా విదేశాలకు పారిపోయాడు. ముందు విదేశాలకు చెక్కేశాడు. కాబట్టి విజయ్ మాల్యాను గురువు అనాలా? విజయ్ మాల్యా కన్నా ఎక్కువ మొత్తంతో విదేశాలకు ఉడాయించాడు. కాబట్టి నీరవ్ మోదీని గురువు మాల్యాను శిష్యుడు అనాలా అని కొందరి సందేహం. దారిచూపిన వాడే గురువు. ఇద్దరికి దారిచూపిన మహానుభావునికే గురుపీఠం అధిష్టించి అర్హత ఉంటుందని కొందరి వాదన.

(వ్యాసకర్త: రాష్ట్ర సమాచార కమిషనర్)

> సినిమాలో చూపించేది అవాస్తవికం, సినిమాలో చూపేది వేరు వాస్తవ ప్రపంచంలో కనిపించేది వేరు అని వాదిస్తుంటాం. కానీ కొన్నిసార్లు రెండూ ఒకటే. ఎన్నో తెలుగు సినిమాల్లో విలన్ అందమైన అమ్మాయిలతో జల్సాచేసి విదేశాలకు పారిపోతాడు. అచ్చం విజయ్ మాల్యా అలానే చేశాడు కదా. అందమైన అమ్మాయిలతో జల్సా జీవితం తానూ గడపడమే కాకుండా నలుగురి కోసం అందమైన అమ్మాయిల క్యాలెండర్లు మన కోసం వదిలి తాను మాత్రం సినిమా విలన్‌లానే విదేశాలకు పారిపోయాడు.



బ్యాంకింగ్ రంగంలో పేరుమోసిన అప్పుల ఎగవేతదారులందరూ కంపెనీలను, బ్యాంకులను నిండా ముంచుతున్నారు. ఇలాంటి ఘనాపాటీలంతా దావోస్‌లో ప్రధాని మోదీతో ఫొటోలకు ఫోజిచ్చారు. ఇలాంటి వింతలెన్నో అక్కడ దర్శనమిచ్చాయి.

శేఖర్ గుప్త




నీరవ్ మోదీ నుంచి ఎంత డబ్బును స్వాధీనం చేసుకున్నారు? నిజానికి ఆయన చేసిన కుంభకోణంలో అది ఎంత శాతం! దేశంలో జరుగుతున్న కుంభకోణాలన్నింటిదీ ఒకే కథ. పీఎన్‌బీ కుంభకోణందీ అదే కథ.

రాజ్‌దీప్ సర్దేశాయ్



ప్రధాని మోదీ రాసిన పుస్తకాన్ని సీబీఎస్‌ఈ పాఠశాలల్లో తప్పనిసరి చేస్తున్నారు. మా పక్కవీధిలోని పాఠశాల ప్రిన్సిపల్‌ను..'సార్ మోదీ ఏ పరీక్ష పాసయ్యాడు'? అని ఓ విద్యార్థి అడిగాడు. అనుమానం లేదు, ఇలాంటి ప్రశ్ననే అన్ని స్కూళ్లలో అడుగుతారు.

రామచంద్ర గుహ



పనామా పేపర్స్, ప్యారడైజ్ పేపర్స్ మర్చిపోయాం. లోక్‌పాల్, ఆర్టీఐ నీరుగారిపోయాయి. ఈ క్రమంలో నీరవ్‌మోదీ, పీఎన్‌బీ కుంభకోణం మనల్ని ఆశ్చర్యపర్చలేదు. మోదీ దోచుకుంటున్న భారత్ ఇది.

సంజయ్ ఝా

దేశానికి దిక్సూచి విజన్

తెలంగాణం



సిహెచ్.వి. ప్రభాకర్‌రావు

కేసీఆర్ విజన్ దేశానికి ఒక దిక్సూచి. అత్యంత పిన్న వయస్కురాలైన తెలంగాణ రాష్ట్రం దేశంలోని అనేక రాష్ట్రాలకు, కేంద్రానికి అనేక విషయాల్లో మార్గదర్శనం చేయడం, ఒక దిక్సూచిగా తెలంగాణ రాష్ట్రం తలెత్తుకొని నిలబడటం ముఖ్యమంత్రి కేసీఆర్ విజన్ వల్లనే సాధ్యపడుతున్నది. ఇటీవలి దశాబ్దాల్లో ఇంత సమగ్రమైన దృక్పథం గల విజన్ ఏ రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ కనపడదు. కేసీఆర్ విజన్ ప్రత్యేకతలు ఎన్నెన్నో. ఒక్క మాటలో చెప్పడం అసాధ్యం. పథకాలను పేర్కొంటేనే పేజీలకు పేజీలవుతాయి.

రూ.2 వందలున్న ఆసరా పథకం రూ.వెయ్యికి పెంచడం, బీడీ కార్మికులకు ఆసరా పథకం, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు 75 వేల నుంచి రూ.లక్షకు పైగా పెంచడం, పేదలకు డబుల్‌బెడ్‌రూం పథకం, 15 రోజుల్లో అనుమతులు మంజూరు చేసే నూతన పారిశ్రామిక విధానం, నెలరోజుల్లోనే భవన నిర్మాణానికి అనుమతి మంజూరుచేసే పారదర్శక విధానం కేసీఆర్ పథకాలకు ఉదాహరణలు. స్టార్టప్‌లతో నూతన ఒరవడి, ఐటీ ఎగుమతుల పెంపుదల కోసం ప్రత్యేక కృషి, ఉమ్మడిరాష్ట్రంలో తెలంగాణ వాటాగా ఉన్న కరెంటును మూడేండ్లలో నాలుగు రెట్లు పెంచడం, 24 గంటలు విద్యుత్ మరికొన్ని. లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను వేగంగా నిర్మించడం, వెంటదివెంట పొలాలకు నీరందించడం, దేశంలో ఏ రాష్ట్రంలో, కేంద్రంలో లేనివిధంగా 40 వేల కోట్ల బడ్జెట్లు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళల, విద్యార్థుల అభివృద్ధి కోసం కేటాయించడం, అడిగినదానికన్నా ఎక్కువ ప్రభుత్వ ఉద్యోగులకు, విద్యుత్ ఉద్యోగులకు, ఆర్టీసీ ఉద్యోగులకు జీతాలు పెంచడం, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు, అంగన్‌వాడీ టీచర్లకు భారీగా వేతనాలు పెంచడం ఈ విధమైన ఎవరూ ఊహించని పథకాలెన్నో.. ప్రణాళికలెన్నో..

మిషన్ భగీరథతో ఇంటింటికి మంచినీరు అందించే పథకం వేగం పుంజుకోవడం, 31 జిల్లాలను ఏర్పర్చి పరిపాలనను ప్రజల వద్దకు తేవడం, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 560కి పైగా గురుకుల పాఠశాలలను, రెసిడెన్షియల్ కాలేజీలను ఏర్పాటుచేయడం, నీరసించిపోయిన ప్రభుత్వ దవాఖానలు పేషెంట్లతో కిటకిటలాడటం, ప్రసూతులకు కేసీఆర్ కిట్ అందజేయడం, ప్రైవేట్ కార్పొరేట్ దవాఖానలు వెలవెలపోవడం, హాస్టళ్లకు రెసిడెన్షియల్ స్కూళ్లకు సన్నబియ్యం అందజేయడం, రూపాయికి కిలో బియ్యం మనిషికి ఆరు కిలోలకు పెంచడం, కల్తీసారా అరికట్టి అకాల మరణాలను తగ్గించి వారికి నూతన ఉపాధి, శిక్షణ ఇవ్వడం, ఆర్థికసాయం అందజేయడం, విదేశాల్లో ఉన్నత విద్యకోసం వందలాది మందికి 20 లక్షల చొప్పున గ్రాంటు అందజేయడం, కులవృత్తుల్లో నైపుణ్యాలు పెంచి, గిట్టుబాటు పెంచడానికి ఇతోధిక బడ్జెట్లు కేటాయించడం, ప్రమాదవశాత్తు మరణించే కులవృత్తులవారికి ఐదు లక్షల బీమా, గొర్రెల పెంపకం, చేపల పెంపకం, చేనేత, పవర్‌లూం పరిశ్రమ, నాయీబ్రాహ్మణులకు ఆధునిక సెలూన్ శిక్షణలు ఇవ్వడం, వాషర్‌మెన్లకు నూతన యంత్రాలు మొదలుకొని ఎన్నో పథకాలను అమలుచేస్తున్నారు.

వ్యవసాయదారులకు ఎకరానికి 4 వేలు సబ్సిడీ ప్రకటించడం, సమగ్ర కుటుంబ సర్వే చేపట్టడం, భూముల రికార్డులను దశాబ్దాల తర్వాత కంప్యూటరీకరించి అప్‌డేట్‌చేసి పాస్‌పోర్ట్ స్థాయిలో ఉన్నత ప్రమాణాలతో పాస్‌బుక్‌లు అందజేసే విధాన రచన, నేరస్తుల జాబితాను, చిరునామాలను క్రోడీకరించి ఓ కన్నేసి ఉంచడం, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో రాజకీయజోక్యం లేకుండా, పైరవీల ప్రమేయం లేకుండా వేలాదిమందిని పారదర్శకంగా నియమించడానికి సహకరించడం, తెలుగు వాచకాలను తెలంగాణ దృష్టికోణంతో కొత్తగా ముద్రించడం, ఎవరూ ఊహించని విధంగా ప్రపంచ తెలుగు మహాసభలను ఉన్నతంగా నిర్వహించడం, తెలంగాణ చరిత్ర సంస్కృతి దృక్పథాలను తెలంగాణ దృష్టితో అధ్యయనం చేయడం, ఇసుక ద్వారా ఏటా వెయ్యి కోట్లు ఇతరులు కైంకర్యం చేస్తే దాన్ని క్రమబద్ధీకరించి ప్రభుత్వ ఆదాయం పెంచడం లాంటి మొదలైన చర్యలు ప్రశంసనీయమైనవి.

హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దడం, నగరం చుట్టూ పర్యావరణం కోసం అడవులు పెంచాలని నిర్ణయాలు తీసుకోవడం, హుస్సేన్‌సాగర్ ప్రక్షాళన, హైదరాబాద్ నీటి అవసరాలకు కొత్త ప్రణాళికలు రచించడం, కొత్త జిల్లాల్లో జిల్లా కార్యాలయాల సముదాయం, బ్రాహ్మణ పరిషత్, రెడ్డి హాస్టల్ వంటి వాటికి కులాలవారీగా నిధులు, స్థలాలు కేటాయించడం.. ఇలా చెప్పూపోతే ఎన్నో ఉన్నాయి. 365కు పైగా పథకాలు, ప్రణాళికలున్నాయి. హరితహారం ద్వారా కోట్లాది చెట్లు పెంచడం, దేశానికే ఒక స్ఫూర్తి. ఇలా ప్రతిరంగంలో చేస్తున్న కృషి ఆయా రాష్ట్రాలను, కేంద్రాన్ని, విదేశీయులను కూడా ఆకర్షిస్తూ తెలంగాణ నూతన అభివృద్ధికి నమూనాలకు ఒక దిక్సూచిగా నిలుస్తున్నది. ఇదంతా కేసీఆర్ విజన్ వల్లే సాధ్యమవుతున్నది.

కేసీఆర్ విజన్‌ను ఇతరులు పసికట్టడం, అనుసరించడం, విమర్శించడం అంత సులభం కాదు. అనుసరించడం సులభమే కానీ, విమర్శించడానికి దాన్ని అధ్యయనం చేయాల్సిన సమయం పడుతుంది. వారు అది అధ్యయనంచేసి విమర్శించేలోపే మరో రెండు కొత్త ప్రణాళికలు ముందుకువస్తుంటాయి. ఈ వేగం పరుగుపందెం లా ముందుకుసాగుతూనే ఉన్నది. దీన్ని అందుకోవడం ప్రతిపక్ష నాయకులకు సాధ్యం కావడంలేదు. అందువల్ల నిర్మాణాత్మక సూచ న చేయలేక చతికిలబడి చౌకబారు విమర్శలు చేస్తుంటారు. ఏ సమస్యను కూడా కేసీఆర్ పరిశీలించినంత లోతుగా, విస్తృతంగా పరిశీలించి విశ్లేషించేవారు రాజకీయాల్లోనేకాదు, శాస్త్ర సాంకేతిక రంగాల్లో కూడా లేరు. నిష్ణాతులైన వారు కూడా ఇంతగా పరిశీలించడం కష్టమే. అనేకరంగాల శాస్త్రవేత్తలతో, ఇంజినీర్లతో, నిపుణులతో చర్చించి ఆయా రంగాలను భిన్నకోణాల్లో అధ్యయనంచేసి అడ్వాన్స్ చేయడంలో కేసీఆర్ విజన్ రూపొందుతున్నది. వేదాల్లో చెప్పినట్లు 'లెట్ కం నోబుల్ థాట్స్ ఫ్రం ఆల్ సైడ్స్' అన్ని వైపుల నుంచి ఆలోచనల ను ఆహ్వానించు, గమనించు, విశ్లేషించు, ఆచరణాత్మకంగా ఆలోచించు, అమలు జరుపు, ఫలితాలు రాబట్టు అనే విధానాన్ని చేపట్ట డం కేసీఆర్ విజన్‌లోని రహస్యం.

ఒక ప్రభుత్వ రంగానికి సంబంధించిన ప్రణాళికలపై చర్చలు చేయడానికి అధికారులు రెండు గంటలపాటు విషయాలను వివరించగలిగే సాధన సంపత్తి విశ్లేషణశక్తితో కేసీఆర్ దగ్గరికి వెళ్తే ఆయన అదే విషయంపై 4 గంటలు అనర్గళంగా వచ్చినవారికే చెప్పడం, వింటూ వారు ఆశ్చర్యపోవడం సాధారణమైపోయింది. అలా అందరికన్నా ఎక్కువగా అధ్యయనం చేసి ఆయా విషయాలపై చర్చకు, ప్రణాళికల రూపకల్పనకు, అడ్వాన్స్‌మెంట్‌కు పూనుకోవడం కేసీఆర్ విశిష్టత. ఇలా కేసీఆర్ విజన్ భారతదేశానికి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, ప్రణాళికా సంఘాలకు, నీతి ఆయోగ్‌కు, భవిష్యత్ ప్రణాళికలకు ఒక దిక్సూచిలా నిలుస్తున్నది.

గత కాలపు అనుభవాలు వర్తమానంలో జరిగే సంఘటనలే రేపటి చరిత్ర. తెలంగాణ చరిత్ర అంతా పోరాటాలే. నిన్నటి పోరాటాల పాఠాలే రేపటి బంగారు భవితకు, పునాదులు వేస్తున్నాయి. 1953 నుంచి అనేక ప్రత్యేక రాష్ట్ర పోరాటాలు సాగాయి. కానీ టీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో 2001లో రాజకీయ ఎత్తుగడలతో ప్రారంభమైన ఉద్యమం ద్వారా తరతరాల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరింది. 14 ఏండ్ల సుదీర్ఘ పోరాట అనుభవాలకు కేసీఆర్ సునిశిత దృష్టి తోడైంది. తద్వారా చరిత్ర అందించిన అవకాశాలతో ఎదిగివచ్చిన గౌరవనీయులైన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు దేశానికి ఒక దిక్సూచిగా ఎదుగడం సాధ్యపడింది. స్వాతంత్ర్యానంతరం సమగ్రమైన సమ్మిళిత అభివృద్ధితో లోహియా, నెహ్రూ, గాంధీ, మౌలానా ఆజాద్, అంబేద్కర్‌లు కలగన్న సంక్షేమ రాజ్యంగా రూపుదిద్దుకుంటున్నది తెలంగాణ. ఆదర్శ ప్రణాళికలతో, విద్యారంగంలో ముందుకుసాగుతున్న తెలంగాణ దేశానికి ఒక మార్గదర్శకం.

> గత కాలపు అనుభవాలు వర్తమానంలో జరిగే సంఘటనలే రేపటి చరిత్ర. తెలంగాణ చరిత్ర అంతా పోరాటాలే. నిన్నటి పోరాటాల పాఠాలే రేపటి బంగారు భవితకు, పునాదులు వేస్తున్నాయి. 1953 నుంచి అనేక ప్రత్యేక రాష్ట్ర పోరాటాలు సాగాయి. కానీ టీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో 2001లో రాజకీయ ఎత్తుగడలతో ప్రారంభమైన ఉద్యమం ద్వారా తరతరాల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరింది. 14 ఏండ్ల సుదీర్ఘ పోరాట అనుభవాలకు కేసీఆర్ సునిశిత దృష్టి తోడైంది.

Printed and Published by **Damodar Rao Divakonda**, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No.437, Near Velama Kalyana Mandapam, Devara Yamjaal, Shamirpet Mandal, Dist: Medchal - 500 078, Published At Telangana Publications Pvt Ltd. 8-2-603/1/7,8,9. Krishnapuram, Road No.10, Banjara Hills, Hyderabad, 500 034, Telangana State. Editor: **Katta Shekar Reddy.** Ph: +91 40 2329 1999, Fax: +91 40 2333 4242, 040-23291118, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/37693.

కాల్పుల వర్షంలో విద్యార్థులను కాపాడిన టీచర్

ఫ్లోరిడా పాఠశాల ఘటనలో పలువురు విద్యార్థులను రక్షించిన శాంతి విశ్వనాథ్



న్యూయార్క్: అమెరికాలోని పాఠశాలలో ఓ ఉన్మాది కాల్పుల నుంచి ఎందరో విద్యార్థుల ప్రాణాలను కాపాడిన భారతీయ ఉపాధ్యాయురాలు ప్రశంసలు అందుకుంటున్నారు. మూడురోజుల క్రితం ఫ్లోరిడాలోని పార్క్‌లాండ్ మార్జోరి స్టోన్‌మన్ డగ్లస్ హైస్కూల్‌లో ఓ విద్యార్థి కాల్పులకు తెగబడిన ఘటనలో 17 మంది మరణించిన సంగతి తెలిసిందే. కాల్పుల సమయంలో అదే పాఠశాలలో గణితం బోధిస్తున్న భారతీయ ఉపాధ్యాయురాలు శాంతి విశ్వనాథ్.. తక్షణం స్పందించి ఎంతో మంది విద్యార్థుల ప్రాణాలను రక్షించారు. 'బుధవారం మధ్యాహ్నం పాఠశాలలో రెండోసారి అలారం మోగినప్పుడు ఉపాధ్యాయురాలు శాంతివిశ్వనాథ్ వెంటనే తరగతి గదులను మూసేశారు. కాల్పుల శబ్దం విని.. తరగతి గదిలోని విద్యార్థులను అప్రమత్తం చేశారు. ఎవరూ బయటకు కనిపించకుండా విద్యార్థులంతా నేలపై పడుకునేలా జాగ్రత్త పడ్డారు. కిటికీలు, తలుపులు మూసేశారు. బయట ఉన్న ఉన్మాది కంటపడకుండా జాగ్రత్తపడ్డారు' అని అక్కడి మీడియా తెలిపింది. ఆమె ఎంతోమంది ప్రాణాలను కాపాడారని ఓ విద్యార్థి తల్లి డాన్ జర్బోయే తెలిపారు. 'పోలీసులు వచ్చి తలుపులు తెరువాలని కోరారు. కానీ తలుపులు తడుతున్నదని దుండగుడిగా భావించిన ఆమె తెరిచేందుకు అవకాశం ఇవ్వలేదు. అవసరమైతే తాళంతో తీయండి/విరగ్గొట్టండి. నేను మాత్రం తలుపులు తీయలేను' అని టీచర్ చెప్పారని డాన్ జర్బోయే పోలీసులకు తెలిపారు. ఆ తర్వాత ఓ పోలీసు తలుపులు తెరిచి విద్యార్థులను సురక్షితంగా బయటకు పంపారని ఆమె మీడియాకు చెప్పారు.

మోదీ సూచన మేరకే పళనితో కలిశా!

అన్నాడీఎంకే సమావేశంలో పన్నీర్‌సెల్వం వెల్లడి



చెన్నై: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచన మేరకే తాను పళనిస్వామితో చేతులు కలిపానని అన్నాడీఎంకే సీనియర్ నేత, తమిళనాడు డిప్యూటీ సీఎం ఓ పన్నీర్‌సెల్వం తెలిపారు. థేనిలో శుక్రవారం జరిగిన పార్టీ ప్రతినిధుల సమావేశంలో ఆయన కీలకవ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. 'పళనిస్వామితో జతకట్టమని గత ఏడాది ఢిల్లీలో కలిసినప్పుడు మోదీ సూచించారు. ఆయన చెప్పడం వల్లనే ఇష్టంలేకపోయినా మంత్రివర్గంలో కూడా చేరాను' అని పన్నీర్‌సెల్వం చెప్పారు. 'అప్పటి పరిస్థితుల్లో ఇద్దరు ఒక్కటై పార్టీని కాపాడుకోవాలని నాకు మోదీ చెప్పారు. ఆయన సూచన మేరకే నేనీరోజు మీ ముందు మంత్రిగా నిలబడగలిగాను. అమ్మ (జయలలిత) నన్ను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా చేశారు. రెండు సార్లు ముఖ్యమంత్రి బాధ్యతలు కూడా అప్పగించారు. ఆ గౌరవం కన్నా ఇంకేమీ నాకు అవసరంలేదు' అని ఓపీఎస్ అన్నారు. 'ఎంతో క్లిష్టమైన సమయంలో పార్టీకి అండగా నిలిచాను, ఎవరైనా ఇంతటి సంక్షోభం ఎదుర్కొని ఉంటే ఆత్మహత్య చేసుకోవడమో లేక పార్టీని వదిలి పారిపోవడమో చేసేవారు. అయితే నేను ఇవన్నీ అమ్మ కోసమే భరించా' అని పన్నీర్‌సెల్వం చెప్పారు.

పాక్ నిర్భయ కేసులో దోషికి మరణశిక్ష

- వేర్వేరు నేరాలకు వేర్వేరు శిక్షలు విధించిన ఏటీసీ కోర్టు
- దేశ చరిత్రలోనే అత్యంత వేగంగా కేసు విచారణ పూర్తి

లాహోర్: పాకిస్థాన్‌లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఏడేండ్ల బాలిక జైనబ్ అన్సారీపై లైంగిక దాడి, హత్య కేసులో దోషికి ఉగ్రవాద వ్యతిరేక కోర్టు (ఏటీసీ) మరణశిక్ష విధించింది. పాక్ చరిత్రలోనే అత్యంత వేగంగా కేవలం నాలుగు రోజుల్లో ఈ కేసు విచారణను ముగించారు. ఏడేండ్ల చిన్నారిని అపహరించి, ఆమెపై దారుణంగా లైంగికదాడి చేసి, కిరాతకంగా హత్య చేసినందుకు దోషి 23 ఏండ్ల ఇమ్రాన్ అలీకి మరణశిక్ష విధిస్తున్నట్టు జడ్జి సజ్జాద్ హుస్సేన్ ప్రకటించారు. మరణశిక్షతోపాటు చిన్న పిల్ల పట్ల దారుణంగా ప్రవర్తించినందుకు జీవితఖైదు, బాలిక మృతదేహాన్ని అపవిత్రపరిచినందుకు ఏడేండ్ల జైలు, రూ.32 లక్షల జరిమానా విధిస్తున్నట్లు జడ్జీ తెలిపారు. కసూర్ నగరంలో జైనబ్ అన్సారీ జనవరి 4న కిడ్నాపైంది. ఐదు రోజుల తరువాత ఆమె ఇంటికి సమీపంలోనే అత్యంత విషాద స్థితిలో విగతజీవిగా పడి ఉండటాన్ని స్థానికులు గుర్తించారు. బాలికపై లైంగికదాడి జరిపి, ఆ తరువాత ఆమెను హత్య చేసిన దుండగుడు మృతదేహాన్ని కసూర్ నగరంలోని ఓ చెత్తకుండీలో పడేశాడు.



జైనబ్ ఫొటోను చూపిస్తున్న ఆమె తండ్రి అమీన్ అన్సారీ

ఈ ఘటనపై పాక్‌లో దేశమంతటా నిరసన పెల్లుబికింది. జైనబ్ కేసును పాక్ నిర్భయగా మనదేశ మీడియా అభివర్ణించింది. కసూర్ నగరంలో 12 నెలల కాలంలో జరిగిన పన్నెండో లైంగికదాడి ఘటన ఇది. ఇమ్రాన్ అలీ అరెస్టుతో మరో ఎనిమిది హత్య కేసుల మిస్టరీ కూడా వీడిపోయింది. దీంతో దోషిని బహిరంగంగా ఉరితీయాలని పాకిస్థానీలు డిమాండ్ చేశారు.

మెక్సికో సిటీ సమీపంలో కూలిపోయిన మంత్రి హెలికాప్టర్



మెక్సికోలో భారీ భూకంపం

రిక్టర్ స్కేల్‌పై 7.2గా నమోదు


హెలికాప్టర్ ప్రమాదంలో ముగ్గురు బాలలతోపాటు 13 మంది మృతి

మెక్సికో మంత్రి, ఒక్సాస గవర్నర్‌లకు త్రుటిలో తప్పిన ముప్పు

మెక్సికోసిటీ: మెక్సికోలో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 7.2గా నమోదైంది. ప్రాణనష్టం జరిగినట్లు ఎటువంటి వార్తలు రాలేదు. అయితే భూకంప ప్రాంతాల్లో హెలికాప్టర్ ద్వారా మెక్సికో అంతరంగిక వ్యవహారాలశాఖ మంత్రి అల్ఫోన్సో నవార్రెట్టె, ఒక్సాసా గవర్నర్ అలెజాండ్రొ మురాట్ పర్యటించారు. తిరిగి మెక్సికో సిటీ విమానాశ్రయంలో ల్యాండ్ అవుతుండగా హెలికాప్టర్ కుప్పకూలడంతో 13 మంది మరణించారు. మృతుల్లో ముగ్గురు బాలలు, ఐదుగురు మహిళలు ఉన్నారు. గాయపడిన మరో వ్యక్తి దవాఖానలో మరణించాడు. మంత్రికి, గవర్నర్‌కు త్రుటిలో ప్రమాదం తప్పింది. ల్యాండింగ్ సమయంలో పైలట్ దానిపై నియంత్రణ కోల్పోవడంతో ప్రమాదం జరిగిందని మంత్రి అల్ఫోన్సో చెప్పారు. శుక్రవారం సంభవించిన భూకంపం వల్ల మెక్సికో సిటీతోపాటు ఒక్సాసా రాష్ట్రంలో 50 ఇండ్లు దెబ్బతిన్నాయి. భూమి ఒక్కసారిగా కంపించడంతో ప్రజలు భయంతో రోడ్లపైకి పరుగులు తీశారు. ఒక్సాసా రాష్ట్రంలోని ఎక్స్‌కాన్‌డిటో పసిఫిక్ సర్ఫర్ రిసార్ట్‌కు 145 కి.మీ ఈశాన్య దిశగా 24.6 కి.మీ లోతున భూకంపం కేంద్రీకృతమైందని అమెరికా వాతావరణశాఖ తెలిపింది. ఎటువంటి సునామీ హెచ్చరిక జారీ చేయలేదని పేర్కొన్నది. శుక్రవారం 225 సార్లు భూమి కంపించింది. ఈ సమాచారం తెలిసిన వెంటనే మెక్సికో మేయర్ మింగ్యేయుల్ అంజెలా మాన్సెరా 72 సెకన్ల పాటు అలారం మోగించి.. పౌరులు సురక్షిత ప్రదేశాలకు పారిపోయి తల దాచుకోవాలని సూచించారు. గాయపడిన వారిని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. భూకంపం వల్ల దేశ రాజధాని మెక్సికో సిటీతోపాటు దక్షిణ ప్రాంతాల్లో లక్ష మంది విద్యుత్ లేకపోవడంతో చీకట్లో మగ్గారు.

బాహుబలి పవిత్ర కలశం.. 12 కోట్లు!

తొలి కలశాన్ని దక్కించుకున్న రాజస్థాన్ వ్యాపారి.. వైభవంగా మహామస్తకాభిషేకం



బెంగళూరు: శ్రావణబెళగొల బాహుబలి పవిత్ర కలశం ఖరీదు అమాంతం పెరిగిపోయింది. శనివారం తెల్లవారుజామున 2.32 గంటలకు తొలి మస్తకాభిషేకం నిర్వహించే అవకాశం రాజస్థాన్ రాష్ట్ర మార్బుల్ వ్యాపారి కుటుంబం చేజిక్కించుకున్నది. శ్రావణబెళగొలలో బాహుబలి 88వ పట్టాభిషేక మహోత్సవం ఘనంగా ప్రారంభమైంది. బాహుబలి విగ్రహాన్ని అభిషేకించే తొలి పవిత్రకలశాన్ని ఏకంగా రూ.12కోట్లకు వ్యాపారి అశోక్ ప్యాట్నీ దక్కించుకున్నారు. 12 ఏండ్లకోసారి జరిగే మహామస్తకాభిషేకం సందర్భంగా 58.8 అడుగుల ఎత్తైన బాహుబలి విగ్రహానికి పవిత్ర కలశాలతో అభిషేకం ఆనవాయితీ. 2006లో 87వ పట్టాభిషేకంలో రూ.1.6 కోట్లతో అభిషేకం తొలి కలశాన్ని దక్కించుకున్న అశోక్ ప్యాట్నీ... ఈసారి కూడా అధిక మొత్తం వెచ్చించి ముందు అభిషేక అవకాశాన్ని చేజిక్కించుకున్నారు. కలశాల వేలంతో వచ్చే నిధులతో శ్రావణబెళగొలలో 200 పడకల మల్టీస్పెషాలిటీ దవాఖానాను నిర్మిస్తామని మఠం నిర్వాహకులు తెలిపారు. తొలిరోజు 108 కలశాలతో మహామస్తకాభిషేకం జరిగింది. ప్రతిరోజు అభిషేకాలు కొనసాగిస్తూ పర్వదినం ముగిసే ఫిబ్రవరి 26 నాటికి మొత్తం 1008 కలశాలతో అభిషేకం నిర్వహిస్తారు.

ఉగ్రవాదం లేని ప్రపంచం కావాలి

భారత్, ఇరాన్ ఆకాంక్ష

ఉగ్రవాదాన్ని నిరోధించేందుకు కృతనిశ్చయంతో ఉన్నామని వెల్లడి

ఉభయ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై తొమ్మిది ఒప్పందాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:

ఉగ్రవాదం లేని ప్రపంచాన్ని భారత్, ఇరాన్ కోరుకుంటున్నాయని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని, తీవ్రవాదాన్ని, మత్తు మందుల అక్రమ రవాణాను, సైబర్‌నేరాలను, ఇతర అంతర్జాతీయ నేరాలను అరికట్టేందుకు ఉభయ దేశాలు నిబద్ధత కలిగి ఉన్నాయని చెప్పారు. భారత పర్యటనలో ఉన్న ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహానీతో ప్రధాని మోదీ శనివారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారిద్దరూ ప్రాంతీయ సమస్యలు, ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరిపారు. వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధనం, రక్షణ, భద్రత తదితర అంశాలపై ఇరువురూ ఫలవంతమైన చర్చలు జరిపారని విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రవీశ్‌కుమార్ చెప్పారు. అనంతరం ఇద్దరు నేతలు మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఉగ్రవాదాన్ని నిరోధించేందుకు తాము కృత నిశ్చయంతో ఉన్నామని, ప్రాంతీయ వివాదాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని ఇరాన్ అధ్యక్షుడు రౌహాని అన్నారు. శాంతి, సుస్థిరత, బహుళత్వం ఉన్న ఆఫ్ఘనిస్థాన్‌ను తాము చూడాలనుకుంటున్నామని చెప్పారు. భారత్, ఇరాన్ మధ్య రైల్వే సంబంధాలను అభివృద్ధి చేసుకోవాలని కోరుతున్నామని అన్నారు. అలాగే చాబహార్ నౌకాశ్రయం అభివృద్ధిని చూడాలని ఆశిస్తున్నామని చెప్పారు. కీలకమైన రంగాల్లో ఉభయ దేశాల మధ్య సహకారాన్ని మరింత లోతుకు తీసుకెళ్లాలని కోరుకుంటున్నామని, ఆ ప్రయత్నంలో భాగమే ఇరాన్ అధ్యక్షుని పర్యటన అని ప్రధాని మోదీ చెప్పారు. రౌహానీ రాకతో ఉభయ దేశాల మధ్య బంధం మరింత బలోపేతమవుతుందన్నారు. తామిద్దరం ఉగ్రవాదం వల్ల కలిగే ముప్పును, మత్తు పదార్థాల రవాణా తదితర అంశాలపై చర్చలు జరిపామని తెలిపారు. హైదరాబాద్ నుంచి శుక్రవారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్న రౌహానీకి రాష్ట్రపతి భవన్‌లో ఘన స్వాగతం లభించింది. విదేశాంగ మంత్రి సుష్మాస్వరాజ్ కూడా రౌహానీని కలిసి పలు అంశాలపై చర్చలు జరిపారు. ఇరాన్ అధ్యక్షుడు భారత్‌లో పర్యటించడం పదేండ్ల తరువాత ఇదే మొదటిసారి.



ప్రధాని మోదీ, ఇరాన్ అధ్యక్షుడు రౌహాని సమక్షంలో ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న ఉభయ దేశాల విదేశాంగ మంత్రులు సుష్మాస్వరాజ్, జవాద్ జరీఫ్

ఉభయ దేశాల మధ్య పలు ఒప్పందాలు

భారత్, ఇరాన్ మధ్య తొమ్మిది ఒప్పందాలు కుదిరాయి. చాబహార్ ఓడరేవులోని మొదటి దశను 18 నెలల పాటు లీజుకు ఇచ్చే విషయమై ఇరాన్ నౌకాశ్రయం, సముద్ర సంస్థకు ఇండియా పోర్ట్స్ గ్లోబల్ లిమిటెడ్ (ఐపీజీఎల్)కు మధ్య ఒక ఒప్పందం కుదిరింది. ఇంకా ద్వంద్వ పన్నుల తొలిగింపు, ఆదాయంపై పన్నులకు సంబంధించి ఆర్థిక ఎగవేతల నివారణ, నేరగాళ్ల పరస్పర అప్పగింత ఒప్పందానికి ఆమోదం, దౌత్యపరమైన పాస్‌పోర్టులున్న వారికి వీసా నుంచి మినహాయింపు, సంప్రదాయ వైద్య విధానాలు, వాణిజ్యపరమైన సమస్యల పరిష్కారానికి నిపుణుల బృందం ఏర్పాటు, వ్యవసాయం, ఆరోగ్యం అంశాలపై ఒప్పందాలు కుదిరాయి. మోదీ, రౌహానీ కలిసి ఒక పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారు.

యూపీఏ హయాంలోనే నీరవ్ మోసాలు

కాంగ్రెస్ నేత అభిషేక్ సింఘ్వీ కుటుంబంతో ఆయనకు సంబంధాలు

రక్షణమంత్రి నిర్మల సీతారామన్ ఆరోపణలు ■ ఆమెపై పరువు నష్టం దావా వేస్తానన్న సింఘ్వీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: పంజాబ్ నేషనల్ బ్యాంకు(పీఎన్‌బీ) కుంభకోణంపై రాజకీయ పార్టీలు దుమ్మెత్తిపోసుకుంటున్నాయి. ఈ కుంభకోణానికి మీరు కారణమంటే, కాదు మీరే అని పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయి. తాజాగా రక్షణ శాఖ మంత్రి నిర్మల సీతారామన్ శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ పీఎన్‌బీ కుంభకోణంలో ప్రధాన నిందితుడు నీరవ్ మోదీ మోసాలు యూపీఏ ప్రభుత్వ హయాంలోనే వెలుగుచూశాయని, కానీ అప్పటి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని చెప్పారు. అసత్యాలను పదేపదే ప్రచారం చేయడాన్ని కాంగ్రెస్ తన వ్యూహంగా పెట్టుకుందని, ఈ అసత్యాలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నదని విమర్శించారు. ఇలాంటి పలు ఆర్థిక మోసాలు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే జరిగాయని, నేరస్థులను కాపాడటం ఆ పార్టీకే అలవాటని ఆరోపించారు. గతంలో నీరవ్ మోదీ నిర్వహించిన వ్యాపార ప్రచార కార్యక్రమానికి రాహుల్‌గాంధీ హాజరయ్యారని గుర్తుచేశారు. ముంబైలోని అద్వయిట్ హోల్డింగ్స్ ఆస్తులను లీజుకు తీసుకున్న నీరవ్ మోదీ అందులో ఫైర్ స్టార్ డైమండ్ ఇంటర్నేషనల్‌ను ఏర్పాటు చేశాడని, ఈ అద్వయిట్ హోల్డింగ్స్‌కు కాంగ్రెస్ నాయకుడు అభిషేక్ సింఘ్వీ భార్య డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారని నిర్మల సీతారామన్ తెలిపారు. దీనిబట్టి నీరవ్ మోదీ, అభిషేక్ సింఘ్వీ కుటుంబానికి మధ్య వ్యాపార సంబంధాలున్నట్లు తెలుస్తున్నదని పేర్కొన్నారు. అవినీతిని నిర్మూలించడం, కుంభకోణాలను అరికట్టడం లక్ష్యంగా ప్రధాని మోదీ ప్రభుత్వం పనిచేస్తున్నదని చెప్పారు. 'విదేశాలకు పారిపోయిన నీరవ్ మోదీని పట్టుకుంటాం. ప్రస్తుతం విచారణ కొనసాగుతున్నది. అతడి ఆస్తులను దర్యాప్తు సంస్థలు స్వాధీనం చేసుకుంటున్నాయి' అని నిర్మల సీతారామన్ పేర్కొన్నారు. ఈ ఆరోపణలను కాంగ్రెస్ నాయకుడు అభిషేక్ సింఘ్వీ ఖండించారు. నీరవ్ మోదీతో తనకు, తన కుటుంబానికి ఎలాంటి సంబంధాలు లేవని చెప్పారు. మంత్రి ఆరోపణలపై పరువునష్టం దావా వేస్తానని పేర్కొన్నారు.



పీఎన్‌బీ కుంభకోణంలో సింఘ్వీ ప్రమేయంపై పత్రాలను చూపుతున్న మంత్రి నిర్మలా సీతారామన్

నీరవ్ మోదీ, బీజేపీ మధ్య సంబంధాలు: శివసేన

నీరవ్ మోదీ, బీజేపీకి మధ్య సంబంధాలు ఉన్నాయని, ఎన్నికలప్పుడు ఆ పార్టీ నిధుల సేకరణకు నీరవ్ మోదీ సహకరించేవాడని శివసేన ఆరోపించింది. తమ ప్రభుత్వ పాలనలో అవినీతికి చోటులేదని, తాము అవినీతికి పాల్పడం.. ఇతరులను పాల్పడనీయమని ప్రధాని మోదీ గొప్పలు చెప్పుంటారని విమర్శించింది. గత నెలలో దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక ఫోరం సదస్సులో ప్రధాని మోదీ, నీరవ్ మోదీ వేదికను పంచుకున్నారని, అదే నెలలో నీరవ్ మోదీ విదేశాలకు పారిపోయాడని గుర్తుచేసింది. బీజేపీ నాయకుల సహకారంతోనే నీరవ్ దేశం నుంచి పారిపోయాడని ఆరోపించింది. 'తనపై కేసు నమోదై ఉన్నా నీరవ్ దావోస్‌కు ఎలా వెళ్లాడు? ప్రధానితో ఎలా భేటీ అయ్యాడు?' దీనిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని శివసేన డిమాండ్ చేసింది.

పీఎన్బీ స్కాం ఎందుకు జరిగింది?

ప్రధాని మోదీ చెప్పాలన్న రాహుల్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్బీ) కుంభకోణం ఎందుకు జరిగిందో ప్రధాని నరేంద్రమోదీ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. భారత బ్యాంకింగ్ వ్యవస్థ భద్రతకు తీసుకున్న చర్యలను వివరించాలన్నారు. పీఎన్బీ కుంభకోణంపై బాధ్యత తీసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం నిరంతరం నిరాకరిస్తున్నదని ఆరోపించారు. నోట్ల రద్దు నుంచి మోదీ తన చర్యల ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ స్థానంలో కొత్తగా ఏర్పాటు చేసిన స్టీరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న తర్వాత శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. పీఎన్బీలో నీరవ్ మోదీ మోసం ఎలా జరిగింది? ఏం జరిగింది? ఎందుకు జరిగిందో? ప్రధాని మోదీ బహిరంగం చేయాలన్నారు. తనకు నీరవ్ మోదీతో వ్యక్తిగత సంబంధాలు ఉన్నాయని బీజేపీ చేసిన ఆరోపణలను ఆయన తిరస్కరించారు. వారు సమస్యను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థ భద్రతకు తీసుకునే చర్యలపై ప్రధాని ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.

వచ్చే నెలలో కాంగ్రెస్ ప్లీనరీ సమావేశాలు

న్యూఢిల్లీ: కాంగ్రెస్ ప్లీనరీ సమావేశాలను వచ్చే నెల 16 నుంచి 18 వరకు ఢిల్లీలో నిర్వహిస్తామన్లి ఆ పార్టీ మీడియా విభాగం ఇంచార్జి రణ్‌దీప్ సూర్జేవాలా తెలిపారు. శుక్రవారం జరిగిన స్టీరింగ్ కమిటీ సమావేశంలో ఈ మేరకు తేదీలను నిర్ణయించినట్లు చెప్పారు. రాహుల్‌గాంధీ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ)ని రద్దు చేసి దాని స్థానంలో స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేశారని, కొత్త సీడబ్ల్యూసీని నియమించే వరకు ఈ కమిటీ పనిచేస్తుందన్నారు. ప్లీనరీలో కొత్త సీడబ్ల్యూసీని ఎన్నుకోవడంగానీ, తర్వాత నియమించడంగానీ జరుగుతుందన్నారు.

అధికారిని అసభ్యంగా తిట్టిన మేనకాగాంధీ



లక్నో: కేంద్రమంత్రి మేనకాగాంధీ సహనం కోల్పోయి ఓ ప్రభుత్వ ఉద్యోగిని దుర్భాషలాడారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని తన నియోజకవర్గం ఫిలిబిత్‌లో పర్యటించిన ఆమెకు ఓ ప్రభుత్వాధికారి లంచాలు తీసుకుంటున్నట్లు పలువురు ఫిర్యాదు చేశారు. దీంతో అధికారుల సమావేశంలోనే సదరు అధికారిని దుర్భాషలాడారు. ఈ మాటల వీడియో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఓ ప్రభుత్వాధికారిని ఆమె దుర్భాషలాడటాన్ని పలువురు తప్పు పడుతున్నారు.

రామ జన్మభూమి నిర్మాణ్ న్యాస్ జాతీయ ప్రధాన కార్యదర్శి

అమర్‌నాథ్ తొలిగింపు

లక్నో: రామ జన్మభూమి మందిర్ నిర్మాణ్ న్యాస్ జాతీయ ప్రధాన కార్యదర్శి పదవినుంచి అమర్‌నాథ్ మిశ్రాను తొలిగించినట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఇటీవల ఏఐఎంపీఎల్‌బీ నుంచి బహిష్కరణకు గురైన మౌలానా సల్మాన్ నద్వీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. అయోధ్య వివాద పరిష్కారానికి రూ.5000 కోట్ల నగదు, 200 ఎకరాల భూమి, రాజ్యసభ సీటు ఇవ్వాలని నద్వీ డిమాండ్‌చేశారని అమర్‌నాథ్ ఆరోపించారు.

21న మదురైలో కమల్ పార్టీ పతాకావిష్కరణ

చెన్నై: రాజకీయ రంగ ప్రవేశం చేయనున్నట్లు ప్రకటించిన తమిళ సినీ నటుడు కమల్‌హాసన్ ఈ నెల 21న మదురైలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. తొలుత రామేశ్వరం జిల్లాలోని పై కరుంబులోని మాజీ రాష్ట్రపతి కలాం స్మారక చిహ్నాన్ని దర్శించి నివాళులర్పిస్తారు. ఈ సందర్భంగా రామేశ్వరంలోని గణేశ్ మహల్‌లో మత్స్యకారులతో భేటీ అవుతారని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మదురైలో 21న పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన తర్వాత అదే రోజు రాత్రి జరిగే బహిరంగసభలో పార్టీ పేరును ప్రకటించే అవకాశం ఉంది.

మాణిక్ సర్కార్‌కు బీజేపీ సవాల్!

- నేడు త్రిపుర అసెంబ్లీ ఎన్నికలు
- భద్రతకు 300 కంపెనీల కేంద్ర బలగాల మోహరింపు

అగర్తలా, ఫిబ్రవరి 17: ఈశాన్య ప్రాంత రాష్ట్రమైన త్రిపురను ఏకఛత్రాధిపత్యంగా ఏలుతున్న సీపీఎంకు ఈసారి బీజేపీ గట్టి సవాలు విసురుతున్నది. రాష్ట్రంలో 25 ఏండ్లుగా అధికారంలో ఉన్న ఎర్రజెండా పార్టీకి కమలం పార్టీ ప్రధాన ప్రత్యర్థిగా మారింది. రాష్ట్రంలోని 60 అసెంబ్లీ స్థానాలకుగాను 59 స్థానాల్లో ఆదివారం పోలింగ్ జరుగనున్నది. సీపీఎం అభ్యర్థి చనిపోయిన కారణంగా చారిలాం అసెంబ్లీ స్థానానికి మార్చి 12న పోలింగ్ నిర్వహించనున్నారు. 20 అసెంబ్లీ స్థానాల్లో ఎస్టీలకు రిజర్వేషన్ కల్పించారు. ఈసారి ఎలాగైనా అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో బీజేపీ ఇక్కడ ఉధృతంగా ప్రచారం నిర్వహించింది. స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాలుగు బహిరంగసభల్లో ప్రసంగించారు. రాష్ట్రంలో ప్రచారం చేసిన ఇతర అగ్రనాయకుల్లో బీజేపీ జాతీయాధ్యక్షుడు అమిత్‌షా, కేంద్రమంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అరుణ్‌జైట్లీ, నితిన్ గడ్కరీ, స్మృతి ఇరానీ, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తదితరులు ఉన్నారు. ఐదోసారి త్రిపుర ముఖ్యమంత్రిగా పనిచేస్తున్న మాణిక్ సర్కార్.. సీపీఎం తరపున దాదాపు 50 బహిరంగసభల్లో ప్రసంగించారు. వామపక్ష అగ్రనేతలు సీతారాం ఏచూరి, బృందా కారత్ తదితరులు కూడా ప్రచారం నిర్వహించారు. సీపీఎం, బీజేపీలతో పోలిస్తే కాంగ్రెస్ ప్రచారం సాదాసీదాగా సాగినట్టు కనిపిస్తున్నది. మొత్తం 60 స్థానాలకుగాను 307 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. సీపీఎం 57 స్థానాలకు పోటీచేస్తుండగా ఇతర వామపక్ష పార్టీలైన ఆర్ఎస్పీ, ఫార్వర్డ్‌బ్లాక్, సీపీఐలు ఒక్కో స్థానం నుంచి పోటీలో నిలిచాయి. బీజేపీ మొత్తం 51 స్థానాల్లో పోటీచేస్తుండగా దాని భాగస్వామ్య పక్షమైన ఐపీఎఫ్టీ తొమ్మిది స్థానాల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నది. ఒంటరిగా వెళ్తున్న కాంగ్రెస్ మొత్తం 59 స్థానాలకు పోటీచేస్తుండగా.. గోమతి జిల్లాలోని కాక్రాబన్ అసెంబ్లీ స్థానంలో అభ్యర్థిని నిలుపలేదు. మొత్తం 3,214 పోలింగ్‌స్టేషన్లను ఏర్పాటు చేశారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపడుతారు.



త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్



భారత్‌కు చేరుకున్న కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో

ఢిల్లీలోని పాలం విమానాశ్రయంలో విమానం దిగుతూ నమస్కారం చేస్తున్న కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో, ఆయన భార్య, పిల్లలు. వారం రోజుల భారత పర్యటన నిమిత్తం వారు శనివారం న్యూఢిల్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా రక్షణ, ఉగ్రవాదంపై పోరులో పరస్పర సహకారం తదితర అంశాలపై భారత ప్రధాని నరేంద్రమోదీతో ఆయన చర్చలు జరుపనున్నారు.

పారికర్‌కు క్లోమ గ్రంధి వ్యాధి



ముంబై: గోవా సీఎం మనోహర్ పారికర్ క్లోమ గ్రంధి వ్యాధితో బాధపడుతున్నారని, ఆయన ముంబైలోని లీలావతి దవాఖనలో చికిత్స పొందుతున్నారని సీఎం సన్నిహితులు తెలిపారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నదని చెప్పారు. ద్రవ పదార్థాలను ఆహారంగా తీసుకుంటున్నారని, మరిన్ని ఆరోగ్య పరీక్షల అనంతరం పారికర్ డిశ్చార్జిపై డాక్టర్లు నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు.

నైజీరియాలో ఆత్మాహుతి దాడిలో 19 మంది మృతి

కానో: ముగ్గురు ఆత్మాహుతి దళ సభ్యుల దాడిలో 19 మంది మృత్యువాతపడ్డారు. ఈ ఘటన ఈశాన్య నైజీరియాలోని ఓ చేపల మార్కెట్‌లో చోటుచేసుకున్నది. ఇది బోకోహరామ్ జిహాదీల పనేనని నైజీరియా సైన్యాధికారులు వెల్లడించారు. స్థానిక కాలమానం ప్రకారం శుక్రవారం సాయంత్రం 8:30 గంటలకు మైదుగురి పట్టణానికి 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న కొండుగ ప్రాంతంలో ఈ పేలుళ్లు సంభవించాయి. ఆత్మాహుతి దాడికి పాల్పడిన ఉగ్రవాదులు ముగ్గురు పురుషులేనని ఇస్లామిక్ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సైన్యానికి సహకరించే సివిలియన్ జాయింట్ టాస్క్‌ఫోర్స్ (సీజేటీఎఫ్) సభ్యులు తెలిపారు.

రష్యన్ల జోక్యం ప్రభావం చూపలేదు

- అమెరికా అధ్యక్ష ఎన్నికలపై ట్రంప్
- అభియోగాలు నమోదుచేసిన వాషింగ్టన్ డీసీ ఫెడరల్ కోర్టు

వాషింగ్టన్: రష్యన్లు, వారి సంస్థల జోక్యం వల్ల అధ్యక్ష ఎన్నికలపై ఎటువంటి ప్రభావం పడలేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. వారితో తాను కుమ్మక్కు కాలేదన్నారు. 2014 నుంచే అమెరికాకు వ్యతిరేకంగా రష్యన్లు ప్రచారం ప్రారంభించారని ఆయన పేర్కొన్నారు. కాగా సోషల్ మీడియా వేదికల ద్వారా రష్యాకు చెందిన మూడు సంస్థలు, 13 మంది వ్యక్తులు 2016లో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో జోక్యం చేసుకున్నారని వాషింగ్టన్ డీసీలోని ఫెడరల్ న్యాయస్థానం అభియోగాలు నమోదు చేసింది. వీరు డెమోక్రాట్ అభ్యర్థి హిల్లరీ క్లింటన్‌కు వ్యతిరేకంగా, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌నకు మద్దతుగా ప్రచారం చేసి, అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో జోక్యం చేసుకున్నారని అభియోగాలు నమోదు చేసినట్లు ప్రత్యేక న్యాయవాది రాబర్ట్ ముల్లర్ తెలిపారు.

అమ్మ కడుపులోనే అమ్మాయికి సమాధి!

మొదటిపేజీ తరువాయి...

పుడుతున్నారు. 'ఆరోగ్యవంతమైన రాష్ట్రాలు, పురోగామి భారత్' అన్న పేరుతో నీతిఆయోగ్ విడుదల చేసిన నివేదికలో ఈ వివరాలున్నాయి. 2012-14(బేస్ఇయర్)-2013-15(రెఫరెన్స్ ఇయర్) కాలవ్యవధిలో వివిధ రాష్ట్రాల్లో నమోదైన 'బాల బాలికల పుట్టుక నిష్పత్తి'ని ఈ నివేదికలో లెక్కగట్టారు. తొలుత నమోదైన గణాంకాలను, తర్వాత నమోదైన గణాంకాలను పోల్చి ఏ రాష్ట్రంలో బాల బాలికల నిష్పత్తి పెరిగింది, ఎక్కడ తగ్గింది అన్నది గణించారు. దీని ప్రకారం.. అన్ని రాష్ట్రాల్లోకి గుజరాత్‌లో దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయి. ఆ రాష్ట్రంలో మొదట 907గా ఉన్న ఎస్ఆర్‌బీ ఆ తర్వాత 53 పాయింట్లు తగ్గి 854కి చేరుకున్నది. గుజరాత్ తర్వాత రెండో స్థానంలో హర్యానా ఉంది. ఈ రాష్ట్రంలో ఎస్ఆర్‌బీ 35 పాయింట్లు తగ్గింది. తర్వాత స్థానాల్లో వరుసగా రాజస్థాన్ (32 పాయింట్ల తగ్గుదల), ఉత్తరాఖండ్ (27 పాయింట్ల తగ్గుదల), మహారాష్ట్ర (18 పాయింట్ల తగ్గుదల), హిమాచల్ ప్రదేశ్ (14 పాయింట్ల తగ్గుదల), ఛత్తీస్‌గఢ్ (12 పాయింట్ల తగ్గుదల), కర్ణాటక (11 పాయింట్ల తగ్గుదల) ఉన్నాయి. అయితే, కారుచీకటిలో కాంతిరేఖలా.. కొన్ని రాష్ట్రాల్లో బాల బాలికల పుట్టుక నిష్పత్తి మెరుగుపడింది. పంజాబ్‌లో ఎస్ఆర్‌బీ 19 పాయింట్లు పెరుగగా, ఉత్తర్‌ప్రదేశ్‌లో 10 పాయింట్లు, బీహార్‌లో 9 పాయింట్లు పెరిగిందని నివేదిక వెల్లడించింది. అయితే మెజారిటీ రాష్ట్రాల్లో బాలికల పుట్టుక గణనీయంగా పడిపోతుండటంపై నీతిఆయోగ్ ఆందోళన వ్యక్తం చేసింది. తల్లి కడుపులో ఉన్నది అమ్మాయి అని తెలియగానే అబార్షన్లకు తెగబడుతుండటం వల్లనే ఈ పరిస్థితి దాపురిస్తున్నదని పేర్కొంది. ఈ అబార్షన్లను అడ్డుకోవాలని, పిండ నిర్ధారణ పరీక్షలను నిషేధించే 'ప్రీ కన్సెప్షన్ అండ్ ప్రీ నాటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్ యాక్ట్, 1994'ను పకడ్బందీగా అమలు చేయాలని సూచించింది. బాలికలు, మహిళల ప్రాధాన్యాన్ని, విలువను చాటిచెప్పేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వాలకు నీతిఆయోగ్ హితవు పలికింది.

చిత్రసీమ అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి

- సీఎం జన్మదిన వేడుకల్లో మంత్రులు హరీశ్‌రావు, లక్ష్మారెడ్డి
- చిత్రపురికాలనీలో కొమర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంబురాలు

మణికొండ, నమస్తే తెలంగాణ: తెలంగాణలో చిత్రపరిశ్రమకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు సీఎం కే చంద్రశేఖర్‌రావు కట్టుబడి ఉన్నారని భారీ నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. హైదరాబాద్ మణికొండలోని చిత్రపురికాలనీలో కొమర ఫౌండేషన్, కొమర వెంకటేశ్ ఆధ్వర్యంలో శనివారం సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు హాజరైన మంత్రులు హరీశ్‌రావు, లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, చిత్రపురికాలనీ సంక్షేమసంఘం అధ్యక్షుడు కొమర వెంకటేశ్‌తో కలిసి కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ చిత్రపరిశ్రమ అభివృద్ధికి సీఎం కేసీఆర్ శక్తివంచనలేకుండా కృషిచేస్తున్నారని తెలిపారు. సీఎం జన్మదిన వేడుకలను చిత్రపురికాలనీలో పండుగవాతావరణంలో జరుపుకోవడం సంతోషంగా ఉన్నదన్నారు. కార్యక్రమంలో మా అసోసియేషన్ కార్యదర్శి నరేశ్, చిత్రసీమ ప్రముఖులు పరుచూరి వెంకటేశ్వర్‌రావు, వినోద్‌బాల, బత్తుల రఘు, చంద్రమధు, వల్లభనేని అనిల్, కట్టా రాజేశ్వర్‌రెడ్డి, కొమర ఫౌండేషన్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి పాల్గొన్నారు.



చిత్రపురికాలనీలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకల్లో మాట్లాడుతున్న భారీ నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు. చిత్రంలో వైద్యారోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి, చిత్రపురికాలనీ సంక్షేమసంఘం అధ్యక్షుడు కొమర వెంకటేశ్

బెంగళూరును కాదని హైదరాబాద్‌కే ఓటు

- మన రాజధానివైపే అంతర్జాతీయ సంస్థల మొగ్గు
- బీబీసీ వరల్డ్ ప్రత్యేక కథనం
- సుపరిపాలనతోపాటు అనేక అనుకూలతలు కారణమని వెల్లడి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: నూతన కంపెనీల ప్రారంభం, స్టార్టప్‌ల ఏర్పాటుకు కేంద్రంగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన రాష్ట్ర రాజధాని హైదరాబాద్ అంతర్జాతీయ మీడియాను సైతం ఆకర్షిస్తున్నది. పలు అంతర్జాతీయ ప్రముఖ సంస్థలు ఇప్పటికే హైదరాబాద్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. అదేదారిలో మరిన్ని సంస్థలు తమ విస్తరణకు హైదరాబాద్‌ను ఎంచుకుంటున్నాయి. ఇండియన్ సిలికాన్ వ్యాలీగా పేరొందిన బెంగళూరును కాదని హైదరాబాద్ వైపు అనేక దిగ్గజ సంస్థలు వస్తున్నాయి. అంతర్జాతీయ మీడియా దిగ్గజం బీబీసీ ఈ మేరకు ప్రత్యేకకథనం వెలువరించింది. స్టాన్‌ప్లస్ అనే ప్రముఖ అంబులెన్స్ సేవల సంస్థ బెంగళూరులో తన కేంద్రం ఉన్నా విస్తరణకు హైదరాబాద్‌ను ఎంచుకున్న తీరుపై బీబీసీ కథనాన్ని ప్రసారం చేసింది. ఇందులో భాగంగా అనేక సానుకూలతలను వివరించింది. ఇండియా ఐటీ పరిశ్రమకు అనేక ఏండ్లుగా ప్రియమైన నగరంగా బెంగళూరు పేరొందిందని, ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయని తెలిపింది. బెంగళూరులో మౌలిక సదుపాయాల కొరత, ఇతరత్రా కారణాల వల్ల హైదరాబాద్‌ను ఎంచుకుంటున్న తీరును వెల్లడించింది. 'ఇండియన్ సిలికాన్ వ్యాలీ అయిన బెంగళూరును కాదని అనేక సంస్థలు హైదరాబాద్‌ను ఎంచుకుంటున్నట్లే.. స్టాన్‌ప్లస్ కూడా హైదరాబాదును ఎంచుకున్నది. తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు, ఇతర మౌలిక సమస్యలు బెంగళూరు జీవన విధానంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. హైదరాబాద్ విషయానికి వస్తే.. వరుసగా మూడేండ్లపాటు భారతదేశంలో అత్యుత్తమ నివాసయోగ్య నగరంగా గుర్తింపు దక్కించుకున్నది. తెలంగాణ ప్రభుత్వం ఇన్వెస్టర్లకు ప్రోత్సాహం అందిస్తున్నది. అదే సమయంలో విద్యాసంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకొని యువజనుల నైపుణ్యాల వృద్ధికి చర్యలు చేపడుతున్నది. భవిష్యత్‌లో అత్యంత ప్రభావం చూపే అంతర్జాతీయ నగరాల జాబితాలో బెంగళూరు కంటే ఉన్నతమైన స్థానంలో హైదరాబాద్‌ను ఉంచాయి' అని తన కథనంలో బీబీసీ వివరించింది. ఐటీ మంత్రి కేటీఆర్ ఇస్తున్న ప్రోత్సాహం వల్ల స్టార్టప్ రంగంలో కంపెనీలు బెంగళూరు కంటే హైదరాబాద్ వైపు చూస్తున్నాయని ఈ వీడియోపై స్పందిస్తూ ఓ టెక్ నిపుణుడు వ్యాఖ్యానించారు. టీహబ్‌సహా అనేక ఇంక్యుబేటర్లు హైదరాబాద్‌లో కొలువుదీరేలా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి ఫలితంగా అనేక సంస్థలు ఇక్కడికి వస్తున్నాయన్నారు. అంతర్జాతీయ మీడియా సంస్థలు కూడా తెలంగాణ ప్రభుత్వ పనితీరు, ఇక్కడి మెరుగైన మౌలిక వసతులు, ప్రభుత్వ విధానాలు, తక్కువ వేతనాలకు లభిస్తున్న ఉద్యోగులు, అందుబాటులో ఉన్న జీవనవ్యయం విషయంపై వివరిస్తూ కథనం రాయడం మన రాజధాని నగరం సానుకూలతలకు అద్దం పడుతున్నదని పేర్కొన్నారు.

ఓయూలో ఘనంగా సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

ఆర్ట్స్ కళాశాల ఆవరణలో మెగా రక్తదాన శిబిరం



ఓయూలో రక్తదానం చేస్తున్న బీసీ కమిషన్ సభ్యుడు డాక్టర్ ఆంజనేయగౌడ్, టీఎస్‌టీఎస్ చైర్మన్ చిరుమళ్ల రాకేశ్, ఎమ్మెల్యే గాదరి కిశోర్, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్

ఉస్మానియా యూనివర్సిటీ: తెలంగాణ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం (టీఆర్‌ఎస్వీ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాల ఆవరణలో కేక్ కట్‌చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం మెగా రక్తదాన శిబిరం నిర్వహించి దాదాపు వందమంది దాతల నుంచి రక్తం సేకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, టీఎస్‌టీఎస్ చైర్మన్ చిరుమళ్ల రాకేశ్, ఎమ్మెల్యే గాదరి కిశోర్, బీసీ కమిషన్ సభ్యుడు డాక్టర్ ఆంజనేయగౌడ్ హాజరై రక్తదానం చేశారు. వారితోపాటు ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు విద్యాసాగర్, డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, కార్పొరేటర్ ఆలకుంట సరస్వతి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నలభై ఏండ్లుగా తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేస్తూ, ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రత్యేకరాష్ట్ర ఏర్పాటు కలను సాకారం చేసేందుకు పద్నాలుగేండ్లపాటు గాంధీజీ చూపిన అహింసా మార్గంలో కేసీఆర్ పోరాడారని గుర్తు చేశారు. తెలంగాణ జాతివిముక్తి కోసం తన ప్రాణాలను సైతం పణంగా పెట్టడమే కాకుండా, ఆశయసాధన కోసం కేంద్ర మంత్రిపదవిని సైతం చీపురుపుల్లలా తీసిపారేసిన మహోన్నత వ్యక్తిత్వం కేసీఆర్ సొంతమని అన్నారు. రాష్ట్రంలో అన్నివర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెడుతూ వారి అభివృద్ధికి బాటలు వేశారని చెప్పారు. రాష్ట్రంలోని ప్రజలంతా కేసీఆర్‌ను తమ హృదయాల్లో కొలువుంచుకున్నారని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలు, మన దేశంలోని అన్ని రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయంటే అది కేవలం కేసీఆర్ వల్లే సాధ్యమైందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్వీ నాయకులు పల్లా ప్రవీణ్‌రెడ్డి, తొట్ల స్వామి, జంగం అవినాశ్, గుండగాని కిరణ్‌గౌడ్, కిశోర్‌గౌడ్, పడాల సతీశ్, గదరాజు చందు, ఎర్రమండ్ల కృష్ణ, బురుగు నవీన్‌గౌడ్, కల్లెం కరుణాకర్, చాగంటి రాములు, శ్యాంసుందర్‌గౌడ్, రవినాయక్ పాల్గొన్నారు.



స్వచ్ఛ సర్వేక్షణ చైతన్య సభలో నృత్యం చేస్తున్న హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి. చిత్రంలో మేయర్ బొంతు రామ్మోహన్, ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి, కమిషనర్ జనార్దర్‌రెడ్డి తదితరులు



ఉప్పల్ స్టేడియంలో నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ చైతన్య సభలో సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, పట్నం మహేందర్‌రెడ్డి, మేయర్ బొంతు రామ్మోహన్, ఎంపీ చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి, ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డి తదితరులు

అందరం కలిస్తేనే స్వచ్ఛత

పరిశుభ్రతలో హైదరాబాద్‌ను అగ్రగామిగా నిలుపుదాం

మహిళలు, విద్యార్థులు ముందుండాలి.. నగరవాసులకు ప్రముఖుల విజ్ఞప్తి

ఉప్పల్ స్టేడియంలో అట్టహాసంగా స్వచ్ఛ సర్వేక్షణ చైతన్య సభ

సీఎం కేసీఆర్ సేవలను కొనియాడిన వక్తలు

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ

రాష్ట్రం అభివృద్ధిలో దేశంలోనే అగ్రస్థానంలో పయనిస్తున్నదని, ఇదే స్ఫూర్తితో హైదరాబాద్ నగరాన్ని స్వచ్ఛతలో నంబర్-1 స్థానంలో నిలిపేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ముఖ్యంగా మహిళలు, విద్యార్థులు ఈ మహాకార్యంలో ముందుండాలని కోరారు. స్వచ్ఛతతో నగరానికి ప్రత్యేక గుర్తింపు రావడమే కాకుండా ఆరోగ్యం కూడా బావుంటుందని చెప్పారు. స్వచ్ఛ సర్వేక్షణ-2018పై హైదరాబాద్‌వాసుల్లో చైతన్యం నింపేందుకు శనివారం ఉప్పల్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో భారీ సభ నిర్వహించారు. మేయర్ బొంతు రామ్మోహన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, రవాణాశాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి, ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కలను నిజంచేస్తూ అందరం కలిసి స్వచ్ఛ హైదరాబాద్‌ను సాకారం చేద్దామన్నారు. స్వచ్ఛతపై పిల్లలు తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. రవాణాశాఖ మంత్రి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో మరెక్కడా లేనివిధంగా జీహెచ్ఎంసీ స్వచ్ఛతకోసం వినూత్న కార్యక్రమాలను అమలుచేస్తున్నదని ప్రశంసించారు. ఎంపీ మల్లారెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కార్యక్రమం ఏర్పాటుకు ముందే స్వచ్ఛ హైదరాబాద్ పేరుతో స్వచ్ఛ కార్యక్రమాలకు శ్రీకారంచుట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని కొనియాడారు.

అంతర్జాతీయ నగరాలతో పోటీపడేలా చేద్దాం: మేయర్

సోమవారం నుంచి జరిగే స్వచ్ఛ సర్వేక్షణలో స్వచ్ఛభారత్ మిషన్ ప్రతినిధులు అడిగే ప్రశ్నలకు సానుకూల సమాధానాలు ఇవ్వడం ద్వారా నగరాన్ని అగ్రస్థానంలో నిలుపాలని మేయర్ బొంతు రామ్మోహన్ పిలుపునిచ్చారు. స్వచ్ఛ కార్యక్రమాలను చేపట్టడంతోపాటు పరిశుభ్ర నగరాల జాబితాలో ఇప్పటికే మెట్రో నగరాలకన్నా మన హైదరాబాద్ ముందున్నదని, అంతర్జాతీయ నగరాలతో పోటీపడి మరింత మెరుగైన నగరంగా తీర్చిదిద్దేందుకు కృషిచేయాలని కోరారు. జీహెచ్ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ నగరాన్ని చెత్త రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని విజ్ఞప్తిచేశారు. నగరాన్ని పరిశుభ్ర, సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు జీహెచ్ఎంసీ చేపడుతున్న స్వచ్ఛ కార్యక్రమాలకు తమవంతు భాగస్వామ్యం అందిస్తామని మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కవులు, కళాకారులు స్వచ్ఛతపై పాట, ఆట రూపంలో తమ సందేశాన్ని వినిపించారు. సీఎంవో ఓఎస్డీ దేశపతి శ్రీనివాస్ నగర విశిష్టతను పాటరూపంలో వివరిస్తూ స్వచ్ఛతలోనూ హైదరాబాద్‌ను ముందంజలో ఉంచేందుకు పాటుపడాలన్నారు. సుద్దాల అశోక్‌తేజ స్వచ్ఛత ఆవశ్యకతను పాటరూపంలో వినిపించి ఆకట్టుకున్నారు. జబర్దస్త్ కళాకారుడు రచ్చరవి స్వచ్ఛత ఆవశ్యకతను తనదైన శైలిలో వివరిస్తూ అలరించారు. సినీ సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్ నగరంలో చేపడుతున్న స్వచ్ఛ ఉద్యమానికి మద్దతు ప్రకటించారు. అనంతరం సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, జీహెచ్ఎంసీ కార్మికులు మొత్తం 30 వేల మందికిపైగా హాజరై విజయవంతం చేశారు.



ఉప్పల్ స్టేడియంలో నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ చైతన్య సభకు హాజరైన హైదరాబాద్ నగరవాసులు



అగాఫే అనాథ శరణాలయానికి రూ.లక్ష చెక్కును అందజేస్తున్న జీ వివేక్

అనాథల్లోనూ ఆణిముత్యాలుంటారు

- అగాఫే అనాథ శరణాలయ వార్షికోత్సవంలో ప్రభుత్వ సలహాదారుడు వివేక్‌వెంకటస్వామి

బోడుప్పల్: అనాథ చిన్నారుల్లో ఆణిముత్యాలు ఉంటారని ప్రభుత్వ సలహాదారుడు జీ వివేక్‌వెంకటస్వామి పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా బోడుప్పల్ పురపాలక సంఘం పరిధిలోని గాయత్రీనగర్ కాలనీలో గల అగాఫే అనాథ శరణాలయ ద్వితీయ వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన వివేక్‌వెంకటస్వామి చిన్నారులతో కలిసి కొద్దిసేపు గడిపి మాట్లాడారు. తన తండ్రి స్వర్గీయ వెంకటస్వామి అనాథలను అక్కున చేర్చుకునే వారన్నారు. అనాథలను సాటి మనుషులుగానే చూడాలన్నారు. అనాథ శరణాలయాల్లో చదువుకున్న ఎంతోమంది ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా అనాథ శరణాలయానికి రూ.లక్ష విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో అగాఫే అనాథ శరణాలయ చైర్మన్ లైన్నె ఒగ్గు, ఇంచార్జి రామారావు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కొడుకు మరణాన్ని తట్టుకోలేక తల్లి మృతి

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఘటన



చంద్రయ్య, మల్లమ్మ (ఫైల్)

అబ్దుల్లాపూర్‌మెట్: కొడుకు మరణ వార్త విని తల్లి తుది శ్వాస విడిచింది. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్‌లో శనివారం జరిగింది. గ్రామానికి చెందిన జింక వీరయ్య, మల్లమ్మ (80) దంపతులకు చంద్రయ్య, శ్రీనివాస్, యాదయ్య ముగ్గురు కుమారులతోపాటు ఐదుగురు ఆడబిడ్డలు ఉన్నారు. మల్లమ్మ పెద్ద కుమారుడు చంద్రయ్య(63) కొంతకాలంగా క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. శనివారం చంద్రయ్య పరిస్థితి విషమించడంతో దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. కొడుకు మరణ వార్త తెలియడంతో తల్లి మల్లమ్మ ఇంటో సొమ్మసిల్లి పడిపోయింది. వెంటనే దవాఖానకు తరలిస్తుండగా తుది శ్వాస విడిచింది. రెండు గంటల వ్యవధిలో తల్లీకొడుకు మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాదం అలుముకున్నది.

హైదరాబాద్‌లో స్టార్టప్ మాస్టర్ క్లాస్

- సాంకేతికత, వ్యాపారరంగాల్లో నగరంలో భారీ వృద్ధి
- ఐఐటీ కాన్పూర్ ప్రతినిధుల ప్రశంస

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సరైన వేదిక కల్పించాలనే ఉద్దేశంతో స్టార్టప్ మాస్టర్ క్లాస్ (ఎస్ఎంసీ) ఏర్పాటు చేశామని, ఇందుకు హైదరాబాద్‌ను ఎంపిక చేసేందుకు ఇక్కడ నమోదవుతున్న వృద్ధే కారణమని ఐఐటీ కాన్పూర్ ప్రతినిధులు తెలిపారు. శనివారం ఐఐటీ కాన్పూర్ అలుమ్నీ సారథ్యంలో ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ), క్వాల్‌కం సంయుక్తంగా తొలిసారి హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఐఎస్‌బీ క్యాంపస్‌లో 'స్టార్టప్ మాస్టర్ క్లాస్' ను నిర్వహించాయి. సాంకేతికత వినియోగం, వ్యాపా రరంగాల్లో హైదరాబాద్ వేగంగా దూసుకుపోతున్నదని, నగరం స్టార్టప్‌లకు హబ్‌గా నిలిచిందని ఐఐటీ కాన్పూర్ అసోసియేషన్ ప్రతినిధి సతీశ్‌కుమార్ చెప్పా రు. హైదరాబాద్ వేదికగా ఎస్ఎంసీ నిర్వహించడం తొలిసారి అని, ఇక్కడ జరుగుతున్న వృద్ధి ఆదర్శప్రాయమని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఐటీశాఖ కార్యదర్శి జయేశ్ రంజన్, క్వాల్‌కం ఇండియా ప్రెసిడెంట్ లారీ పాల్సన్, టీ హబ్ సీఈవో జయ్‌కృష్ణన్, మెంటార్స్, ఇన్వెస్టర్స్, కార్పొరేట్స్, అకడమీషియన్స్, హార్డ్‌వేర్, మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పురుషోత్తంరెడ్డి కేసు విచారణ వేగిరం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఆదాయానికి మించి ఆస్తులున్నాయంటూ అభియోగాలు ఎదుర్కొంటున్న హెచ్ఎండీఏ ప్లానింగ్ విభా గం డైరెక్టర్ (సస్పెన్షన్) పురుషోత్తంరెడ్డి కేసు విచారణ వేగంగా సాగుతున్నది. ఈ కేసులో కస్టడీలోకి తీసుకున్న ఏ-2 యాదవరెడ్డి, ఏ-3 నిషాంత్‌రెడ్డిని అధికారులు శనివారం కూడా విచారించారు. ఆది, సోమవారాల్లోనూ వీరిని విచారించనున్నారు.

మూలకణాల సేకరణకు 17వేల మంది అంగీకారం

ఎమ్మెల్లార్ ఐటీ, మల్లారెడ్డి విద్యాసంస్థల్లో హెచ్ఎల్ఏ శాంపిల్స్ సేకరణ

- సీఎం పుట్టినరోజును పురస్కరించుకొని కార్యక్రమం
- గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుకు అర్హత



ఎమ్మెల్లార్ గ్రూప్స్ కార్యదర్శి మర్రి రాజశేఖర్‌రెడ్డి నుంచి హెచ్ఎల్ఏ సేకరిస్తున్న ధాత్రిఫౌండేషన్ వలంటీర్



సెయింట్ మార్టిన్ కాలేజీలో విద్యార్థుల హెచ్ఎల్ఏ స్వీకరిస్తున్న వలంటీర్లు, చిత్రంలో డైరెక్టర్ చంద్రశేఖర్‌యాదవ్

దుండిగల్, నమస్తే తెలంగాణ: సామాజిక స్ఫూర్తితో సీఎం కే చంద్రశేఖర్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకొని మల్లారెడ్డి సేవాసమితి అధ్యక్షుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మెగా రక్తమూలకణ దాతల రిజిస్ట్రేషన్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. లుకేమియా, తలసేమియా వంటి క్యాన్సర్ బాధితుల కోసం మల్కాజిగిరి ఎంపీ మల్లారెడ్డి, ధాత్రి ఫౌండేషన్ సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో నమోదు కావడానికి అర్హత సాధించింది. మర్రి లక్ష్మణ్‌రెడ్డి(ఎమ్మెల్లార్) విద్యాసంస్థలకు చెందిన 10 వేల మంది విద్యార్థులు, సెయింట్‌మార్టిన్స్ ఇంజినీరింగ్ కళాశాల, మల్లారెడ్డి విద్యాసంస్థలకు చెందిన 7 వేల మంది విద్యార్థులు ఒకేరోజు రక్తమూలకణ దాతలుగా రిజిస్ట్రేషన్ చేయించుకొని కొత్త రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థుల నుంచి హెచ్ఎల్ఏ(హ్యూమన్ ల్యూకోసైట్ ఆంటిజెన్)ను ధాత్రి ఫౌండేషన్ వలంటీర్లు సేకరించారు. గతంలో ఉన్న ఈ రికార్డులో 6,354 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా యజ్ఞంలా చేపట్టిన కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుకు అర్హత సాధించడం సంతోషంగా ఉన్నదన్నారు. ప్రభుత్వం చేపట్టిన హరితహారంలో తమ విద్యార్థులు వేల మొక్కలు నాటినట్టు తెలిపారు. మల్లారెడ్డి సేవాసమితి ఆధ్వర్యంలో భవిష్యత్‌లో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో మల్లారెడ్డి సేవాసమితి కోఆర్డినేటర్ మహేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కే శ్రీనివాసరావు, ధాత్రి ఫౌండేషన్ వలంటీర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రాంగోపాల్‌వర్మకు బిగుస్తున్న ఉచ్చు!

- 30 ప్రశ్నలు.. 210 నిమిషాలు విచారణ.. ల్యాప్‌టాప్ సీజ్
- శుక్రవారం మరోసారి విచారణ.. కీరవాణికి నోటీసులు?

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: 'గాడ్ సెక్స్ అండ్ ట్రూత్' (జీఎస్‌టీ) పేరుతో అశ్లీల సినిమా తీసిన కేసులో డైరెక్టర్ రాంగోపాల్‌వర్మకు ఉచ్చుబిగుస్తున్నది. సామాజిక కార్యకర్త దేవి ఫిర్యాదు మేరకు సైబర్‌క్రైమ్స్ అదనపు డీసీపీ రఘువీర్ నేతృత్వంలోని బృందం శనివారం మూడున్నర గంటలపాటు వర్మను విచారించింది. ఆయనను సాంకేతిక, న్యాయపరమైన అంశాలపై 30 ప్రశ్నల వరకు అడిగామని రఘువీర్ తెలిపారు. వచ్చే శుక్రవారం మరోసారి విచారణకు రావాలని వర్మకు సూచించామన్నారు. తదుపరి విచారణలో వెల్లడించే అంశాలు, సాక్ష్యాలను బట్టి చర్యలుంటాయని తెలిపారు. ఈ వ్యవహారంపై గతంలో వర్మ చేసిన పోస్టులు.. తాజాగా విచారణలో ఆయన చెప్పిన మాటలకు పొంతన కుదరడం లేదు. ఈ సినిమాతో తనకు సంబంధమే లేదంటూ బుకాయించేందుకు ప్రయత్నించారు. తన కాన్సెప్ట్‌ను అమెరికా కంపెనీకి చెప్పడంతో వారు సినిమా తీశారని చెప్పుకొచ్చారు. విచారణలో వెల్లడించిన అంశాలను, గతంలో వర్మ చేసిన ట్వీట్స్, ఫేస్‌బుక్ పోస్టింగ్‌లు, ఈమెయిల్స్, సినిమా చిత్ర నిర్మాణం, సంగీతం, హీరోయిన్లతో సంప్రదింపులు జరిగిన విధానాన్ని బయటపెట్టేందుకు పోలీసులు అతని ల్యాప్‌టాప్‌ను సీజ్‌చేశారు. వర్మపై ఐపీసీ 508, 509, ఐటీ యాక్టు 67, 67ఏ, జాతీయచిహ్నాలను అవమానించినందుకు మరో చట్టాన్ని జోడించారు. నేరం నిరూపితమైతే వర్మకు రెండేండ్ల నుంచి ఐదేండ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉన్నది. విచారణ అనంతరం వర్మ ఎవరితో మాట్లాడకుండా వెళ్లిపోయారు. ఈ సినిమాకు కీరవాణి సంగీతం అందించినట్టు వర్మ వెల్లడించడంతో ఆయనకు కూడా నోటీసులిచ్చి విచారించనున్నారు.

పోలీస్‌గా నటించాలని ఉందంటూ వర్మ ట్వీట్

సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసుల విచారణ ఎదుర్కొన్న అనంతరం దర్శకుడు రాంగోపాల్‌వర్మ తన ట్విట్టర్‌లో చేసిన పోస్టింగ్‌లు ఆసక్తి రేపుతున్నాయి. 'నేను పోలీసు అధికారి పాత్రలో నటించాలని నిజంగా భావిస్తున్నా.. నా కోరికను అందరు డైరెక్టర్లు మన్నించగలరు..' 'సీసీఎస్ పోలీసుల వృత్తి నైపుణ్యత, వారి ప్రేమ ఆదరాభిమానాలు నన్ను ముగ్ధుడిని చేశాయి..' అంటూ ట్వీట్‌చేశారు. కాగా 'స్క్రిప్ట్ సిద్ధంగా ఉంది. మీ సమయం కోసం చూస్తున్నామంటూ' దర్శకుడు పూరీ జగన్నాథ్ రీట్వీట్ చేశారు



పోలీసుల విచారణ అనంతరం బయటకు వస్తున్న దర్శకుడు రాంగోపాల్ వర్మ

Life is Beautiful
నమస్తే తెలంగాణ
జిందగీ పేజీ పై మీ అభిప్రాయాలు, సలహాలు తెలియజేయండి.
zindagi@ntdaily.news
www.ntzindagi.com
/nt.zindagi
హైదరాబాద్
ఆదివారం 18 ఫిబ్రవరి 2018
WWW. NTNEWS.COM



మనసుకు నచ్చింది చేయడంలో ఆనందం ఉంటుంది

షో సినిమాతో నటిగా విమర్శకుల ప్రశంసల్ని అందుకున్నారు మంజుల ఘట్టమనేని. నిర్మాతగా పలు విజయవంతమైన చిత్రాల్ని తెరకెక్కించారు. 'మనసుకు నచ్చింది' సినిమాతో దర్శకురాలిగా అరంగేట్రం చేసి ఆల్‌రౌండర్‌గా నిరూపించుకున్నారు. భిన్న విభాగాల్లో రాణించి తండ్రి కృష్ణకు తగ్గ తనయురాలనిపించుకుంటున్నారు మంజుల. నాన్నతో పాటు తమ్ముడు మహేష్ బాబు ఇచ్చిన ధైర్యం, ప్రోత్సాహమే ఎంచుకున్న ప్రతి రంగంలో రాణించేలా చేశాయని చెబుతున్నారామె. మనసుకు నచ్చిన పనిలోనే తాను ఆనందాన్ని వెతుక్కుంటానని చెప్పింది. కృష్ణ, మహేష్‌బాబులతో తనకున్న అనుబంధం, వ్యక్తిగత ఆసక్తులను గురించి 'జిందగీ'తో మంజుల పంచుకున్న ముచ్చట్లివి...

దర్శకురాలిగా మీ పేరు వెండితెరపై తొలిసారి చూసుకున్నప్పుడు ఏమనిపించింది?
చాలా ఎగ్జైటింగ్‌గా ఫీలయ్యాను. గత కొన్ని రోజులుగా నా సినిమా ప్రచార కార్యక్రమాలు ఇతర పనులతో బిజీగా ఉన్నాను. క్షణం కూడా తీరిక దొరుకలేదు. ఎప్పుడైనా ఖాళీ సమయం లభిస్తే సినిమా గురించిన ఆలోచనలే మనసు నిండా అలుముకునేవి. అయితే కథపై నమ్మకం ఉండడంతో ఏ రోజూ భయపడలేదు. కథా బలమున్న ఓ మంచి సినిమాను ప్రేక్షకులకు అందించాలనే బాధ్యతతో చేశాను.

నటన, నిర్మాణం, దర్శకత్వాల్లో మీ మనసుకు నచ్చినదేమిటి?
నటిగా గొప్ప పేరుప్రఖ్యాతుల్ని సంపాదించుకోవాలని నేను ఏనాడూ కోరుకోలేదు. చేసినవి కొన్ని సినిమాలే అయినా పర్వాలేదనిపించుకున్నాను. నిర్మాతగా నా అభిరుచులకు అనుగుణమైన కథాంశాలతో సినిమాలు చేశాను. విజయాల్ని అందుకున్నాను. కానీ అవేవీ నాకు సంతృప్తి ఇవ్వలేకపోయాయి. మనసుకు నచ్చిన పనిచేయడంలో ఆనందం ఇమిడి ఉంటుంది. సహజసిద్ధంగా ఓ కళలో ప్రావీణ్యం సంపాదించుకోవడం ఒకరకంగా వరంగానే చెప్పాలి. దర్శకత్వం పట్ల ముందు నుంచి నాలో ఉన్న మక్కువే ఈ సినిమా చేయించింది.


నటిగా షో సినిమా మీకు మంచి గుర్తింపును తెచ్చిపెట్టింది. కానీ ఆ సినిమా తర్వాత నటపై పెద్దగా దృష్టి సారించలేదు, కారణమేమిటి? అవకాశాలు రాలేదా?
అవకాశాలు చాలా వచ్చాయి. కానీ రెగ్యులర్ కమర్షియల్ సినిమాలు చేయడం నచ్చకనే వాటిని తిరస్కరించాను. వచ్చిన వాటిలో నుంచి నాకు నచ్చిన కథలతో 'కావ్యాస్ డైరీ'తో పాటు మరికొన్ని చిత్రాల్లో నటించాను. నాలోని సృజనాత్మకతను సంతృప్తి పరుచుకోవాలంటే దర్శకత్వమే సరైందనిపించింది. అందుకే ఆ తర్వాత నటన గురించి ఆలోచించలేదు.

సినిమా కోసం సొంతంగా కథ రాశానని చెప్పారు? సాహిత్యంపై మీకు పట్టుందా?
ఇంగ్లిష్ సాహిత్యాన్ని ఎక్కువగా ఇష్టపడుతాను. ముఖ్యంగా ఫిక్షన్స్, ఫిలాసఫీ బుక్స్ చదువుతుంటాను. నేను చదివిన పుస్తకాలు, జీవితంలో సంపాదించుకున్న అనుభవాలు, అనుభూతుల ద్వారా కథకురాలిగా, దర్శకురాలిగా ఓ ఎమోషన్‌ను శక్తివంతంగా ఎలా చెప్పవచ్చో అనేది తెలుసుకున్నాను. నా దృష్టిలో మైండ్‌తో పోలిస్తే మనసులో నుంచి పుట్టిన కథలకే జీవితకాలం ఎక్కువగా ఉంటుంది. నా హృదయంలోని భావాలకు రూపమిస్తూ మనసుకు నచ్చింది సినిమా చేశాను.

మీపై ఎక్కువగా ప్రభావాన్ని చూపించిన పుస్తకాలేవి?
కన్వర్జేషన్స్ విత్ గాడ్ నన్ను ఎక్కువగా ప్రభావితం చేసిన రచన. దీపక్ చోప్రా రచనల్ని ఇష్టపడుతాను.

సినిమాల పట్ల మీకున్న ఆసక్తి గురించి నాన్నగారికి ముందునుంచే తెలుసా? ఆయన మిమ్మల్ని ప్రోత్సహించేవారా?
మేం ఏ పని చేపట్టినా నాన్న మనస్ఫూర్తిగా ఎంకరేజ్ చేస్తుంటారు. ఆయనలో నాకు నచ్చింది అదే. నాన్న ఇచ్చే ప్రోత్సాహం, ఆయన చెప్పే మాటలు ఎంతో స్ఫూర్తినింపుతాయి. దర్శకురాలిగా సినిమా చేస్తున్నాననగానే ఆయన చాలా హ్యాపీగా ఫీలయ్యారు. ఆయన కళ్లల్లో ఆనందం కనిపించింది.

మీ సినిమాల గురించి ఆయనతో చర్చిస్తుంటారా?
మనసుకు నచ్చింది కథ ఆయనకు చెప్పలేదు. ఒకవేళ కథ చెబితే పూర్తిగా వివరించాలి. అలా కాకుండా అసంపూర్తిగా చెబితే సినిమా పట్ల ఆయనలో ఉన్న ఆసక్తి తగ్గిపోతుందనిపించింది. అందుకే నేరుగా తెరపై ఆయనకు నా సినిమా చూపించాను. నాన్నకు సినిమా చాలా నచ్చింది.



తెలుగు చిత్రసీమలోని అగ్రకథానాయకుల్లో మహేష్ ఒకరు. ఆయన జీవనశైలి ఎలా ఉంటుంది? కుటుంబసభ్యులతో ఎలా ఉంటారు?
నాన్నగారి లాగే తను చాలా సింపుల్‌గా ఉంటాడు. డౌన్ టూ ఎర్త్. స్టార్ అనే గర్వం అతడిలో కించిత్ కూడా కనిపించదు. తన పనేదో తాను చూసుకోవడం కాకుండా చుట్టూ ఉన్నవారు కూడా బాగా పనిచేయాలని కోరుకుంటాడు. ఆ లక్షణాలన్నీ నాన్ననుంచే తనకు అలవడ్డాయని అనుకుంటున్నాను.



నటుడిగా, దర్శకుడిగా, తండ్రిగా ఆయన ప్రభావం మీపై ఎంతుంది.
వృత్తిలో ఎంత నిమగ్నమైనా తండ్రిగా మాత్రం మాకు ఎలాంటి లోటు రానించేవారు కాదు. ఉద్యోగాలు చేసే సాధారణ తండ్రులతో పోలిస్తే కొంచెం ఎక్కువే మాకు టైమ్ కేటాయించారు. సినిమా షూటింగ్‌లకు వెళితే మమ్మల్ని వెంటతీసుకెళ్లేవారు. వేసవి సెలవులు వస్తే రెండు నెలలు ఊటీకి విహారయాత్రకు తీసుకెళ్లేవారు. నాన్నతో పాటు మహేష్‌బాబు, రమేష్ బాబు సినిమా షూటింగ్‌లతో బిజీగా ఉంటే మేం మాత్రం ఊటీలో సరదాగా షికార్లు చేసేవాళ్లం. ప్రతి రోజు ఫోన్ చేసి యోగక్షేమాలు కనుక్కుంటుండేవారు.

తన సినిమాల గురించి మీతో చెప్పేవారా?
మా చిన్నతనంలో నాన్న తన సినిమాల గురించి ఎప్పుడూ ప్రస్తావించేవారు కాదు. ఆ టాపిక్ రాకుండా జాగ్రత్తపడేవారు. సాధారణ తండ్రిమాదిరిగానే మాతో సరదాగా ఉండేవారు. నాది, నేను అనే మనసత్త్వంతో అస్సలు ఆలోచించరు. మన సినిమా, మన ఇల్లు అంటూ ప్రతిదీ చెబుతుండేవారు. సూపర్‌స్టార్ అనే అహం ఆయనలో అస్సలు కనిపించేదికాదు.

నాన్న నుంచి మీరు నేర్చుకున్నదేమిటి?
సింప్లిసిటీ, ఇతరుల్ని గౌరవించే విధానం.. ఆయన ద్వారానే నాకు అలవడ్డాయి. నాన్న మా కంటే చాలా సింపుల్. సినిమా అనేది మిగతా ఓ వృత్తిలాంటిదేనని, అందరూ సమానమేనని ఎప్పుడూ చెబుతుండేవారు.

నాన్నగారు చేసిన సినిమాల్లో మీకు బాగా నచ్చినవి?
కిరాయి కోటిగాడు నా ఆల్‌టైమ్ ఫేవరెట్ మూవీ. మాయదారి మల్లిగాడు సినిమా మళ్లీ మళ్లీ చూస్తుంటాను.

తమ్ముడిగా చిన్నతనం నుంచి మహేష్‌బాబుతో మీకు అనుబంధముంది. అతడి ఎదుగుదలలో మీరు గమనించిన మార్పులేమిటి?

గతంతో పోలిస్తే అతడిలో అల్లరి చేష్టలు చాలా తగ్గాయి. పిల్లలు పుట్టిన తర్వాత మారిపోయాడు. హి హిజ్ నెవర్ కిడ్ ఎనీమోర్.



తెలుగులో మహిళా దర్శకుల సంఖ్య చాలా తక్కువగా ఉంది. అందుకు కారణమేమిటనుకుంటున్నారు?
అదే నాకు అర్థం కావడం లేదు. మహిళా దర్శకులు మరింతగా చిత్రసీమలోకి రావాలి. చిన్నతనంలో మనకు అమ్మమ్మ, అమ్మ వీళ్లే ఎక్కువగా కథలు చెప్పేవారు. ఆడవాళ్లు చెప్పినంత అందంగా కథలను మరెవరూ చెప్పలేరు. ఫీలింగ్స్, ఎమోషన్స్‌కు దగ్గరగా ఉంటారు. అలాంటిది వారే దర్శకులైతే చక్కటి ఇతివృత్తాలతో సినిమాలు రూపుదిద్దుకుంటాయన్నది నా నమ్మకం. కానీ దురదృష్టమేమిటంటే తెలుగులో మహిళా దర్శకుల సంఖ్య పెద్దగా లేకపోవడమే. ప్రస్తుతం పరిస్థితులు మారుతున్నాయి. అన్ని రంగాల్లో రాణిస్తున్నట్లుగానే సినిమాల్లో తమ టాలెంట్‌ను చాటుకుంటున్నారు.

చిత్రపరిశ్రమలో మహిళల పట్ల వివక్ష ఉందనే ప్రచారాలు చాలా ఉన్నాయి?
వివక్ష సినీ పరిశ్రమలో లేదు. ప్రతిభే ఇక్కడ అందరికీ కొలమానం ప్రతిభ ఉంటే ఆడ, మగ అనే తేడాలు లేకుండా ఎవరైనా రాణించవచ్చు.

నరేష్ నెల్కి

కోయ తెగ నుంచి..



కోయ తెగలో ఆడపిల్లలను చదివించడమే ఎక్కువ. అలాంటిది ఆ అమ్మాయి ఎంఏ జర్నలిజం చేసి.. తన తెగలో మొదటి జర్నలిస్టుగా గుర్తింపుపొందింది.

ఒడిశాలోని కోయ తెగకు చెందిన జయంతికి పది మంది తోబుట్టువులు. అంతమందిని చదివించలేని జయంతి తండ్రి నలుగురిని మాత్రమే చదివించాడు. ఆ పదిమందిలో జయంతి తొమ్మిదవ సంతానం. సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ ఒడిశాకు తన స్వగ్రామానికి దాదాపు 150 కిలోమీటర్ల దూరం. ఈ క్రమంలో హాస్టల్ ఫీజు చెల్లించలేక కొన్నాళ్లు ఇంటి నుంచి యూనివర్సిటీకి అప్‌అండ్‌డౌన్ చేసింది. ఆ తర్వాత ఒడిశాలోని తన బంధువు ఇంట్లో ఉంటూ చదువు పూర్తి చేసింది. కోర్సు అయిపోయిన వెంటనే ఫిల్మ్‌మేకర్ బిరేన్ దాస్ సూచనల మేరకు కలింగ టీవీలో రిపోర్టర్‌గా జాయిన్ అయింది. అదికూడా దండకారణ్యం పరిధిలోని నక్సల్స్ ప్రాబల్యమున్న మల్కాన్‌గిరిలో. ఆ విధంగా తన విధులను విజయవంతంగా నిర్వర్తిస్తూ మీడియాలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నది జయంతి. జర్నలిస్ట్‌గా కొనసాగుతూనే ఓ ఎన్జీఓ ద్వారా పేద విద్యార్థులకు చదువు చెప్పిస్తున్నది జయంతి. ఇలా తన తెగలోని ఆడపిల్లలకు ఆదర్శంగా నిలుస్తున్నది జయంతి.



కలకాలం అందంగా ఉండాలా?

ఇరువైలో ఉండే అందమైన చర్మమే కలకాలం ఉండాని చాలామంది కోరుకుంటారు. ఆ దిశగా ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. మీరు నిత్య యవ్వనంగా ఉండేందుకు ఈ చిట్కాలు ఓసారి ప్రయత్నించండి.

- మీరు పడుకునేటప్పుడు కచ్చితంగా మేకప్ తీసేయ్యాలి.
- మీకు ఏజింగ్ లక్షణాలను తగ్గించడంలో విటమిన్ ఎ చక్కగా పనిచేస్తుంది. విటమిన్ ఎ ఉండే ఆహార పదార్థాలు తీసుకుంటే మరింత అందంగా కనిపించవచ్చు.
- మీ చర్మానికి సబ్బు, నూనె ఏది నప్పుతుందో తెలుసుకొని వాడాలి. దానితోనే రోజూ ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి.
- గాఢత తక్కువగా ఉన్న ఎక్స్ ఫోలియంట్ వాడాలి. ఎందుకంటే శరీరంలో ప్రతిరోజూ కణాలు చనిపోతూ ఉంటాయి. ఆ మృత కణాలను తొలగిస్తే చర్మం కాంతివంతంగా ఉంటుంది. ఇందుకు గ్లైకోలిక్ యాసిడ్ పిల్స్ అనువైనవి.
- ముఖాన్ని కడిగిన వెంటనే, మాయిశ్చరైజర్ చేసుకొనే ముందు సీరం రాసుకోవాలి. ఇది చర్మ సంరక్షణకు ఉపయోగపడుంది.
- క్రమం తప్పకుండా ఫేషియల్స్ చేసుకోవడం మంచిది. వయసు మళ్లిన తర్వాత ఇలా ఫేషియల్ చేయించుకుంటే అందంగా కనిపిస్తారు.
- ఉదయం, రాత్రి కంటికి సంబంధించిన క్రీం రాసుకుంటే మంచిది.


బడికి ముందు ఆడనివ్వండీ!

పిల్లలూ.. ఏంటా ఆటలు? ఎప్పుడు చూసినా ఆటలోనే ఉంటారా? అంటూ చిన్నపిల్లల వెంట పడని తల్లిదండ్రులు చాలా తక్కువే అని చెప్పాలి. ఎక్కడికెళ్లినా.. ఏం చేసినా పిల్లల చేతలు.. ఆటలపైనే దృష్టి పెట్టి మరీ వాళ్లను పరిశీలిస్తుంటారు. జాగ్రత్తలు ఓకేగానీ.. ఆటల విషయంలో పిల్లలను ఆపకండి అని సూచిస్తున్నారు నిపుణులు.



బడీడు పిల్లలైతేనేమో స్కూల్‌కు పంపి ప్రశాంతంగా ఉండొచ్చు. పెద్దపిల్లలు అయితే హోంవర్క్ అనీ.. ప్రాజెక్ట్ అనీ కొంతసేపు కూర్చోబెట్టొచ్చు. కానీ ప్రీ స్కూల్ పిల్లలను ఆటల నుంచి నియంత్రించడం అంత సులభం కాదు. మనం ఆడిస్తే ఆడుకోరు.. వాళ్లంతట వాళ్లు ఆడుకుంటేనేమో అల్లరి చేష్టలతో సతాయిస్తుంటారు. కానీ ప్రీస్కూల్ పిల్లలు భౌతిక ఆటల్లో పాల్గొంటేనే మంచిది అని సూచిస్తున్నారు నిపుణులు. మాస్ జనరల్ హాస్పిటల్స్ ఫర్ చిల్డ్రన్ నిపుణులు తాజాగా పిల్లల ప్రీ స్కూలింగ్ ఆటలపై 'బిల్డ్ అవర్ సక్సెస్' పేరిట అధ్యయనం చేశారు. పిల్లల యాక్టివిటీ ప్రోగ్రామ్స్ వల్ల జరిగే శారీరక.. మానసిక మార్పులను పరిశీలించారు. పిల్లలకిచ్చే ఆహారం.. వాళ్లు ఆడుతున్న ఆటల ప్రభావం వంటి అంశాలను ప్రస్తావించారు. 3000 మంది పిల్లలపై సెషన్లుగా జరిపిన ఈ అధ్యయనంలో బీఎంఐ.. బరువు.. ఆలోచనలు వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇవన్నీ పరిశీలించిన తర్వాత ప్రీ స్కూల్ పిల్లలను ఫిజికల్ యాక్టివిటీస్ పట్ల ప్రోత్సహించాలి కానీ నియంత్రించే ప్రయత్నాలు చేయొద్దని సూచిస్తున్నారు.

ఉత్తరంలో సాహిత్యం..!!



వీళ్లిద్దరికీ సాహిత్యంపై మక్కువ. ఇద్దరిదీ సాహిత్య నేపథ్యమే. అంత ఇష్టమున్న వీళ్లు వందల ఏళ్లనాటి మన దేశ సాహిత్యాన్ని.. అందరికీ తెలియజేయాలని ఏం చేశారో తెలుసా?

ఒనైజా, ప్రాచీ ఝా ఇద్దరూ సాహిత్య ప్రియులు. వీరిద్దరి ఆలోచనలూ ఒక్కటే నాటి సాహిత్యాన్ని నేటి సమాజానికి అందిచాలని. అందుకు ఏకంగా పాత పద్ధతి అయిన పోస్టుకార్డును ఎంచుకున్నారు. స్మార్ట్‌ఫోన్లలో ప్రపంచాన్నే చూస్తున్న ఈ సాంకేతిక కాలంలో నాటి సాహిత్యాన్ని, మధుర స్మృతులను గుర్తుకు తెస్తున్నారు. మన దేశానికి చెందిన పాత గ్రంథాలను వెలికి తీసి.. అందులోని సాహిత్యం, లిపి, చరిత్రను పోస్టుకార్డులపై అచ్చు వేయించి, ప్రచారం నిర్వహిస్తున్నారు. దాదాపు 200 ఏళ్లనాటి సాహిత్యాన్ని, ఎవ్వరూ వెలుగులోకి తీసుకురాని ఆ పాత విషయాలను ఉత్తరాల ద్వారా నేటి సమాజానికి అందిస్తున్నారు. ఇది తమకు ఎంతో ప్రత్యేకమైన ప్రాజెక్టు అని, ఇష్టపూర్వకంగా ఈ పనిచేస్తున్నామని చెబుతున్నారు ఈ సాహిత్య ప్రియులు. సాహిత్యమేకాకుండా రామాయణంలోని 300 విభిన్న విభాగాలు, కశ్మీర్, కళలు, హిమాలయాలు, నాగ్‌రాయ్‌లోని ప్రాచీన జానపద కథలు, ఇప్పటివరకు ఎవ్వరూ తీయని ఫొటోలు, దేశవ్యాప్తంగా నాడు ప్రాచుర్యంలో ఉన్న భక్తి పద్యాలు వెలుగులోకి తెచ్చారు. సాహిత్యాన్ని నేటి తరానికి అందించాలనే వీరి కృషిని పలువురు అభినందిస్తున్నారు.



హాబీ లాబీ చాలెంజ్!

సోషల్‌మీడియా వేదికగా రోజుకో ట్రెండ్ మారుతున్నది. కొత్త కొత్త స్టయిల్స్ వస్తున్నాయి. అంశాల ప్రాధాన్యతను బట్టి సమాజ మార్పు కోసం కొన్ని చాలెంజ్‌లు పుట్టుకొస్తున్నాయి. కొన్ని సమాజంపై మార్పు తీసుకొస్తే.. కొన్ని టైమ్‌పాస్ చాలెంజ్‌లుగా మిగిలిపోతున్నాయి. అలా వచ్చిందే హాబీ లాబీ చాలెంజ్!

ఇటీవల 'మీటూ' చాలెంజ్.. తాజాగా ప్యాడ్‌మాన్ చాలెంజ్ వచ్చి సమాజంలో ఎంత మార్పు తీసుకొచ్చాయో తెలుసుకదా! హాబీ లాబీ చాలెంజ్ అలాంటిది కాకపోయినా దాన్ని నెటిజనులు పిచ్చిగా ఫాలో అవుతున్నారు. ఇది సమాజహితం కోసం వచ్చిన చాలెంజ్ అయితే అసలు కాదు. టైమ్‌పాస్ కోసం చేస్తున్నా చాలెంజ్‌గా నెటిజన్లు చెప్పుకొంటున్నారు. హాబీ లాబీలో భాగంగా.. ఒక అందమైన ఫొటోకు పువ్వుల లొకేషన్లు జోడించి అందంగా తీర్చిదిద్ది దాన్ని సోషల్‌మీడియాలో పోస్ట్ చేస్తారు. తొలుత దీనిని కెల్సీ మగ్గార్ట్ అనే డిజైనర్ తన ఫొటోలను డిజైన్ చేశారు. అందంగా పువ్వులు ఒదిగిన లొకేషన్‌లో ఫొటో దిగినట్లు డిజైన్ చేయించింది. దాన్ని పోస్ట్ చేసి ఇంకొంతమందికి సవాలు విసిరారు. వాస్తవానికి ఇది క్రాఫ్ట్స్ అండ్ ఆర్ట్స్ ప్రయోజనం కోసం ప్రారంభించింది. కానీ దాన్ని ఫాలో అవుతున్నవారు కేవలం బ్యూటీ కోణంలోనే ఆలోచిస్తుండడంతో ఇది కాస్తా బ్యూటీ చాలెంజ్ అయింది. ఏదేమైనా మంచి ప్రయోజనం కోసమే ఇది ఉపయోగపడుతుండొచ్చని కెల్సీ మగ్గార్ట్ అంటున్నారు. మీరూ ఇలా అందంగా ముస్తాబై పూల మధ్యలో ఫొటో దిగి సోషల్‌మీడియాలో పోస్ట్ చేసుకోండి.. మీ అందాన్ని చాటుకోండి అంటూ సవాల్ విసురుతున్నారు!

నమస్తే తెలంగాణ

సింగిడి

[హైదరాబాద్]

ఆదివారం 18 ఫిబ్రవరి 2018

మీకు నచ్చిన పాటలు కూడా పంపొచ్చు. ప్రచురిస్తాం.

ఈమెయిల్ : zindagi.nt@gmail.com

మా అడ్రస్ : నమస్తే తెలంగాణ ప్రధాన కార్యాలయం, # 8-2-603/1/7,8,9 కృష్ణాపురం, రోడ్‌నం.10, బంజారాహిల్స్, హైదరాబాద్ - 500034




నాకిష్టమైన పాటలు..

అనగనగా ఒక ఊరు	- హలో
ఏం సందేహం లేదు	- ఊహలు గుసగుసలాడే
ఎవరే	- ప్రేమమ్
ఇంతలో ఎన్నెన్ని వింతలో	- కార్తికేయ
చూసి చూడంగానే	- ఛలో
ట్రెండు మారినా	- ఉన్నది ఒకటే జిందగీ
ఉన్నట్టుండి గుండె	- నిన్ను కోరి
నిప్పులాంటి నిరుద్యోగి	- రఘువరన్ బీటెక్
రావణ	- జై లవ కుశ
నువ్విక రావని	- ఇది నా ప్రేమ కథ

యు. రాఘవేందర్, చేవెళ్ల, రంగారెడ్డి

ప్యాడ్‌మ్యాన్‌పై కలెక్షన్ల వర్షం



కొన్ని సినిమాలు ఊహించకుండా వచ్చి హిట్టు కొట్టి వెళ్లిపోతాయి. కొన్ని సినిమా తుఫానుల వచ్చి తనదైన ముద్రవేసి ఎప్పటికీ నిలిచే ఉంటాయి. అలాంటి సినిమా ప్యాడ్‌మ్యాన్.

బాల్కి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఒక ప్రయోగమనే చెప్పాలి. ఒక సామాజిక అంశాన్ని తీసుకొని సినిమాగా రూపొందించడం అంటే కథను ఒప్పుకొనే హీరోకి ధైర్యం ఉండాలి. ఓటమిని ఎదుర్కొనే శక్తి ఉండాలి. అవన్నీ అక్షయ్‌కుమార్ వందకు వందపాళ్లున్నాయి. చాలామంది ప్యాడ్‌మ్యాన్ సినిమా ఆడుతుందో లేదో అనుకున్నారు. అంచనాలను తలకిందులు చేసి అక్షయ్ విజయం సాధించాడు. తన మార్క్ నటనతో థియేటర్లలో ప్రేక్షకులను సీట్లపై కూర్చోబెట్టి లిటరల్లీ క్లాస్ పీకాడు. ఐదు రోజుల్లో యాభై కోట్ల బెంచ్ మార్క్‌ను అందుకున్నాడు. ఒక సామాజిక అంశాన్ని ఎత్తిచూపుతూ కుటుంబ కథా చిత్రంగా తెరకెక్కిన ప్యాడ్‌మ్యాన్ విమర్శకుల ప్రశంసలు కూడా అందుకున్నాడు. అరుణాచలం మురుగనాథమ్ జీవిత చరిత్ర ఆధారంగా తీసిన చిత్రంలో అన్ని అంశాలనూ టచ్ చేశారు. ఐదు కోట్లతో నిర్మించిన ఈ సినిమా ఇప్పటి వరకు సుమారు 70 కోట్ల వసూళ్లు చేసింది. మరికొన్ని రోజుల్లో వందకోట్లు మార్క్‌ను టచ్ చేసిన ఆశ్చర్యపోనక్కర్లేదు.

ఎన్నిసార్లు 'టచ్' చేస్తున్నారు?



మీది స్మార్ట్‌ఫోనా? రోజుకు ఎన్నిసార్లు టచ్ చేస్తున్నారా? మీ దగ్గర సరైన సమాధానం ఉండకపోవచ్చు. కానీ మీరు మీ స్మార్ట్‌ఫోన్‌ని రోజుకు ఎన్నిసార్లు 'టచ్' చేస్తున్నారు?

ప్రపంచజనాభాలో 30 శాతం మంది స్మార్ట్ ఫోన్ వాడుతున్నారు. ఈ లెక్కన 760 కోట్ల ప్రపంచ జనాభాలో 228 కోట్ల మంది చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉన్నట్టే కదా! లేచింది మొదలు విజ్ఞానం కోసం, వినోదం కోసం, సమాచారం కోసం కారణం ఏదైనా, సమస్య ఇంకేదైనా పరిష్కారం మాత్రం స్మార్ట్‌ఫోన్. అలాంటి స్మార్ట్‌ఫోన్‌ను వినియోగదారుడు రోజుకు ఎన్నిసార్లు టచ్ చేస్తాడు? ఇదేదో ఇంట్రెస్టింగ్ క్వశ్చన్. మరి దీనికి సమాధానం ఎక్కడి నుంచి రావాలి. ఎవరు లెక్కపెట్టుకుంటారు. ఎంతమందికి గుర్తుంటుంది? స్మార్ట్‌ఫోన్‌ను రోజుకు 2617సార్లు టచ్ చేస్తారట! అశ్చర్యంగా అనిపిస్తున్నా.. ఇది నిజం. అంతే కాదు రోజుకు సుమారు ఐదు గంటలు ఫోన్‌తోనే గడుపుతున్నారట! చైనా.. 70 కోట్లు, ఇండియా.. 30 కోట్లు, అమెరికా..20 కోట్ల స్మార్ట్‌ఫోన్లను వాడుతున్న దేశాలుగా ఈ మూడు టాప్‌లో ఉన్నాయి. స్మార్ట్‌ఫోన్‌లలో ముఖ్యంగా బ్రౌజింగ్ 28శాతం, ఫేస్‌బుక్ 13శాతం, వాట్సప్ 10 శాతంగా వాడుతున్నారు.



ఈ ప్రపంచంలో ఏదీ శాశ్వతం కాదు. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలి, సంపాదన ఉన్నప్పుడే నాలుగు రాళ్లు వెనకేసుకోవాలి. మనీమ్యాటర్స్‌లో ఇంకో పాఠం కూడా ఉంటుంది, సెకండ్ సోర్స్. అదే ఆదాయం విషయంలో.. సెకండ్ సోర్స్. ఉద్యోగం ఒక్కటే కాదు.. రెండో ఆదాయం కూడా ఉంటేనే జీవితం సింగిడీ అవుతుంది. ఇవే పాఠాల్ని పాటిస్తున్నారు. కొందరు స్టార్లు. వారు నిర్వహిస్తున్న హోటళ్లే ఇందుకు సాక్ష్యం. ఇవి స్టార్ హోటళ్లు. అంటే నక్షత్ర హోటళ్లు కాదు. స్టార్లు నిర్వహిస్తున్న హోటళ్లు.

స్టార్ హోటళ్లు

ఆహా ఏమిరుచి.. తినరా మైమరిచి...రోజు తిన్నా మరి.. మోజే తీరనివి సినిమా వారి వంటకాలేనంటున్నారు భోజనప్రియులు. తమ ప్రతిభతో వెండితెరపై అభిమానుల్ని అలరిస్తున్న సినిమా తారలు రెస్టారెంట్ వ్యాపారాల్లో తమదైన ముద్రను చాటుకుంటున్నారు. సినిమాలతోనే కాదు తమ వంటకాలతో అభిమానుల్ని మైమరపిస్తున్నారు. నాగార్జున, నితిన్‌తో పాటు తెలుగు చిత్రసీమలోని పలువురు నటీనటులు, దర్శకనిర్మాతలు తమ అభిరుచులకు అనుగుణంగా ఫుడ్‌బిజినెస్‌లో అడుగుపెట్టి భోజన ప్రియులకు పసందైన రుచులను అందిస్తున్నారు. అచ్చ తెలుగు సంప్రదాయ వంటకాలతో పాటు దేశవిదేశీ రుచులకు సినీ ప్రముఖుల హోటల్స్ వేదికగా నిలుస్తున్నాయి. సినిమాలతో పాటు మూడు డిష్‌లు.. ఆరు డ్రింకులుగా విజయవంతంగా హోటల్ వ్యాపారాలు నిర్వహిస్తున్నారు.







నితిన్ టిగ్రిల్..

తెలుగు చిత్రసీమలో నితిన్ పంథా విభిన్నం. సినిమాలు, షూటింగ్‌లు తప్ప ఇతర ప్రచార కార్యక్రమాలు, వేడుకల్లో ఆయన పెద్దగా కనిపించరు. ఇంటి భోజనానికే తాను ఎక్కువగా ప్రాముఖ్యతనిస్తానని పలు సినిమా ప్రమోషన్స్‌లో చెప్పిన ఆయన ఈ మధ్యే ఫుడ్ బిజినెస్‌లోకి ప్రవేశించారు. స్నేహితురాలు, స్టైలిస్ట్ నీరజ కోనతో కలిసి టి గ్రిల్ పేరుతో ఓ రెస్టారెంట్‌ను స్థాపించారు. ఈ రెస్టారెంట్‌ను కథానాయిక సమంత ప్రారంభించింది. హైదరాబాదీ సంప్రదాయ వంటకాలతో పాటు తెలంగాణ రుచులకు ఈ రెస్టారెంట్ వేదికగా నిలుస్తూ భోజన ప్రియులను ఆకట్టుకుంటున్నది.



జయాపజయాలతో సంబంధంలేకుండా తెలుగు, తమిళ భాషల్లో మంచి గుర్తింపును సొంతం చేసుకున్న సందీప్‌కిషన్ హోటల్ వ్యాపారంలో రాణిస్తున్నారు. సినిమాల పట్ల తనకున్న ప్రేమ, అభిమానానికి అనుగుణంగా తన రెస్టారెంట్స్‌కు మాయాబజార్ సినిమాలోని 'వివాహభోజనంబు వింతైనా వంటకంబు' పాటలోని తొలి చరణాన్ని తన హోటల్‌కు పేరుగా పెట్టుకున్నాడు. జూబ్లీహిల్స్‌లో మొదటి బ్రాంచ్ సక్సెస్ కావడంతో ఇటీవలే సికింద్రాబాద్ ప్రాంతంలో మరో వివాహభోజనంటు బ్రాంచ్‌ను ప్రారంభించారు సందీప్‌కిషన్.



మంచులక్ష్మి


మోహన్‌బాబు తనయ, నటి మంచు లక్ష్మి సైతం ఫుడ్ బిజినెస్‌లో తనదైన ముద్రను చాటుకుంటున్నారు. నేను సైతం, మహారాణి వంటి కార్యక్రమాలకు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తూ ఇద్దరు పిల్లల్ని చూసుకుంటూ జూనియర్ కుప్పన్న పేరుతో హోటల్స్‌ను మొదలుపెట్టారు. టీవీ షోస్, ఇతర వ్యాపారాలు చేస్తూనే జూనియర్ కుప్పన్న హోటల్ శాఖలను విస్తరించే పనిలో ఉన్నారు.





నాగార్జున

తెలుగులో చిత్రసీమలో నటుడు, నిర్మాతగానే కాకుండా వ్యాపారవేత్తగా నాగార్జున ప్రత్యేకతను చాటుకుంటున్నారు. సినిమాలతో సమాంతరంగా పలు వ్యాపారాల్ని నిర్వహిస్తున్న ఆయన ఐదారేళ్ల క్రితమే ఫుడ్ బిజినెస్‌లో అడుగుపెట్టారు. ఎన్ గ్రిల్, ఎన్ ఏషియన్ పేరుతో హైదరాబాద్‌లో రెండు రెస్టారెంట్స్‌ను నెలకొల్పారు. ఇవి విజయవంతం కావడంతో ఎన్ డిస్టిక్ పేరుతో ఈ మధ్యే మరో కొత్త రెస్టారెంట్‌ను ప్రారంభించారు. సినిమాల్లో మాదిరిగానే కొత్త కొత్త వంటకాలతో భోజన ప్రియులను ఆకట్టుకుంటున్నారు.





సురేందర్ రెడ్డి

సురేందర్‌రెడ్డి సినిమా అంటేనే షడ్రసోపేతమైన విందు భోజనంలా ఉంటుంది. స్టైలిష్, యాక్షన్, వినోదం, మాస్ అన్ని హంగులు ఉంటాయి. ఒక్క సినిమాల్లో మాత్రమే కాకుండా పంచభక్షపరమాన్నాలతో కూడిన పసందైన విందును భోజన ప్రియులకు అందించాలనే సంకల్పంతో ఉలవచారు పేరుతో ఇటీవల ఓ హోటల్‌ను ప్రారంభించారు సురేందర్‌రెడ్డి. జూబ్లీహిల్స్‌లో ఉన్న ఉలవచారు హోటల్ ఫ్రాంఛైజీ తీసుకుని కొండాపూర్‌లో నూతన రెస్టారెంట్ పెట్టారు. ఒకవైపు సినిమాలతో బిజీగా ఉంటూనే ఓ ఫుడ్ బిజినెస్‌పై దృష్టిసారిస్తున్నారు.



సందీప్‌కిషన్

టాలీవుడ్‌లో అగ్ర కథానాయకుల్లో ఒకరిగా చెలామణి అవుతున్న అల్లు అర్జున్ 800 జూబ్లీ పేరుతో ఓ పబ్‌ను మొదలుపెట్టారు. అలాగే శర్వానంద్ కూడా బీంజ్ ది అర్బన్ విలేజ్ పేరుతో ఓ కాఫీహౌజ్‌ను నిర్వహిస్తున్నారు. కథానాయికగా తెలుగు, కన్నడ భాషల్లో సినిమాలు చేస్తూనే మరోవైపు వ్యాపారరంగంపై కొనసాగుతున్న ప్రణీత బెంగళూరు, హైదరాబాద్‌లలో రెస్టారెంట్స్‌ను నెలకొల్పింది. బూట్‌లెగ్గర్ పేరుతో మొదలుపెట్టిన ఈ రెస్టారెంట్స్ ప్రణీతకు మంచి లాభాలనే తెచ్చి పెడుతున్నాయి. సై, అనుకోకుండా ఒకరోజు సినిమాలతో మంచి నటుడిగా పేరును తెచ్చుకున్న శశాంక్ మాయాబజార్ పేరుతో ఓ హోటల్‌ను నిర్వహిస్తున్నారు. దర్శకుడు కూచిపూడి వెంకట్ సైతం సెవన్ బిర్యానీస్ పేరుతో ఓ రెస్టారెంట్‌ను నెలకొల్పారు. సీనియర్ దర్శకుడు వంశీ క్రీపాయింట్‌ను చాలా రోజుల పాటు నడిపించారు. ఫుడ్ బిజినెస్ లాభాసాటిగా ఉండటంతో పలువురు నటీనటులు, సాంకేతిక నిపుణులు సొంతంగా రెస్టారెంట్స్‌ను నెలకొల్పేందుకు ఆసక్తిని చూపుతున్నారు.

సినిమా డెస్క్

క్లాసిక్ మూవీ

విశ్వాసాలకు ఆవలివైపు..

"మతమంటే మనసుకి కలిగే గొప్ప సందేహాలు తీర్చాలి, మన జీవనానికి నమ్మకానికి సమన్వయం కుదిరించాలి. లోకంలో కొత్త సమస్యలు బయలుదేరితే వాటిని అర్థం చెయ్యాలి. నూతనోత్సాహం ఇవ్వాలి జీవించడానికి. అంతేగాని ఏదో నేను చెబుతున్నాను నమ్ము. నమ్మితే మోక్షం.. ముక్తి అనీ, స్వర్గమనీ, ఆధ్యాత్మికమనీ ఏదో ప్రపంచాలున్నాయనీ నమ్మి ఈ ప్రపంచపు సౌందర్యాలకూ.. ఆనందాలకూ కళ్లు మూసుకొనే మూర్ఖులు తమ సొంత సౌఖ్యాన్ని ధ్వంసం చేసుకొనే అవివేకులూ చివరికి మరణం తర్వాత అవేమీ లేకపోతే ఏమవుతారో!! ఆధ్యాత్మిక ప్రపంచమనేదే ఉంటే, అది భౌతిక ప్రపంచానికి విరోధమైనది కాదు"


–చలం

దేవుడు అనేవాడుంటే మనుషుల మధ్య ప్రేమను ఒప్పుకోక కేవలం తననే ప్రేమించాలని అనుకొంటాడా? దేవుడిని చేరాలంటే దేవుడికి అంకితమవ్వాల్సిందేనా? సాధారణ జీవితం గడుపుతూ దేవుడికి చేరువకాలేమా? బ్రహ్మచర్యం/సన్యాసంతోనే దైవకృప దొరుకుతుందా? – ఇది ఒక విభిన్నమైన ప్రేమకథ. మతమూ.. విశ్వాసమూ.. అతీతశక్తులు.. అపోహలని చర్చించే కథ.

ఊరికి దూరంగా ఒకగుట్ట మీద మతాశ్రమం. అక్కడ ఓ పదిమంది సన్యాసులు, ఒక ఫాదర్, ఇహలోకంలోని ప్రతిపనీ ఒక పాపంగా, దేవుడి ప్రేమకి పాత్రుల వడమే జీవితంగా బతుకుతుంటారు. వైకితా ఒక అనాథ. ఎక్కడా ఉండడానికి దిక్కులేక సన్యాసినిగా మారుతుంది. అక్కడి పాఠాలు ఒంటబట్టి 'దేవుడి ప్రేమ'ని మించినది లేదు అనే దిశగా మనసు మార్చుకొని ఉంటుంది. అనాథాశ్రమంలో తన బాల్యస్నేహితురాలు.. యుక్తవయసులో ప్రేమికురాలైన అలీనా, జర్మనీలో బతుకుతూ వైకితా ప్రేమలేకుండా ఉండలేక ఆశ్రమానికి తిరిగి రావడంతో కథ మొదలవుతుంది.

'మన ఇక్కడ ఒక కుటుంబంలా నివసిస్తున్నాం కానీ అలీనాకి ఎవ్వరూ లేరు. ఒంటరిగా పిచ్చిదవుతున్నది. కొంతకాలం అలీనాతో జర్మనీ వెళ్లొస్తా' అని ఫాదర్‌ని అడుగుతుంది వైకితా. 'దైవానికి అంకితమైనవాళ్లు దైవంతోనే ఉండాలి తప్ప మామూలు జీవితంలోకి ఎప్పుడంటే అప్పుడు వెళ్లిరావడానికి వీల్లేదు. ఒకసారి వెళ్లాక మళ్లీ అదే మనిషిగా తిరిగి రాలేవు' అనేసరికి వైకిత ఆశలు అడుగంటిపోతాయి.

'పశ్చిమ దేశాల్లో దైవంమీద విశ్వాసం పోయింది. పవిత్రత అనేది లేదు. పురుషులని పురుషులూ, స్త్రీలను స్త్రీలూ వివాహం చేసుకోవడం సర్వసాధారణం అయిపోయింది. మత్తు పదార్థాలకు బానిసలయ్యారు. దైవసన్నిధానాలు కూడా ఇదివరకులా లేవు. కారణంతో కూడిన ఏదైనా ఒప్పుకోదగినదే కాని ప్రజలు తమ ఇష్టం వచ్చినట్టు చేస్తున్నారు. డబ్బు విలాసాలకు మరిగారు. పిల్లల్ని కంటున్నారు. వాళ్లు కుటుంబం, తల్లిదండ్రులు లేకుండా పెరుగుతున్నారు. సమాజంలో వైపరీత్యాలు ఎందుకు జరుగుతున్నాయని మళ్లీ ఇతర కారణాలని వెతుకుతున్నారు. పిల్లలకి మంచిచెడు చెప్పేవాళ్లు కరువయ్యారంటూ భోజనం చేస్తూ ఫాదర్ చెప్పిన మాటలు ఆ ప్రేమికురాళ్ళకు సూటిగా తగిలాయి.



వైకితా వైఖరి చూసి అలీనాకు దిక్కు తోచదు. తనని ప్రేమించిన మనిషి మారిపోయింది. తనతో రాదు. తనతో ఇంతకు ముందులా ఉండదు. తనని ప్రేమించదు. దానికి కారణం ఆ చర్చ్. ఆ ఫాదర్. ఆ పురాతన సంప్రదాయం. అసలీ పద్ధతులూ అవీ అన్ని వింతగా తోస్తుంది అలీనాకి. దేవుడు వీళ్లకే సొంతమా.. మామూలుగా నివసించే వాళ్లకి దేవుడు లేడా? లోకంలో మనుషులు బతుకుతున్న పద్ధతి పాపకార్యమా?? అలీనా ఆత్మహత్య చేసుకుందామని బావి మీదకి ఎక్కుతుంది. దిగి రమ్మంటారు. వచ్చి వైకితాను కావలించుకుంటుంది. ప్రేమకోసం తపించే మనిషికి ప్రేమ దొరక్కపోతే ఏమవుతుంది? ఆలోచనలతో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంటే, తద్వారా మానసిక విచలత్వం కలుగకుండా ఉంటుందా? తన ప్రేయసిని దూరం చేసిన మనుషులను చూస్తే కోపం కట్టలు తెగదా?

అలీనాతో వెళ్లలేని వైకితా.. వైకితాని వదల్లేక ఆ సన్యాసమార్గం ఒంటికి పడక ఆరోగ్యం దెబ్బతిన్న అలీనా.. అంధ విశ్వాసాలతో జనాలను మూఢత్వంలోకి నడిపించే ఫాదర్.. అతణ్ని అనుసరిస్తున్న మిగితా సన్యాసినులు.. వీళ్లందరి మధ్యా నాటకీయమైన సన్నివేశాలు నడుస్తాయి. అలీనా మాటలకు, చేసే చేష్టలను చూసి ఆమెకు దెయ్యం పట్టిందని భావిస్తారు. దాన్ని వదిలించాలనే ప్రయత్నంలో చివరికి ఏం జరిగిందనేది సినిమా చూసి తెలుసుకోవాల్సిందే.

నిధానంగా నడిచే ఈ సినిమా మెల్లిగా మనల్ని అల్లుకుపోతుంది. చక్కని సంభాషణలు ఆలోచనలకి తెర తీస్తాయి. అలీనాగా క్రిస్టినా ఫ్లూచర్, వైకితాగా కోస్మినా స్ట్రాటన్ అద్భుతమైన నటనని కనబరిచారు కేన్స్‌లో కోస్మినాకు ఉత్తమ నటి అవార్డు కూడా వచ్చింది.

సమాజంలోని నైతిక అసంబద్ధత మీద కథని ఎంచుకుని దర్శకుడు సినిమాగా మలిచిన తీరు అసాధారణం. సినిమా అనేది కేవలం వినోదం అనుకునే మనం, ఏమూలనో సామాజిక స్పృహ ఉన్నా దాన్ని కోమాలోకి నెట్టేసే మనం.. ఒకటికాదు, ఒకటికి రెండుసార్లు ఈ సినిమా చూడాలి. అప్పుడుగాని సినిమాలోని గొప్పదనం అర్థం కాదు.

చక్రధర్‌రావు భైరంపల్లి, సెల్: 9848519435

సుడోకు

డైలీ సుడోకు 130 సమాధానం

9	2	6	7	8	3	5	4	1
7	4	3	2	1	5	9	8	6
8	1	5	6	9	4	3	2	7
5	9	1	3	4	6	2	7	8
2	6	7	8	5	9	4	1	3
3	8	4	1	7	2	6	9	5
1	3	2	9	6	8	7	5	4
6	5	8	4	2	7	1	3	9
4	7	9	5	3	1	8	6	2

డైలీ సుడోకు -131

	1							5
8		3	2	7				
	5			8		2		
9	4				7	8		
3			1		9			7
		5	4				2	9
		7		6			9	
				1	2	3		4
4							6	

1. నిలువుగా, అడ్డంగా ప్రతివరుసలోనూ 1 నుంచి 9 వరకు అంకెలను నింపాలి.
2. ఒకసారి రాసిన అంకెను మరోసారి నింపకూడదు.
3. ప్రతి గడిలోనూ నింపిన అంకెను మళ్లీ నింపకూడదు.

సమాధానం రేపటి సంచికలో

ట్వీట్



సంప్రదాయమైన దుస్తుల విషయంలో చీర తర్వాతనే ఏదైనా. చీరకట్టు మన దేశ సంస్కృతి, సంప్రదాయంలో ఒక భాగం.

రవీనా టాండన్
@TandonRaveena



రవీనా టాండన్‌ను ట్విట్టర్‌లో ఫాలో అవుతున్న వారి సంఖ్య

1,642,656

కామన్‌మ్యాన్ వాయిస్

విభజన ఓకే కానీ అడ్డగోలుగా విభజించారు. అంటే? హైదరాబాద్‌ను తవ్వి విమానంలో పార్సల్ చేసి ఆంధ్రలో మీరు చెప్పిన చోట పెట్టాలా? అడ్డగోలుగా అంటే ఏంటో బాబు లోకేష్, జేపీ, పవన్ లాంటి మేధావులు కూడా చెప్పకపోతే ఎలా తెలుస్తుంది. హైదరాబాద్ ఆదాయాన్ని ఆంధ్రకు ఇవ్వాలి అని జేపీ కొంత స్పష్టత ఇచ్చారు. అలానే ఈ మేధావులు అంతా అడ్డగోలు అంటే ఏంటో చెప్పాలి.

–Murali Buddha

కాంగ్రెస్ ఎప్పుడూ వందేళ్లు ముందుచూపుతో పరిపాలిస్తుంది. అంటే ఇలాంటి బ్యాంక్ స్కామ్‌లు ఇంకో వందేళ్ల వరకూ బయట పడుతూనే ఉంటాయి. మోడీ కాదు గదా మోడీ బాబు కూడా ఆపలేడు.

–Sai Yerramsetti

వైరల్ వీడియో



ఆ అమ్మాయి ఏం మాట్లాడినా వింటున్నారు. ఏం చేసినా చూస్తున్నారు. ఎవరా అమ్మాయి? ఈ వీడియో చూడండి.

Priya Varrier First LIVE Performance On Stage | Filmy Monk

Total views : 682,361+

Published on Feb 16, 2018



శనివారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన చిన్ననాటి గురువు మృత్యుంజయశర్మకు పాదాభివందనం చేస్తున్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు. చిత్రంలో సీఎం సతీమణి శోభ, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కూడా ఉన్నారు.



ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌తో సెల్ఫీ తీసుకుంటున్న ఆయన కూతురు, నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత



ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న టీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోగినపల్లి సంతోష్‌కుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి



జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు శనివారం ప్రగతిభవన్‌కు వచ్చిన పారిశుద్ధ్య కార్మికులకు కృతజ్ఞతలు చెప్తున్న సీఎం కేసీఆర్



అయుత చండీయాగం నాటి సీఎం కేసీఆర్ దంపతుల ఫొటో ఆర్ట్‌ను బహూకరిస్తున్న రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్‌రావు. చిత్రంలో టీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోగినపల్లి సంతోష్‌కుమార్, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి, టీఎస్ ఎండీసీ చైర్మన్ శేరి సుభాష్‌రెడ్డి, సనత్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జి దండె విఠల్, సిరిమల్లె రాజా, పూర్ణచందర్‌రావు, అంజిరెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, రామ్మోహన్‌రావు, వెంకట్‌నారాయణ , రాజు



ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్ దంపతులకు రాధాకృష్ణుల విగ్రహాన్ని బహూకరిస్తున్న టీఎస్ఐఐసీ చైర్మన్ గ్యాదరి బాలమల్లు. చిత్రంలో ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి, టీఎస్ ఎండీసీ చైర్మన్ శేరి సుభాష్‌రెడ్డి , టీఆర్‌ఎస్ నాయకుడు ఎం శ్రీనివాస్‌రెడ్డి కూడా ఉన్నారు



సీఎం కేసీఆర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి



సీఎంకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు చెప్తున్న రాష్ట్ర హజ్‌కమిటీ చైర్మన్ మహ్మద్ మసి ఉల్లాఖాన్



లింగోజిగూడలోని కన్వెన్షన్‌హాల్‌లో సీఎం కేసీఆర్, తన పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న ఎల్బీ నగర్ టీఆర్‌ఎస్ మాజీ ఇంచార్జి కాచం సత్యనారాయణగుప్తా. చిత్రంలో టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి సామల వెంకట్‌రెడ్డి, నాయకులు రాంకోటి, శ్రీకాంత్‌రెడ్డి, రమేష్, గిరిగౌడ్, బి.వెంకట్‌రెడ్డి, కాచం సుష్మ, రాణిరెడ్డి, సురేఖ

విళంబి పంచాంగం ఆవిష్కరణ

సీఎంకు అర్చకులు, వేదపండితుల ఆశీర్వచనం

శృంగేరి పీఠాధిపతికి ఘనస్వాగతం పలుకాలి: సీఎం కేసీఆర్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్ర అర్చక సమాఖ్య నాయకులు, వేదపండితులతోపాటు చిన్ననాటి గురువు మృత్యుంజయశర్మ శనివారం ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురువుకు సీఎం కేసీఆర్ పాదాభివందనం చేశారు. అనంతరం బ్రాహ్మణ సేవా సమితి రూపొందించిన విళంబి పంచాంగాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. రాష్ట్ర అర్చక సమాఖ్య అధ్యక్షుడు గంగు ఉపేంద్రశర్మ, బ్రాహ్మణ సమితి విధు మురళీశర్మతోపాటు వేములవాడ వేయి స్తంభాల గుడి, ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయం, యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయం, కీసరగుట్ట ఆలయాలకు చెందిన అర్చకులు, వేదపండితులు వచ్చి వేదాశీర్వచనం చేశారు. మార్చిలో రాష్ట్ర పర్యటనకు విచ్చేస్తున్న శృంగేరి పీఠాధిపతి భారతీ తీర్థ మహాస్వామిజీ తెలంగాణ సరిహద్దులోకి రాగానే ఘన స్వాగతం పలుకాలని దేవాదాయశాఖ అధికారులకు ప్రత్యేక ఆదేశాలు ఇస్తామని సీఎం కేసీఆర్ చెప్పారు.



ప్రగతిభవన్‌లో బ్రాహ్మణ సేవాసమితి రూపొందించిన విళంబి పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు. చిత్రంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, సీఎం కేసీఆర్ చిన్ననాటి గురువు మృత్యుంజయశర్మ, రాష్ట్ర అర్చక సమాఖ్య అధ్యక్షుడు గంగు ఉపేంద్రశర్మ కూడా ఉన్నారు

అభివృద్ధిలో చట్టసభలదే కీలకపాత్ర



పాట్నాలో జరిగిన సీపీఏ సదస్సులో పాల్గొన్న తెలంగాణ శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్, శాసనసభ స్పీకర్ మధుసూదనాచారి

- మండలి చైర్మన్ స్వామిగౌడ్, స్పీకర్ మధుసూదనాచారి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: దేశాభివృద్ధిలో చట్టసభలు కీలకపాత్ర వహిస్తున్నాయని తెలంగాణ శాసనమండలి చైర్మన్ కే స్వామిగౌడ్, అసెంబ్లీ స్పీకర్ ఎస్ మధుసూదనాచారి తెలిపారు. పాట్నాలో జరుగుతున్న కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్(సీపీఏ) సదస్సులో తొలిరోజు 'అభివృద్ధిలో చట్టసభల పాత్ర' అనే అంశంపై జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. చట్టసభల్లో చర్చించి తీసుకున్న నిర్ణయాలనే ప్రభుత్వాలు అమలుచేస్తాయని, వాటి అమలును కూడా చట్టసభల కమిటీలు సమీక్షిస్తాయని చెప్పారు. రెండురోజుల సీపీఏ సదస్సును శనివారం లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ ప్రారంభించారు. బీహార్ సీఎం నితీశ్‌కుమార్‌తోపాటు ఆయా రాష్ట్రాల మండలి చైర్మన్లు, స్పీకర్లు, శాసనసభ కార్యదర్శులు సదస్సులో పాల్గొన్నారు. మొదటిరోజు సమావేశం తర్వాత స్వామిగౌడ్, మధుసూదనాచారి లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్, బీహార్ సీఎం నితీశ్‌కుమార్‌తో సమావేశమయ్యారు.



ఢిల్లీలో సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న సీఎం వ్యక్తిగత అదనపు కార్యదర్శి అరవింద్‌రావు

జాతీయ హోదా ఇవ్వాల్సిందే!

- ప్రాణహిత-కాళేశ్వరం ప్రాజెక్టుపై మరోసారి ఒత్తిడి
- 20న హైదరాబాద్‌లో దక్షిణప్రాంత మండలి భేటీ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పూర్తి చేస్తున్న ప్రాణహిత-కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం మరో వేదికగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరనుంది. ఇప్పటికే సీఎం కేసీఆర్ సహా పలు సందర్భాల్లో తెలంగాణ సర్కారు నుంచి ఈ మేరకు ప్రతిపాదనలు వెళ్ళిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో.. కేంద్ర జలవనరుల మంత్రిత్వ శాఖ ఈ నెల 20వ తేదీన హైదరాబాద్ వేదికగా నిర్వహించనున్న దక్షిణప్రాంత మండలి (సదరన్ జోనల్ కౌన్సిల్- ఎస్‌జెడ్సీ) సమావేశం కూడా ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాల్సిందిగా తెలంగాణ తరపున కోరనున్నారు. హైదరాబాద్‌లోని బేగంపేట తాజ్ వివంతా హోటల్‌లో నిర్వహించనున్న సమావేశానికి నీటిపారుదలశాఖలోని ఇంటర్‌స్టేట్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. కేంద్ర జలవనరులశాఖ సహాయమంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ అధ్యక్షతన జరుగనున్న సమావేశంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల నీటిపారుదలశాఖ మంత్రులతోపాటు ఆ శాఖ ఉన్నతాధికారులు పాల్గొననున్నారు. తెలంగాణ తరపున ఐదు అంశాలను అజెండాలో చేర్చి సమావేశంలో చర్చించాల్సిందిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషి కేంద్రానికి లేఖ రాశారు. ప్రాణహిత-కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైనింగ్ అనంతరం తెలంగాణకు జీవనాడిలా మారిందని, దీనికి జాతీయ హోదా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నది. కృష్ణాజలాల్లో న్యాయమైన వాటాకోసం రాష్ట్రం నిరంతర పోరాటం కొనసాగిస్తున్నది. ఏపీ గోదావరి జలాల మళ్లింపునకు అనుగుణంగా తెలంగాణకు వాటా ఇవ్వాలని, పోలవరం ముంపును నివారించాలని, రెండు రాష్ట్రాల్లోనూ టెలిమెట్రీ ఏర్పాటు జరుగాలని కోరుతున్నది. ఈ ఐదు అంశాలపై లేఖలో కేంద్రానికి సవివరంగా విన్నవించారు

పంచాయతీ పరిషత్ జాతీయ సమావేశాలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: అఖిల భారత జాతీయ పంచాయతీ పరిషత్తు సమావేశాలు ఈ నెల 19, 20 తేదీల్లో ఢిల్లీలోని బల్వంత్ రాయ్ మోహతా పంచాయతీభవన్‌లో జరుగనున్నాయి. కేంద్రమాజీ మంత్రి, పంచాయతీ పరిషత్ జాతీయ అధ్యక్షుడు సుభోద్‌కాంత్ సహాయ్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశాలకు 29 రాష్ట్రాలకు చెందిన పంచాయతీ పరిషత్ అధ్యక్షులను, జాతీయ కౌన్సిల్ సభ్యులను ఆహ్వానించారు. ఈ సమావేశాలకు రాష్ట్రం నుంచి పంచాయతీ పరిషత్తు చైర్మన్ నాగుబండి సత్యనారాయణతోపాటు జాతీయ పంచాయతీ పరిషత్తు సభ్యులు విజయవర్మ, రామచంద్రయ్య, జలీల్, వివిధ జిల్లాల ప్రతినిధులు హాజరుకానున్నారు.

విద్యాభివృద్ధికి సమిష్టిగా కృషిచేద్దాం

టీచర్లలో బడి మనదే అనే దృక్పథాన్ని కలిగించాలి ■ ఉపాధ్యాయ సంఘాలతో డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి



శనివారం ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలో విద్యాభివృద్ధికి సమిష్టిగా కృషిచేద్దామని ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి ఉపాధ్యాయ సంఘాలకు పిలుపునిచ్చారు. నూతనంగా ఏర్పడిన తెలంగాణ అన్నిరంగాల్లో దూసుకుపోతూ దేశంలోనే మొదటిస్థానంలో నిలుస్తుంటే.. విద్యారంగంలో మాత్రం వెనుకబడిపోవడం దురదృష్టకరమన్నారు. ఈ పరిస్థితి మారాలని, అక్షరాస్యతలోనూ తెలంగాణను మొదటిస్థానంలో నిలిపేందుకు ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా ముందుకురావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అక్షరాస్యతను పెంచే అంశంపై ఉపాధ్యాయులతో ఏర్పాటైన జాయింట్ యాక్షన్ కమిటీల సభ్యులతో శనివారం డిప్యూటీ సీఎం సమావేశమయ్యారు. ప్రభుత్వపాఠశాలలను మనబడులుగా భావించే దృక్పథాన్ని టీచరల్లో తీసుకురావాలని ఉపాధ్యాయసంఘాలకు సూచించారు. అక్షరాస్యతలో జాతీయ సగటు 77 శాతం ఉండగా రాష్ట్ర సగటు 66 శాతం మాత్రమే ఉందని.. దీనిని 80 శాతానికి తీసుకువచ్చేందుకు కృషిచేయాలన్నారు. ప్రభుత్వ బడుల్లో ప్రతి విద్యార్థికి ఆరోగ్యపరీక్షలను నిర్వహించి కార్డులు జారీచేసే యోచనలో ఉన్నామని కడియం తెలిపారు. సమావేశంలో విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రంజీవ్ ఆర్ ఆచార్య, డైరెక్టర్ జీ కిషన్, ఉపాధ్యాయ నేతలు సరోత్తంరెడ్డి, భుజంగరావు, చావ రవి, సోమేశ్వరరావు, ఆడమ్స్ పాల్గొన్నారు.

ఇంటర్, డిగ్రీ పరీక్షల వాయిదా ఉండదు

ఈనెల 28 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలను ఎట్టిపరిస్థితుల్లో వాయిదా వేసే ప్రసక్తే లేదని డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి స్పష్టంచేశారు. వచ్చేనెలలో యూనివర్సిటీల పరిధిలో ప్రారంభం కానున్న డిగ్రీ పరీక్షలను కూడా వాయిదా వేసే అవకాశం లేదన్నారు. పరీక్షలను బహిష్కరిస్తామని తెలంగాణ కేజీ టూ పీజీ విద్యాసంస్థల జేఏసీ నాయకులు తెలియజేసిన నేపథ్యంలో శనివారం సచివాలయంలో కడియం సమీక్ష నిర్వహించారు.

రెండు రాష్ట్రాలను కలిపి నాటి నేతలు తప్పుచేశారు

హామీలు నెరవేర్చకపోవడం వల్లే ఉద్యమాలు వచ్చాయి

జేఎఫ్‌సీ మేధోమథన సభలో జనసేన అధినేత పవన్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: వేర్వేరుగా ఉన్న ఆంధ్రా, తెలంగాణను కలిపి నాటి రాజకీయనాయకులు తప్పుచేశారని, ఆ సమయంలో చేసిన వాగ్దానాలను నెరవేర్చకపోవడంతోనే తెలంగాణ, జై ఆంధ్రా ఉద్యమాలు వచ్చాయని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ అన్నారు. జనసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంయుక్త నిజ నిర్ధారణ కమిటీ (జేఎఫ్‌సీ) రెండురోజుల మేధోమథన సమావేశం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా పవన్ మీడియాతో మాట్లాడుతూ విభజన సమయంలో కేంద్రం తెలంగాణకు ఇచ్చిన హామీలపై జేఎఫ్‌సీ సమావేశంలో చర్చించామని, ప్రమోద్ అధ్యక్షతన నియమించిన కమిటీ హామీల అమలు, ఇచ్చిన నిధులపై పరిశీలన చేస్తుందని తెలిపారు.తెలంగాణకు కేంద్రం ఇచ్చిన హామీలు ఇంకా మిగిలే ఉన్నాయన్నారు.



టీఆర్‌ఎస్ పోలండ్ శాఖ ఆధ్వర్యంలో వార్సా నగరంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న టీఆర్‌ఎస్ నాయకుడు ఊరుగొండ మహేశ్‌కుమార్, ఇతర నేతలు

పోలండ్‌లో ఘనంగా సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: టీఆర్‌ఎస్ పోలండ్ శాఖ ఆధ్వర్యంలో వార్సా నగరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీఆర్‌ఎస్ నాయకుడు ఊరుగొండ మహేశ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కేక్ కట్‌చేశారు. సీఎం కేసీఆర్ నిండు నూరేండ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, బంగారు తెలంగాణ నిర్మాణం ఆయనతోనే సాధ్యమని, భగవంతుడు ఆశీస్సులందించాలని ప్రార్థించారు. గతంలో లండన్‌లోని టీఆర్‌ఎస్ శాఖలో పనిచేస్తున్నప్పుడు ఇలాంటి వేడుకల్లో పాల్గొన్నానని, పోలండ్‌లోని టీఆర్‌ఎస్ శాఖ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించడం గర్వంగా ఉన్నదని మహేశ్‌కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. తమను ప్రోత్సహిస్తున్న నిజామాబాద్ ఎంపీ కవిత, ఎన్నారై టీఆర్‌ఎస్ కో ఆర్డినేటర్ మహేశ్ బిగాలకు, ఎప్పటికప్పుడు సలహాలిస్తున్న ఎన్నారై టీఆర్‌ఎస్ యూకే అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం, శ్యామ్‌బాబుకు కృతజ్ఞతలు చెప్పారు. ఈ వేడుకల్లో టీఆర్‌ఎస్ పోలండ్ శాఖ నాయకులు జగన్, కార్తీక్, మనీశ్, ఫణి, సునీత్, అజయ్, సందీప్, మోను, సూర్య, లిఖిత్, శ్రీనాథ్, హరీశ్, నవీన్, గోకుల్, బుజ్జిబాబు, గోవర్ధన్, బలరాం తదితరులు పాల్గొన్నారు.



శనివారం గుంటూరు జిల్లా తెనాలి కూడలిలో సీఎం కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ. వృద్ధులకు చీరెలు పంచి, కేక్ తినిపిస్తున్న ఖదీర్. ఫ్లెక్సీ ఏర్పాటుచేసిన ఖదీర్

ఏపీలో ఘనంగా సీఎం కేసీఆర్ పుట్టినరోజు సంబురాలు

అమరావతి, నమస్తే తెలంగాణ: తెలంగాణ సీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు ఏపీలో ఘనంగా నిర్వహించుకున్నారు. తెలంగాణలో గొల్లకురుమల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలను ప్రశంసిస్తూ ఏపీ యాదవ సోదరులు విజయవాడలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన సంగతితెలిసిందే. ఈ అభిమానానికి అద్దం పట్టేలా ఏపీలోని పలుప్రాంతాల్లో కేసీఆర్ జన్మదిన వేడుకలు జరుపుకొన్నారు. గుంటూరు జిల్లాలోని తెనాలి పట్టణంలో సీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను శనివారం ఘనంగా జరిపారు. పట్టణానికి చెందిన ఖదీర్ అనే కేసీఆర్ వీరాభిమాని ప్రముఖ కూడలిలోని ఓ భవనంపై కేసీఆర్ బర్త్‌డే ఫ్లెక్సీని ఏర్పాటుచేశారు. అనాథాశ్రమంలో మహాన్నదానం నిర్వహించారు. కేక్ కట్‌చేసి, పేదలకు చీరెలు పంపిణీ చేశారు. ఖదీర్ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ కోసం కేసీఆర్ రాజీలేని పోరాటం చేశారని, కేంద్రం మెడలు వంచి తెలంగాణ సాధించారన్నారు. కేసీఆర్ స్ఫూర్తితో ఆంధ్ర నేతలు సిగ్గు తెచ్చుకొని, హోదా కోసం పోరాడాలని సూచించారు.



కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా తమిళ నాడు పల్లిపట్టులో కేక్ కట్ చేస్తున్న అక్కడి తెలుగు యువశక్తి అధ్యక్షుడు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి తదితరులు

తమిళనాడులో పండుగలా సీఎం కేసీఆర్ జన్మదినం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు పుట్టినరోజు వేడుకలు తమిళనాడులో ఘనంగా జరిగాయి. అక్కడి తెలుగు యువశక్తి అధ్యక్షుడు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి పల్లిపట్టులో కేక్ కట్‌చేసి తిరుత్తణి సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు చేశారు. ఈ సందర్భంగా కేతిరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమనేత అయిన కేసీఆర్ తెలుగువాడి సత్తాను ఢిల్లీకి తెలిపి తెలంగాణ సాధించారని ప్రశంసించారు. తమిళనాడులో తెలుగుకు గుర్తింపు వచ్చేలా పోరాటం చేస్తున్న మాకు తెలంగాణ సీఎం కేసీఆర్ స్ఫూర్తి అని కొనియాడారు. ప్రాంతాలతో సంబంధం లేకుండా తెలుగుభాషను అభిమానించే వారందరికి ఆయనే మార్గదర్శి అని జగదీశ్వరరెడ్డి అన్నారు. తమిళనాడులోని ఓ గ్రామీణ ప్రాంతమైన పల్లిపట్టులో కేసీఆర్ పుట్టినరోజు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.

మార్చి 23 నుంచి షురూ..?


ఎన్టీఆర్

'అజ్ఞాతవాసి' తరువాత తదుపరి చిత్రానికి దర్శకుడు త్రివిక్రమ్ సన్నద్ధమవుతున్నారు. ఎన్టీఆర్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

ఎన్టీఆర్‌కు జోడీగా కథానాయిక ఎంపిక జరగాల్సివుంది. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్ర రెగ్యులర్ షూటింగ్‌ని మార్చి 23 నుంచి ప్రారంభించనున్నట్లు తాజా సమాచారం. ఈ చిత్రానికి అనిరుధ్ లేదా మిక్కీ జే మేయర్ సంగీతాన్నందిస్తారని సమాచారం. కాగా ఈ చిత్రాన్ని జూలై నాటికి పూర్తిచేసి దసరాకు ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే ఆలోచనలో చిత్ర బృందం వున్నట్లు చెబుతున్నారు. ఈ సినిమాతో పాటు రాజమౌళి దర్శకత్వంలో ఎన్టీఆర్..రామ్ చరణ్‌తో కలిసి ఓ మల్టీస్టారర్ చిత్రం చేయబోతున్నారు.


ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ప్రగతిభవన్‌లో ఆయన్ని పలువురు సినీ ప్రముఖులు కలిసి శుభాకాంక్షలందజేశారు. ఎఫ్‌డీసీ చైర్మన్ పూస్కూర్ రామ్మోహన్‌రావు, 'మా' అసోసియేషన్ జనరల్ సెక్రటరీ నరేష్, జాయింట్ సెక్రటరీ ఏడిద శ్రీరామ్, కోశాధికారి పరుచూరి వెంకటేశ్వరావు, కల్చరల్ కమిటీ చైర్మన్ సురేష్ కొండేటి, కార్యవర్గ సభ్యుడు నాగినీడు తదితరులు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.


విఘ్నేష్ శివన్, నయనతార

ప్రణయోత్సాహం

మనను మెచ్చిన నెచ్చెలి చెంతన ఉంటే ఈ విశ్వమే ఓ ప్రణయ సామ్రాజ్యంగా గోచరిస్తుంది. ప్రియసఖి సాంగత్యంలో వలపు ఝరి ఉప్పొంగిపోతుంది. ఆ మధురానుభూతిని మాటల్లో వర్ణించలేం. అనుభవించి తెలుసుకోవాల్సిందే. ప్రేమజంట నయనతార-విఘ్నేష్‌శివన్ చూస్తే ఆ భావాలకు అందమైన చిరునామాగా కనిపిస్తున్నారు. ప్రేమికుల రోజును ఈ జంట విదేశాల్లో జరుపుకున్నారు. ఈ సందర్భంగా తీసుకున్న ఓ దృశ్యాన్ని విఘ్నేష్‌శివన్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్‌మీడియాలో అందరిని ఆకర్షిస్తున్నాయి. తమిళ దర్శకుడు విఘ్నేష్‌శివన్‌తో నయనతార గతకొంతకాలంగా ప్రేమాయణం సాగిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఇప్పటివరకు ఈ జంట తమ లవ్‌ఎఫైర్ గురించి బాహాటంగా స్పందించలేదు.



ఆశాభోంస్లేకు అవార్డును ప్రదానం చేస్తున్న సి.హెచ్.విద్యాసాగర్‌రావు, టి.సుబ్బిరామిరెడ్డి, రేఖ

ప్రఖ్యాత గాయని ఆశాభోంస్లేకు ఈ ఏడాదికిగాను ప్రతిష్టాత్మక యశ్‌చోప్రా స్మారక జాతీయ అవార్డును ప్రదానం చేశారు. టి.సుబ్బిరామిరెడ్డి ఫౌండేషన్ ఈ అవార్డును అందజేసింది. శుక్రవారం ముంబయిలోని ఓ హోటల్‌లో ఘనంగా ఈ వేడుకకు నిర్వహించారు. ఇందులో టి.సుబ్బిరామిరెడ్డి, మహారాష్ట్ర గవర్నర్ విద్యాసాగర్‌రావు, బాలీవుడ్ నటి రేఖ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన వక్తలు ఆశాభోంస్లే భారతీయ సినీ సంగీతప్రియుల హృదయాల్లో సుస్థిరస్థానాన్ని సంపాదించుకున్నారని కొనియాడారు. ఈ అవార్డ్‌ను గతంలో లతా మంగేష్కర్, అమితాబ్ బచ్చన్, రేఖ, షారుఖ్‌ఖాన్ అందుకున్నారు. 2012లో దివంగతులైన యశ్‌చోప్రా జ్ఞాపకార్థం టి.సుబ్బిరామిరెడ్డి, అనురంజన్, శశిరంజన్ ఈ అవార్డును నెలకొల్పారు. ఈ అవార్డు పేరిట పదిలక్షల రూపాయల నగదు బహుమతిని అందజేస్తారు.

రోడ్‌జర్నీ నేపథ్యంలో..


'ఆనందం'లో ఓ దృశ్యం

మలయాళంలో చక్కటి విజయాన్ని సొంతం చేసుకున్న 'ఆనందం' చిత్రాన్ని అదే పేరుతో తెలుగులో అనువాదం చేస్తున్నారు. గణేష్ రాజ్ దర్శకుడు. సుఖీభవ మూవీస్ పతాకంపై గురురాజ్ తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. మార్చి 16న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. నిర్మాత చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'తక్కువ బడ్జెట్‌లో రూపొందిన ఈ చిత్రం దాదాపు 20కోట్ల కలెక్షన్లను రాబట్టింది. ఈ సినిమాలో నివిన్‌పాల్ అతిథి పాత్రలో నటించారు. మిగతా తారాగణమంతా కొత్తవారే. యువతరానికి బాగా కనెక్ట్ అయ్యే చిత్రమిది. నాలుగు రోజుల ప్రయాణం నేపథ్యంలో మూడు జంటల మధ్య నడిచే కథ ఇది. ప్రతి సన్నివేశం సహజంగా అనిపిస్తుంది. మార్చి మొదటివారంలో ఆడియోను విడుదల చేయబోతున్నాం' అన్నారు. అరుణ్ కురియన్, థామస్‌మాథ్యూ, రోషన్ మాథ్యూ, విశాక్ నాయర్ తదితరులు నటించిన ఈ చిత్రానికి కెమెరా: ఆనంద్ ఇ చంద్రన్, మాటలు: ఎం. రాజశేఖరరెడ్డి, సంగీతం: సచిన్ వారియర్, సమర్పణ: ఆర్.సీతారామరాజు.

అంతర్జాల మాయ


ఇంద్రనీల్ సేన్‌గుప్తా, జారాషా

ఇంద్రనీల్ సేన్‌గుప్తా, జారాషా, అభిషేక్, కర్తవ్యశర్మ, నీరజ్, మృణాల్, మృదాంజలి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'ఐతే 2.0'. ఫర్మ్ 9 పతాకంపై కె.విజయరామరాజు, హేమంత్ వల్లపురెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్ర మోషన్ పోస్టర్, టీజర్‌ను రాజ్ కందుకూరి, నందినిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'ఇంజనీరింగ్ పూర్తిచేసి నిరుద్యోగంతో వున్న నలుగురు యువకులు ఆకలికి, ఆశలకు లొంగకుండా ఆక్రోశానికి బలై నేరస్థులుగా ఎలా మారారన్నదే చిత్ర కథాంశం. సోషల్‌మీడియా, హ్యాకింగ్ వంటి అంశాలను తీసుకొని చిత్రాన్ని రూపొందిస్తున్నాం. ఇంటర్‌నెట్ వలలో పడి యువత ఏ విధంగా నష్టపోతున్నారని చెప్పబోతున్నాం' అన్నారు. త్వరలో పాటల్ని, ట్రైలర్‌ను విడుదల చేసి..మార్చి 16న చిత్రాన్ని ప్రేక్షకులముందుకు తీసుకొస్తామని నిర్మాతలు చెప్పారు.

తెలుగులో వర్కవుట్ కాదన్నారు!


ప్రశాంత్‌వర్మ

'కమర్షియల్ సినిమాలు తీయడానికి ఎంతో మంది ప్రతిభావంతులైన దర్శకులున్నారు. నాకు ప్రయోగాత్మక కథలంటే ఇష్టం. భవిష్యత్తులో కూడా అదే దారిలో ప్రయాణాన్ని సాగిస్తాను' అన్నారు ప్రశాంత్ వర్మ. ఆయన దర్శకత్వంలో నాని నిర్మించిన 'అ!' చిత్రం ఇటీవలే ప్రేక్షకులముందుకొచ్చింది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో ప్రశాంత్‌వర్మ పాత్రికేయులతో ముచ్చటిస్తూ 'మా స్వస్థలం భీమవరం. ఈ సినిమాకు ముందు కొన్ని లఘు చిత్రాలు, డాక్యుమెంటరీలు, వెబ్ సిరీస్‌లు చేశాను. యాభైకిపైగా యాడ్ ఫిల్మ్స్ చేశాను. ఇంజనీరింగ్ చదువుతూనే షార్ట్ ఫిల్మ్స్ చేయడం మొదలుపెట్టాను. తొలుత 'అ!' సినిమాకు మిశ్రమ స్పందన లభించింది. భావ వ్యక్తీకరణ (ఎక్స్‌ప్రెషనిజమ్) అనే కొత్త పాయింట్ ఆధారంగా ఇంటెలిజెంట్ కథాంశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. అర్థమైనవారు అద్భుతంగా ఉందంటున్నారు. అర్థంకాని వారు మరోసారి చూస్తే తప్పకుండా బాగుందని చెబుతారు. నేను ఏ సినిమా చేసిన ఇంటెలింజెంట్ ఎలిమెంట్స్ మేళవించిన ఇతివృత్తాల్నే ఎంచుకుంటాను. ఆ తరహా కథలంటే నాకు ఇష్టం. సినిమాలోని చేప పాత్రకు వాయిస్‌ఓవర్ చెప్పించాలనే ఉద్దేశ్యంతో నానిని కలిశాను. కథ నచ్చి ఆయన సినిమా తీయడానికి ముందుకొచ్చారు. నాని పేరు చెడగొట్టకుండా అర్థవంతంగా సినిమా చేయాలనుకున్నాను. నా సినిమాలో ఖచ్చితంగా సందేశం కూడా ఉండాలని నేను భావిస్తాను. 'అ!'చూశాక తాము రాసుకున్న కథల్ని పక్కనబెట్టి కొత్త కథల్ని రాయాలనే తపన పెరిగిందని నాతో చాలా మంది చెప్పారు. 'అ!' సినిమాలో చర్చించిన అంశాల గురించి బయట మాట్లాడటానికి చాలా మంది భయపడతారు. వాటిని సెన్సిబుల్‌గా డీల్ చేశాం. నిజజీవితం నుంచి స్ఫూర్తిపొందిన అంశాలతో ఈ కథను రాసుకున్నాను. 'అ!' కథ నా ఫ్రెండ్స్‌కు చెబితే 'ఇలాంటి కాన్సెప్ట్స్ తెలుగు ప్రేక్షకులకు నచ్చవు. బాలీవుడ్‌లో కానీ ఇంగ్లీష్‌లో కానీ ప్రయత్నించు. తమిళంలో తీసినా బాగుంటుంది. తెలుగులో మాత్రం వర్కవుట్ కాదు' అని సలహా ఇచ్చారు. తెలుగువాళ్లు కొత్తకథల్ని తప్పకుండా ఆదరిస్తారని నిరూపించాలనుకున్నాను. ప్రేక్షకుల స్పందన చూస్తుంటే నా అంచనాలు నిజమయ్యాయని అనిపిస్తోంది. ప్రస్తుతం నా దగ్గర ముప్పైకిపైగా కథలు రెడీగా ఉన్నాయి. తదుపరి సినిమాకు సంబంధించిన వివరాల్ని త్వరలో వెల్లడిస్తాను.

ప్రేమ పావురాలు కథాకమామీషు


కెజీ, అతుల్య

కెజీ, అతుల్య జంటగా నటించిన తమిళ చిత్రం 'కాదల్ కన్ కట్టుదే'. శివరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని 'ప్రేమ పావురాలు' పేరుతో నిర్మాత శ్రీరామ్ తెలుగులో అందిస్తున్నారు. అనువాద కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ 'తమిళంలో గత ఏడాది విడుదలైన ఈ చిత్రం అక్కడ సంచలన విజయాన్ని సొంతం చేసుకుని విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ చిత్రాన్ని తెలులో రీమేక్ చేస్తే ఫీల్ పోతుందనే భావనతో అనువాద రూపంలో తీసుకొస్తున్నాం. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. సంస్కృతి సంప్రదాయాలకు విలువిచ్చే యువకుడికి, ఆధునిక భావాలు గల యువతికి మధ్య సాగే రొమాంటిక్ లవ్ ఎంటర్‌టైనర్ ఇది. సహజత్వానికి దగ్గరగా సాగుతుంది. కెజీ, అతుల్య నటన ఆకట్టుకుంటుంది. పవన్ అందించిన సంగీతం సినిమాకు హైలైట్‌గా నిలుస్తుంది. స్ట్రెయిట్ చిత్రానికి ఏ మాత్రం తీసిపోని విధంగా ఎక్కడా రాజీపడకుండా రూపొందిస్తున్నాం. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసి చిత్రాన్ని వేసవిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని సన్నాహాలు చేస్తున్నాం' అన్నారు.

బంగారం ధరలు

న్యూఢిల్లీ (రూ.లలో)	
24 క్యారెట్లు	31,750
22 క్యారెట్లు	31,600
వెండి (కిలో)	39,750

చికెన్ ధరలు

(రూ.లలో)	
ఫారం ధర	72.00
రిటైల్ లైవ్	94.00
డ్రెస్డ్	136.00
స్కిన్‌లెస్	155.00

నెక్ (వంద గుడ్లకు)

(రూ.లలో)	
హైదరాబాద్	380-00
రంగారెడ్డి	380-00
మెదక్	380-00
కరీంనగర్	382-00
వరంగల్	382-00
రిటైల్ ప్రైస్	4-40

రూ.699కే 4జీ స్మార్ట్‌ఫోన్

■ జియోతో కలిసి విడుదల చేసిన జీవీ మొబైల్స్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: చౌక మొబైల్ తయారీ సంస్థ జీవీ మొబైల్స్..దేశీయ మార్కెట్లోకి రూ.699 విలువైన 4జీ స్మార్ట్‌ఫోన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ జియో ప్రకటించిన ఆఫర్‌లో భాగంగా సంస్థ ఈ మొబైల్‌ను విడుదల చేసింది. ఈ స్మార్ట్‌ఫోన్‌ను కొనుగోలు చేసిన వారికి క్యాష్‌బ్యాక్ లభించనున్నది. జియో ఫుట్‌బాల్ ఆఫర్‌లో భాగంగా జీవీకి చెందిన 22 రకాల మొబైళ్లపై రూ.2,200 నగదు లభించనున్నది. ఈ నూతన స్మార్ట్‌ఫోన్లను కొనుగోలు చేసినవారు ఈ నెల 15 నుంచి వచ్చే నెల చివరిలోగా తొలి రీచార్జి చేసిన వారికి మాత్రమే ఈ ఆఫర్ వర్తించనున్నదని షరతు విధించింది. దీంట్లోభాగంగా వినియోగదారుడు రూ.198 లేదా రూ.299తో రీచార్జి చేసుకోవాల్సి ఉంటుంది. రూ.50 విలువైన 44 వోచర్లు మైజియో అకౌంట్ ద్వారా క్రెడిట్ కానున్నాయి.

17 వేల కోట్లకు పైమాటే!

పీఎన్‌బీ కుంభకోణం విలువ రూ.17 వేల కోట్లకు పైమాటేనా?.. బ్యాంకు అంచనా రూ.11,400 కోట్లుగా ఉన్నా.. ఆదాయం పన్ను శాఖ వర్గాలు మాత్రం రూ.17 వేల కోట్లపైనే ఉంటుందన్న అభిప్రాయాల్ని వ్యక్తం చేస్తున్నాయి. ప్రముఖ డైమండ్ వ్యాపారి నీరవ్ మోదీ, గీతాంజలి జువెల్లరీ అధినేత మెహుల్ చోక్సీ(ఆయన మామయ్య) కనీసంగా 270 కోట్ల డాలర్ల మేర రుణం పొంది ఉండవచ్చునని ఆ వర్గాలు తెలిపాయి. ప్రస్తుత మారకం రేటు ప్రకారం మన కరెన్సీలో ఇది రూ.17,500 కోట్లు. గతేడాది మార్చిలో పీఎన్‌బీ బ్యాంకు.. నిరవ్ మోదీ, ఆయన మామకు రూ.17,632 కోట్ల మేర రుణం ఇవ్వడానికి గ్యారెంటీగా ఉన్నట్లు రైటర్స్‌కు ఐటీ వర్గాలు సమాచారం అందించాయి. కాగా, ఈ కేసుతో సంబంధమున్న గీతాంజలి జెమ్స్, చోక్సీ, ఇతరులకు చెందిన 9 బ్యాంక్ ఖాతాలను ఐటీ శాఖ అటాచ్ చేసింది. ఈ ఖాతాల్లో సుమారు రూ.80 లక్షలున్నట్లు తెలుస్తున్నది.

మదుపరి జేబుకు చిల్లు పెట్టేయోచనలో నీరవ్!



ప్రభుత్వరంగ బ్యాంకులకు వేల కోట్ల రూపాయలు కుచ్చుటోపి పెట్టి విదేశాలకు పారిపోయిన ప్రముఖ వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ ఏకంగా సామాన్యుడి జేబుకు చిల్లు పెట్టడానికి సిద్ధమయ్యాడు. ప్రస్తుత సంవత్సరంలో తనకు చెందిన కంపెనీలను స్టాక్ మార్కెట్లో లిస్ట్ చేయడానికి కూడా ప్రణాళికలు రూపొందించినట్లు తెలుస్తున్నది. నీరవ్ మోదీ, ఆయన మామయ్య గీతాంజలి జువెల్లరీ సీఎండీ మెహుల్ చోక్సీలు కలిసి దలాల్ స్ట్రీట్‌లోకి ప్రవేశించి భారీ స్థాయిలో నిధులను సేకరించాలనుకున్నారట. వీటిలో మోదీకి చెందిన ఫైర్‌స్టార్ డైమండ్స్ ఉన్నట్లు ప్రముఖ బ్యాంకర్ వెల్లడించారు. ఐపీవోకి రావడానికి గత నవంబర్‌లోనే స్టాక్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీ అనుమతించింది కూడా. గడిచిన ఐదేండ్లలో గీతాంజలి నికర లాభం రూ.166 కోట్ల నుంచి రూ.595 కోట్లకు పెరుగగా, ఇదే సమయంలో అప్పు రూ.5,239 కోట్ల స్థాయి నుంచి రూ.8,254 కోట్లకు చేరుకున్నది. ఇదే సమయంలో రూ.12,511 కోట్ల అమ్మకాలపై రూ.455 కోట్ల నికర లాభాన్ని ఆర్జించినట్లు ఫైర్‌స్టార్ ఇంటర్నేషనల్ ప్రకటించింది. ప్రస్తుతం కంపెనీకి రూ.3,509 కోట్ల రుణం ఉన్నది. 2013లో స్టాక్ మార్కెట్లో లిస్టైన గీతాంజలికి సంబంధించిన షేర్ల విషయంలో అవకతవకలు జరిగినట్లు సెబీ గుర్తించింది. దీంతో చోక్సీని మార్కెట్లో పెట్టుబడులు పెట్టకుండా నిషేధం విధించింది. మార్చి 2009 నుంచి ఏప్రిల్ 2013 మధ్యకాలంలో గీతాంజలి షేరు ధర 1900 శాతం పెరిగింది. రూ.32.50గా ఉన్న షేరు ధర ఏకంగా రూ.649.70కి చేరుకున్నది. సెబీ నిషేధం విధించడంతో కంపెనీ షేరు 90 శాతం తగ్గి రూ.65.42 వద్దకు జారుకున్నది.

మూతపడ్డ గీతాంజలి స్టోర్లు

దేశవ్యాప్తంగా ఉన్న గీతాంజలి జువెల్లరీ షోరూంలు వరుసగా మూడోరోజు మూతపడ్డాయని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. పీఎన్‌బీలో జరిగిన రూ.11,400 కోట్ల స్కాంలో కీలక సూత్రదారి నీరవ్ మోదీకి మామయ్య అయిన మెహుల్ చోక్సీకి చెందినవే ఈ ఆభరణాల షోరూంలు. ఆయనకు సంబంధించిన అన్ని షోరూంలలో ఐటీ దాడులు జరుగుతున్నాయని చెప్పారు.

బోసిపోయిన నీరవ్ ఇళ్లు



ఎప్పుడు సందర్శకులతో కళకళలాడిన నీరవ్ మోదీ ఇళ్లు ప్రస్తుతం బోసిపోయింది. పీఎన్‌బీలో జరిగిన రూ.11 వేల కోట్లకు పైగా కుంభకోణంలో కీలక సూత్రదారైన నీరవ్ మోదీ జనవరి మొదటి వారంలోనే దొంగచాటున విదేశాలకు పారిపోవడంతో ముంబైలోని ఆయనకు ఉన్న ఇళ్ల వద్ద నిశబ్దం ఆవరించింది. ముంబైలోని పెడార్ రోడ్డులో ఆయన నివాసం ఉన్న గ్రాస్‌వెనార్ హౌజ్, దక్షిణ ముంబైలోని సముద్ర మహల్ అపార్టుమెంట్ ఖాళీగా దర్శనమిస్తున్నాయి. గ్రాస్‌వెనర్ హౌజ్ రెండో అంతస్తులో ఉన్న దీపక్ కేఆర్ మోదీ(నీరవ్ తండ్రి), నీశాల్ డీ మోదీ(తమ్ముడు) పేర్లతో ఉన్న అపార్టుమెంట్లకు తాళాలే కనిపిస్తున్నాయి.

పీఎన్‌బీ కుంభకోణం | ముగ్గురి అరెస్టు

సీబీఐ అదుపులో గోకుల్‌నాథ్ శెట్టి సహా మరో ఇద్దరు ■ ప్రత్యేక కోర్టులో హాజరుపర్చిన అధికారులు ■ మార్చి 3దాకా పోలీస్ కస్టడీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) రూ.11,400 కోట్ల కుంభకోణంలో సీబీఐ పట్టు బిగించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు, వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీకి సహకరించారన్న దానిపై శనివారం తొలిసారిగా ముగ్గురిని అరెస్టు చేసింది. బ్యాంక్ మాజీ డిప్యూటీ జనరల్ మేనేజర్ (డీజీఎం) గోకుల్‌నాథ్ శెట్టితోపాటు అప్పటి సింగిల్ విండో ఆఫీసర్ (ఎస్‌డబ్ల్యూవో) మనోజ్ కారత్, నీరవ్ మోదీ గ్రూప్ సంస్థల అధీకృత సంతకందారు హేమంత్ భట్‌ను కేంద్ర దర్యాప్తు సంస్థ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వీరందరినీ ముంబైలోని సీబీఐ ప్రత్యేక కోర్టులో హాజరుపరుచగా, మార్చి 3 వరకు పోలీస్ కస్టడీని విధించింది. అంతకుముందు కుంభకోణానికి సంబంధించిన శాఖలో సోదాలు నిర్వహించిన సీబీఐ.. కీలక పత్రాలనూ స్వాధీనం చేసుకున్నది. కాగా, గురు, శుక్రవారాల్లో పశ్చిమ ముంబైలోని మలద్‌లో గల రుస్తుంజీ ఓజోన్ కాంప్లెక్స్ వద్దనున్న శెట్టీ ఫ్లాట్‌కు వెళ్లిన సీబీఐ అధికారుల బృందం.. అక్కడ శెట్టి కుటుంబ సభ్యులను, బంధువులను ప్రశ్నించింది. సదరు ఫ్లాట్ ఎప్పుడు కొన్నారు? ఎలా చెల్లింపులు చేశారు? డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయి? అని ఆరా తీసిన సీబీఐ.. బ్యాంక్ ఖాతాలు, లాకర్లు, ఇతర ఆస్తుల గురించిన సమాచారాన్నీ సేకరించింది. నీరవ్ మోదీ సంస్థలు, ఇతరులతో కుమ్మక్కై పీఎన్‌బీలో రూ.4,886.70 కోట్ల మోసానికి శెట్టీ, కారత్‌లు పాల్పడ్డారని సీబీఐ తమ ఎఫ్ఐఆర్‌లో ఆరోపించింది. వివిధ భారతీయ బ్యాంకులకు చెందిన విదేశీ శాఖలకు ఈ ఇరువురు మోసపూరితంగా లెటర్స్ ఆఫ్ అండర్‌టేకింగ్ (ఎల్‌వోయూ)లను జారీ చేశారన్నది. కాగా, ఇప్పటికే పీఎన్‌బీని రూ.280 కోట్లు మోసం చేసిన కేసులో నీరవ్ మోదీ, అతని అనుచరులు సీబీఐ విచారణను ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రూ.11,400 కోట్ల ఈ భారీ కుంభకోణం వెలుగుచూడగా, దీనికీ కారణం నీరవ్ మోదీ, అతని అనుచరగణమేనని తేలడం.. మొత్తం బ్యాంక్ అధికారుల నిజాయితీనే శంకించేలా చేస్తున్నది. ఇప్పటివరకు ఈ వ్యవహారంలో 18 మందిని పీఎన్‌బీ సస్పెండ్ చేసింది. ఈ కుంభకోణంపై గత నెల జనవరిలో సీబీఐకి పీఎన్‌బీ ఫిర్యాదు చేయగా, ముంబైలో తమకు చెందిన ఓ శాఖ నుంచి నీరవ్ మోదీ, మెహుల్ చోక్సీ కంపెనీలకు రూ.11,400 కోట్ల విలువైన 293 ఎల్‌వోయూలు మోసపూరితంగా జారీ అయ్యాయని అందులో పేర్కొన్నది.

కొత్త ఎఫ్ఐఆర్‌లో ఎవరున్నారు?

పీఎన్‌బీ రూ.11,400 కోట్ల కుంభకోణం కేసులో సీబీఐ దాఖలు చేసిన కొత్త ఎఫ్ఐఆర్‌లో పలువురు బ్యాంక్ మాజీ ఉద్యోగులు, వివిధ సంస్థలు, ఆయా సంస్థల ప్రమోటర్లు, డైరెక్టర్లున్నారు. మెహుల్ చోక్సీ (గీతాంజలి జెమ్స్ ఎండీ), గోకుల్‌నాథ్ శెట్టీ (పీఎన్‌బీ రిటైర్డ్ డీజీఎం), మనోజ్ కారత్ (పీఎన్‌బీ అప్పటి ఎస్‌డబ్ల్యూవో)లతోపాటు గీతాంజలి జెమ్స్ లిమిటెడ్, గిలి ఇండియా లిమిటెడ్, నక్షత్ర బ్రాండ్ లిమిటెడ్‌లు ఎఫ్ఐఆర్‌లో ఉన్నాయి. ఈ సంస్థల డైరెక్టర్లు కృష్ణన్ సంగమేశ్వరన్, నజురా యాష్ అజ్నే, దినేశ్ గోపాల్‌దాస్ భాటియా, అనియాత్ శివ్‌రామన్ నాయర్, ధనేశ్ వ్రజ్‌లాల్ శేథ్ ఉన్నారు. ఇక ఎఫ్ఐఆర్‌లో ప్రధానంగా మూడు కంపెనీలను పేర్కొన్న సీబీఐ.. వీటికి 36 అనుబంధ సంస్థలున్నట్లు తెలిపింది. వీటిలో 17 ముంబైలో, ఒకటి హైదరాబాద్‌లో ఉండగా, మిగతావి విదేశాల్లో ఉన్నాయన్నది. 46 ఏండ్ల నీరవ్ మోదీ జనవరి 1నే దేశం విడిచి పారిపోయాడని, ఆయన సమీప బంధువు, వ్యాపార భాగస్వామి మెహుల్ చోక్సీ జనవరి 4న జారుకున్నాడని సీబీఐ అధికారులు తెలిపారు. నీరవ్ భార్య అమీ మోదీ, సోదరుడు నిషాల్ మోదీ కూడా విదేశాలకు చెక్కేశారు. ఈ నేపథ్యంలో వీరిని పట్టుకునేందుకు ఇంటర్‌పోల్ సాయాన్ని సీబీఐ కోరింది. మరోవైపు వీరందరి పాస్‌పోర్టులను విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నాలుగు వారాలపాటు రద్దు చేసిన సంగతి విదితమే.

ఆ మూడు బ్యాంకుల నష్టం రూ.5,500 కోట్లపైనే

పీఎన్‌బీ కుంభకోణం.. దేశీయ బ్యాంకింగ్ రంగాన్ని పెనం మీదనుంచి పొయ్యిలో పడేసింది. ఇప్పటికే మొండి బకాయిల సమస్యతో సతమతమవుతున్న దేశీయ బ్యాంకులను ఈ రూ.11,400 కోట్ల కేసు మరింతగా నష్టపరిచింది. పీఎన్‌బీ ఎల్‌వోయూల ఆధారంగా వివిధ బ్యాంకులు నీరవ్ మోదీ సంస్థలకు రుణాలివ్వగా, ఎంతెంత ఇచ్చామన్న వివరాలను ఒక్కొక్కటిగా బయటపెడుతున్నారు బ్యాంకర్లు. ఇప్పటికే అలహాబాద్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్‌ల రూ.280 కోట్ల కేసు సీబీఐ దర్యాప్తు చేస్తుండగా, తాజా కేసుతో యూనియన్ బ్యాంక్ రూ.1,915 కోట్ల బకాయిలను ప్రకటించింది. ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బీఐ రూ.1,360 కోట్ల రుణాలిచ్చినట్లు తెలుస్తుండగా, యూకో బ్యాంక్ రూ.2,636 కోట్ల బకాయిలను వెల్లడించింది. పీఎన్‌బీ జారీ చేసిన ఎల్‌వోయూ ఆధారంగా హాంకాంగ్ శాఖ నుంచి ఈ రుణాన్ని అందించినట్లు బ్యాంక్ బీఎస్‌ఈకి శనివారం సమాచారం అందించింది.



పీఎన్‌బీ మాజీ డిప్యూటీ జనరల్ మేనేజర్ గోకుల్‌నాథ్ శెట్టిని ప్రత్యేక కోర్టుకు తీసుకెళ్తున్న సీబీఐ అధికారులు

కొనసాగుతున్న ఈడీ దాడులు

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఈ కేసులో దూకుడుగా వ్యవహరిస్తున్నది. వరుసగా మూడోరోజు నీరవ్ మోదీ ఆస్తులపై సోదాలు నిర్వహించింది. ఢిల్లీ, ముంబై, గుజరాత్, హైదరాబాద్‌సహా దేశవ్యాప్తంగా అనేక చోట్లున్న ఇండ్లు, కార్యాలయాలు, వ్యాపార సముదాయాలే లక్ష్యంగా జరుగుతున్న ఈ దాడుల్లో తొలిరోజైన గురువారమే ఏకంగా రూ.5,100 కోట్ల విలువైన వజ్రాలు, బంగారు ఆభరణాలను అధికారులు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. శనివారం మరి కొన్నిచోట్ల చేసిన దాడుల్లో రూ.25 కోట్ల విలువైన వజ్రాలు, ఆభరణాలను జప్తు చేయగా, ఇప్పటివరకు సీజ్ చేసిన వాటి విలువ రూ.5,674 కోట్లకు చేరిందని ఓ ప్రకటనలో ఈడీ తెలియజేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద కేసును నమోదు చేసిన ఈడీ.. బ్యాంక్ నుంచి మోసపూరితంగా పొందిన సొమ్మును నేర కార్యకలాపాలు, అక్రమాస్తులు, నల్లధనం నిల్వలకు ఉపయోగించారా? అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నది. శుక్రవారం నీరవ్, చోక్సీలకు సమన్లు జారీ చేసిన ఈడీ.. ఈ నెల 23న ముంబైలోని తమ కార్యాలయంలో ఈ కేసు విచారణ జరుపుతున్న దర్యాప్తు అధికారి ఎదుట హాజరుకావాలని ఆదేశించింది.

కుంభకోణం జరిగింది 2017-18లోనే

దేశీయ రెండో అతిపెద్ద ప్రభుత్వరంగ బ్యాంకైన పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ)లో సంచలనం సృష్టించిన మొత్తం రూ.11,400 కోట్ల కుంభకోణం జరిగింది ఈ ఆర్థిక సంవత్సరం (2017-18)లోనేనని సీబీఐ ఎఫ్ఐఆర్ చెబుతున్నది. ఈ కుంభకోణం మూలాలు 2011లో ఉన్నాయని, ఇది అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ చేతకానితనం వల్లేనంటూ బీజేపీ అధికార ప్రతినిధులు, మంత్రులు ప్రస్తుతం పెద్ద ఎత్తున ఆరోపణలు గుప్పిస్తున్న నేపథ్యంలో సీబీఐ ఎఫ్ఐఆర్ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఒకవేళ ఈ కుంభకోణానికి 2011లోనే బీజం పడితే దీని విలువ రూ.11,400 కోట్లను మించిపోతుందన్న అభిప్రాయాలూ వ్యక్తమవుతున్నాయి. కాగా, ఇప్పటిదాకా నలుగురు పీఎన్‌బీ అధికారులను సీబీఐ ప్రశ్నించింది. వీరిలో ఫిబ్రవరి 2015-అక్టోబర్ 2017 మధ్య నారీమన్ పాయింట్ శాఖ చీఫ్ మేనేజర్‌గా పనిచేసిన బిచు తివారీ, మే 2016-అక్టోబర్ 2017 నడుమ బ్రాడీ హౌస్ శాఖ అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వర్తించిన, ప్రస్తుతం డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా ఉన్న సంజయ్ కుమార్ ప్రసాద్, నవంబర్ 2015-జూలై 2017 వ్యవధిలో సంయుక్త ఆడిటర్‌గా వ్యవహరించిన మోహిందర్ కుమార్ శర్మ, నవంబర్ 2014-డిసెంబర్ 2017 వరకు సింగిల్ విండో ఆపరేటర్‌గా ఉన్న మనోజ్ కారత్‌లున్నారు. మనోజ్ కారత్‌ను సీబీఐ శనివారం అరెస్టు చేసింది ఐదు రాష్ట్రాల్లోని ఆరు చోట్ల ఈ కేసుకు సంబంధించిన సోదాలను సీబీఐ అధికారులు జరుపుతున్నారు. ముంబై, పుణె, సూరత్, జైపూర్, హైదరాబాద్, కోయంబత్తూర్‌లలోని 26 ప్రాంతాల్లో తనిఖీలు జరిగాయి.

ఎల్‌వోయూల దుర్వినియోగం

పీఎన్‌బీ కుంభకోణంలో ప్రధానమైనవి ఎల్‌వోయూలే. వీటి ఆధారంగానే ఇంత పెద్ద అక్రమ లావాదేవీలు జరిగాయి. సహచర భారతీయ బ్యాంకులకు చెందిన విదేశీ శాఖలకు తమ ఖాతాదారులకు రుణ సదుపాయం లేదా నిధులను మంజూరు చేయాలని దేశంలోని ఇతర ఏదైనా బ్యాంకు జారీ చేసేదే లెటర్ ఆఫ్ అండర్‌టేకింగ్ లేదా అండర్‌స్టాండింగ్ (ఎల్‌వోయూ). ఇక ఈ కేసులో నీరవ్ మోదీ సంస్థలకు మొత్తం 293 ఎల్‌వోయూలు జారీ అయినట్లు సీబీఐకి పీఎన్‌బీ తెలియపరుచగా, జనవరి 31న దాఖలైన ఎఫ్ఐఆర్‌లో 150 ఎల్‌వోయూలు, తాజాగా దాఖలైన మరో ఎఫ్ఐఆర్‌లో 143 ఎల్‌వోయూల గురించి పీఎన్‌బీ.. సీబీఐకి వివరించింది. మరో 224 విదేశీ లెటర్స్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌వోసీ)లున్నాయని కూడా కొత్త ఎఫ్ఐఆర్‌లో సీబీఐ పేర్కొనడం గమనార్హం. 143 ఎల్‌వోయూలు-బ్యాంక్ గ్యారెంటీలు రూ.3,031 కోట్ల విదేశీ దిగుమతి చెల్లింపుల కోసం జారీ అయ్యాయి. 224 ఎల్‌వోసీల ద్వారా రూ.1,798 కోట్ల నిధులను కాజేశారు. అంతకుముందు వెల్లడైన 150 ఎల్‌వోయూలతో రూ.6,500 కోట్లకుపైగా నిధులు గోల్‌మాల్ అయ్యాయి. కాగా, గోకుల్‌నాథ్ శెట్టీ, మనోజ్ కారత్‌లు ఎటువంటి మార్గదర్శకాలను అమలు చేయకుండా, నిబంధనలను ఉల్లంఘించి ఎల్‌వోయూలను నీరవ్ మోదీ సంస్థలకు జారీ చేశారని సీబీఐకి పీఎన్‌బీ చెప్పింది. వీరిరువురి ద్వారా జారీ అయిన ఎల్‌వోయూల్లో హాంకాంగ్‌లోని అలహాబాద్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ శాఖలకు జారీ అయిన రూ.280.70 కోట్ల విలువైన 8 ఎల్‌వోయూలునట్లు స్పష్టం చేసింది. మరోవైపు నీరవ్ మోదీపై పీఎన్‌బీ ఇచ్చిన ఫిర్యాదుతో గతంలో నమోదు చేసిన రూ.280 కోట్ల మోసం కేసు అసలు విలువ రూ.6,000 కోట్లుగా సీబీఐ అంచనా వేసింది. మరింతమంది అధికారుల ప్రమేయం ఉండొచ్చన్న అనుమానాల్నీ కోర్టులో వెలిబుచ్చింది. ఇదిలావుంటే బయటకురాని ఇలాంటి ఎల్‌వోయూలే ఇంకా ఏమైనా ఉన్నాయా? అన్న కోణంలో పీఎన్‌బీ ఇప్పుడు అంతర్గత విచారణ జరుపుతున్నది.

రోడ్డున పడనున్న 900 మంది కార్మికులు

■ మహేశ్వరం యూనిట్‌పై స్కాం ప్రభావం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు హైదరాబాద్‌లోనూ నీరవ్ మోదీకి సంబంధం ఉన్నట్టుగా భావిస్తున్న వజ్రాల కంపెనీలపై దాడులు జరుపుతున్న విషయం తెలిసిందే. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాల పరిధిలో ఉన్న హర్డ్‌వేర్ పార్క్‌లో నీరవ్ మోదీ మామ మెహుల్ చోక్సీకి చెందిన గీతాంజలి జెమ్స్ అండ్ జువెల్లరీ కంపెనీలను ఈ కుంభకోణం ప్రభావితం చేస్తున్నది. ఇది మూతబడితే ఇక్కడ పనిచేస్తున్న దాదాపు 900 మంది కార్మికుల కుటుంబాలు రోడ్డున పడనున్నాయి. వీరిలో 110 మంది వికలాంగ కార్మికులే ఉండడం మరింత బాధాకరం. మెహుల్ చోక్సీ.. హైదరాబాద్ జెమ్స్ లిమిటెడ్ పేరిట మొత్తం ఐదు కంపెనీలను ఈ సెజ్‌లో నిర్వహిస్తున్నాడు. విదేశాల నుంచి రత్నాలు, వజ్రాలను దిగుమతి చేసుకుని ఈ సెజ్‌లో ప్రాసెసింగ్ చేస్తున్నారు. ఇక్కడ నల్లగొండ, ఖమ్మం, వరంగల్, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాలకు చెందిన కార్మికులు పనిచేస్తుండగా, వీరిలో కొందరు సమీపంలోని తుక్కుగూడలో ఇండ్లు అద్దెకు తీసుకుని ఉంటున్నారు. మరికొందరు సెజ్‌లోనే కంపెనీకి చెందిన వసతి గృహాల్లో ఉండి పనిచేస్తున్నారు. నెలకు రూ.7 వేల నుంచి రూ.20 వేల వరకు ఆదాయాన్ని పొందుతున్నట్టు సమాచారం. అయితే పీఎన్‌బీ రూ.11,400 కోట్ల కుంభకోణంలో నీరవ్ మోదీ వ్యాపార సంస్థలపై దేశవ్యాప్తంగా జరుగుతున్న దాడుల్లో భాగంగా ఈడీ అధికారులు గురు, శుక్రవారాల్లో మహేశ్వరం యూనిట్‌లోనూ తనిఖీలు నిర్వహించారు. దీంతో ఈ కంపెనీలను మూసివేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫలితంగా ఇందులో పనిచేస్తున్న 900 మంది కార్మికుల ఉపాధి ప్రశ్నార్థకమైంది. వారంతా కలిసి పోరాటం చేయాలని నిర్ణయించుకున్నట్టు తెలిసింది. అయితే ఎవరిపై వారు ఆందోళన చేయాలో తెలియని అయోమయంలో కార్మికులు ఉన్నారు.



మహేశ్వరంలోని గీతాంజలి జెమ్స్ యూనిట్

హైదరాబాద్‌లో నీరవ్ సామ్రాజ్యంపై కొనసాగుతున్న ఆరా...

పంజాబ్ నేషనల్ బ్యాంకు సహా పలు బ్యాంకులను రూ. వేల కోట్లలో మోసగించిన వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ.. దేశవ్యాప్తంగా విస్తరించిన వ్యాపారంలో హైదరాబాద్ కూడా కీలక భాగంగా ఉండడంతో ఈడీ అధికారులు ఇక్కడి కంపెనీలపైనా ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. మహేశ్వరం యూనిట్‌తోపాటు గీతాంజలి జెమ్స్ అండ్ జువెలర్స్, మరో ఐదు కంపెనీల్లోనూ సోదాలు కొనసాగుతున్నాయి. ఇక్కడ స్వాధీనం చేసుకున్న మెటీరియల్ వాస్తవ విలువ రూ.300 కోట్లు అవగా, దర్యాప్తు అధికారులకు లభించిన ఫైళ్లలో వాటి విలువ రూ.3,500 కోట్లకుపైగా చూపినట్టు తెలిసింది. ఇక ఈ సోదాల్లో పలు రికార్డులనూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

గతవారంలో రెండు షోరూంలు ప్రారంభం

తొలి ఎఫ్ఐఆర్ దాఖలైనప్పటికీ షోరూంలను ప్రారంభించడంలో మాత్రం నీరవ్ మోదీ వెనుకడుగు వేయలేదు. జనవరి 29న ఆయనకు వ్యతిరేకంగా సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్(సీబీఐ) తొలి ఎఫ్ఐఆర్‌ను దాఖలు చేసినప్పటికీ ఈ నెల 5న కౌలాలంపూర్‌లోను, 9న మకావులలో ఏర్పాటు చేసిన షోరూంలను ఆయనే ప్రారంభించారు.

సమీక్షించిన ఐబీఏ

పీఎన్‌బీలో జరిగిన భారీ కుంభకోణంపై బ్యాంకర్ల సంఘం ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్(ఐబీఏ) కూలంకశంగా చర్చించింది. ఈ సమావేశానికి ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులకు చెందిన ఉన్నతాధికారులు హాజరైనట్లు విభిన్న వర్గాల ద్వారా తెలిసింది. తొలుత ఈ సమావేశంలో దక్షిణ ముంబైలోని ఐబీఏ ప్రధాన కార్యాలయంలో జరుగాల్సి ఉండగా, చివరి నిమిషంలో ఈ భేటిని ఎస్‌బీఐ హెడ్‌క్వార్టర్‌కు మారింది. కుంభకోణంపై జరుగుతున్న సమావేశం కావడంతో మీడియాను అనుమతించలేదు. అలహాబాద్ బ్యాంక్ ఎండీ, సీఈవో, ఐబీఏ చైర్‌పర్సన్ ఉషా అనంత సుబ్రమణియన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎండీ, సీఈవో దీనబంధు మోహపాత్రా, ఐసీఐసీఐ బ్యాంక్ చీఫ్ ఫైనాన్షియల్ అధికారి ఎన్ఎస్ కన్నన్, ఐబీఏ డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూట్ బీ రాజ్‌కుమార్ హాజరయ్యారు. ఈ కుంభకోణానికి పాల్పడిన వారి నుంచి ఎలా రుణాలు వసూలు చేసేదానిపై ప్రధానంగా చర్చించినట్లు ఓ ప్రముఖ బ్యాంకర్ వెల్లడించారు.

మూడు కంపెనీల అడ్రస్ గోల్‌మాల్

నీరవ్ మోదీకి చెందిన మూడు డైమండ్ కంపెనీల అడ్రస్‌లోనూ గోల్‌మాల్ జరిగినట్లు పీఎన్‌బీ అధికారులు గుర్తించారు. రుణం తీసుకున్నప్పుడు ఇచ్చిన అడ్రస్, ప్రస్తుతం ఉన్న అడ్రస్‌కు పొంతన లేదని సీబీఐ విచారణలో వెల్లడైంది. కంపెనీల చిరునామా మారినప్పటికీ ఈ విషయాన్ని పీఎన్‌బీకి సమాచారం ఇవ్వలేదు. బ్యాంకు వద్ద ఉన్న అడ్రస్ ప్రకారం సీబీఐ అధికారులు వెళ్లితే అక్కడ వేరే కార్యాలయం ప్రత్యక్షమైంది. ముంబైలోని ఒపెరా హౌజ్‌లో ఉన్న సోలార్ ఎక్స్‌పోర్ట్స్ అండ్ స్టెల్లర్ డైమండ్స్ కార్యాలయం లోయర్ ప్యారెల్‌కు గతంలోనే మార్చారట. అలాగే డైమండ్ ఆర్‌యూఎస్ ఆఫీస్ కూడా ప్రసాద్ చాంబర్స్ వద్ద ఉండగా, దీనిని కూడా వేరేచోటికి మార్చివేశారు.

విచారణకు సహకరిస్తాం: జీజేఈపీసీ

పీఎన్‌బీలో జరిగిన ఈ భారీ కుంభకోణాన్ని ఖండిస్తున్నట్లు జెమ్ జువెల్లరీ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్(జీజేఈపీసీ) వెల్లడించింది. ఈ స్కాం ఇండస్ట్రీ ఎగుమతులపై ఎలాంటి ప్రభావం చూపదని అనుకుంటున్నానని జీజేఈపీసీ చైర్మన్ ప్రమోద్ కుమార్ అగర్వాల్ వెల్లడించారు. ఈ కుంభకోణంపై విచారణ జరుపుతున్న పలు ఏజెన్సీలకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ స్కాంలో ప్రధాన నింధితులైన నీరవ్ మోదీ, చోక్సీలు సభ్యులుగా ఉండటం విశేషం. ఈ కేసుకు సంబంధించి విచారణను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు, వీరిద్దరిపై సరైన సమయంలో తగు చర్యలు తీసుకోనున్నట్లు ఆయన పీటీఐకి తెలిపారు.

విశ్వబ్రాహ్మణ

సంబంధాలకు తిరుగులేని సంస్థ

దేశ/ విదేశ, ఇంజనీర్స్, డాక్టర్స్, Govt., Pvt. జాబ్స్, బిజినెస్, 1వ, 2వ సంబంధాలు వ్యక్తిగత శ్రద్ధతో కుదుర్చబడును.

www.vishwakarmafamily.com

CHARY - 98850 19024



నమస్తే తెలంగాణ కళ్యాణమస్తు

...మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు



శ్రీ పద్మశాలి మ్యారేజ్ బ్యూరో



Regd. No. 864/2009

E-mail: sripadmashalimarriages@gmail.com

పద్మశాలి కులస్థులకు మాత్రమే ప్రత్యేక శ్రద్ధతో సంబంధములు కుదుర్చబడును.

దాసి దయానంద్

5-265, Opp: గ్రీన్ బావర్చి రెస్టారెంట్, HMT రోడ్, చింతల్, హైదరాబాద్-54.

8019960999, 9603308999

9030895678, 040-42024047

భాగ్యలక్ష్మీ రెడ్డి మ్యాట్రిమోని

రెడ్డి వధూవరులకు ప్రత్యేకముగా చూడబడును



H.O: తార్నాక, షాప్ నెం.48, హుడా కాంప్లెక్స్,
Konala Bhagyalakshmi Reddy, M.A.
Vice-President: Telangana Marriage Links.
Cell: 9246960888. Whatsapp: 9866044439
New Branch: Dilsukhnagar, Shop No.3, Vedera complex, Opp: Bus Depot, Dilsukhnagar,
Ph: 7207930999, Whatsapp: 9701960229
bhagyalakshmireddymatrimoni@gmail.com

వధువు కావలెను

★ రెడ్డి డాక్టర్ : 26Y, 5'8", MBBS, MD, Doctor 4 Crores Property వరునికి తగిన వధువు కావలెను. 9248064777

★ రెడ్డి : 28Y, 5'7", MS, SWE, USA, 120K PA, 4cores Property వరునికి తగిన వధువు కావలెను. 9246960888

★ రెడ్డి : 29Y 6ft, MBA, SWE, USA, 100K PA, 10Crores Property వరునికి తగిన వధువు కావలెను. 7207930999

★ రెడ్డి : 27Y, 5'8", B.Tech MS SWE, Germany, 2L PM, Well Settled వరునికి తగిన వధువు కావలెను. 9030315599

★ రెడ్డి : 30Y, 5'8", B.Tech, MS, SWE, USA, 110K PA, 10Crores Property వరునికి తగిన వధువు కావలెను. 9248064777

★ రెడ్డి : 26Y, 5'11, B.Tech, M.Tech (IIT) Madras, Sr.SWE, 15L PA, Well Settled వరునికి తగిన వధువు కావలెను. 9246960888

★ రెడ్డి: 26Y, 5'11", B.Tech, (NIT), Central Govt Job, 16L PA, వరునికి తగిన వధువు కావలెను. 7207930999

★ రెడ్డి: 31Y, 5'8", B.Tech, MBA, IT Manager, 4L PM 45Crores Property వరునికి తగిన వధువు కావలెను. 9030315599

★ రెడ్డి: 29Y, 5'11", B.Tech (IIT), MBA, Management Consultant 25L PA, 10Crores Property వరునికి తగిన వధువు కావలెను. 9248064777

★ రెడ్డి : 32Y, 5'8", M.Pharmacy, Scientist, 75,000/- PM, 5Crores Property వరునికి తగిన వధువు కావలెను. 9246960888

వరుడు కావలెను

★ రెడ్డి డాక్టర్ : 26Y, 5'5", MBBS, MD, Doctor, 4Crores Property వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888

★ రెడ్డి : 26Y, 5'4'', MS, USA, 25Crores Property వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777

★ రెడ్డి : 28Y, 5'6", MS, SWE, USA, 140K PA, 2Crores Property వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599

★ రెడ్డి: 26Y, 5'5", B.Tech, MS, (IIT), SWE, USA, 120K PA వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999

★ రెడ్డి: 24Y, 5'4'', B.Tech, MS, OPT, USA, 2Crores Property, వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888

★ రెడ్డి: 30Y, 5'4'', M.Tech, Govt Job, 35,000/- PM వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777

★ రెడ్డి: 29Y, 5'6", MCA, Bank Employee, 15,000/- PM, వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599

★ రెడ్డి: 24Y, 5'8", B.Tech (BITSPILANI), PGDBM, (XLRI), Management-Trainee, 16L PA, 3Crores Property వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999

★ రెడ్డి : 25Y, 5'2", BE (Bits), M.Sc, Biology, Scientist, 6L PA 2Crores Property గల వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888

★ రెడ్డి : 25Y, 5'6", ME, B.Tech, State Government Employ 55,000 PM వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777

తెలంగాణ రెడ్డీలకు మాత్రమే

కేవలం తెలంగాణలో రెడ్డి వివాహ సంబంధాలు కుదర్చగల ఏకైక వివాహ వేదిక. **కీసరి మోహన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో**, బర్కత్‌పుర, హైదరాబాద్. ☏: **040-27555006, 9246573006, 7981053739, 9348067006**

E-mail:keesarimb@gmail.com, www.keesarimarriages.com

Timing: 10 am to 5.00 pm. Tuesday Holiday.

మా బ్రాంచ్: B.N.రెడ్డి క్రాస్ రోడ్స్, సాగర్‌రోడ్, చైతన్యనగర్, ఫేస్-2, రోడ్ నం.4, హైదరాబాద్.

Native Place:తిరుగండ్లపల్లి (గ్రా), మర్రిగూడ (మం), నల్గొండ (జి)

వధువు కావలెను

★ రెడ్డి: (Now in Hyd) 25/ 5'8"/ BE/ MS/USA/ 8L P/A/Hyd/ 30Cr వరుడికి తెలంగాణ వధువు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి. Ph No. 9246573006

★ రెడ్డి: (Now in Hyd) 27/5'9"/ BE/ MS/ USA/ H1/ 100K/ Full Time/ 25Cr వరుడికి తెలంగాణ వధువు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి. Ph No. 9246573006

★ రెడ్డి: 26/ 5'11"/ BE/ MBA/ 8L P/A/ 60Cr వరుడికి తెలంగాణ వధువు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి. Ph No. 9246573006

★ రెడ్డి: 27/ 5'10"/ BE/ 11L P/A/ 3Cr వరుడికి తెలంగాణ వధువు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి. Ph No. 9246573006

★ రెడ్డి: 28/ 5'10"/ BS/ MS/ USA/ 12L P/A/ Hyd/ 25Cr వరుడికి తెలంగాణ వధువు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి. Ph No. 9246573006

★ రెడ్డి: 27/ 5'9" / BE/ MBA/ Australia/ PR/ 80K/ 6Cr వరుడికి తెలంగాణ వధువు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి. Ph No. 9246573006

★ రెడ్డి: 39 / 5'11" / BE/ M.Tech/ BITS Pilani/ 100K/ UK/ 3Cr వరుడికి తెలంగాణ వధువు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి. Ph No. 9246573006

★ రెడ్డి : 30 / 5'9" / BE/ 12L P/A/ 100Cr వరుడికి తెలంగాణ వధువు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి. Ph No. 9246573006

★ రెడ్డి : 27/ 5'8" /MBBS/ MD/ Gen med/ 10Cr వరుడికి తెలంగాణ వధువు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి. Ph No. 9246573006

★ రెడ్డి : రెండోపెళ్ళి : 34/ 5'7" / Pharmacy/ 9L P/A/ Scientist/ 2Cr వరుడికి తెలంగాణ వధువు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి. Ph No. 9246573006

వరుడు కావలెను

★ రెడ్డి: 24 / 5'5" / BE/MS/ USA/ 6L P/A/ Hyd/ 20Cr వధువుకి తెలంగాణ Business వరుడు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి. Ph No. 9246573006

★ రెడ్డి : 29 / 5'3" / BE/ MBA/ 50Cr/ వధువుకి తెలంగాణ వరుడు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి. Ph No. 9246573006

★ రెడ్డి: 26 / 5'7" / BE/ 5L PA/ 1Cr/ వధువుకి తెలంగాణ వరుడు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి. Ph No. 9246573006

★ రెడ్డి : 24 / 5'2" / BE/ 4L PA/ 50L/ వధువుకి తెలంగాణ వరుడు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి. Ph No. 9246573006

★ రెడ్డి : 26 / 5'4" / BE/ MBA / IIM/ 26L P/A/ 2Cr వధువుకి తెలంగాణ వరుడు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి. Ph No. 9246573006

★ రెడ్డి : 27 / 5'5" / BE/ Govt job/ 8L P/A/ 2Cr వధువుకి తెలంగాణ వరుడు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి. Ph No. 9246573006

★ రెడ్డి : 23/ 5'5" / BE/ 5Cr వధువుకి తెలంగాణ వరుడు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి. Ph No. 9246573006

★ రెడ్డి : 24 / 5'4" / BE/ MS/ USA/ 6L P/A/ Hyd/ 10Cr వధువుకి తెలంగాణ వరుడు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి. Ph No. 9246573006

★ రెడ్డి : 24 / 5'7" / MBBS/ MS/ Gynacology/ 20Cr/ వధువుకి తెలంగాణ వరుడు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి. Ph No. 9246573006

★ రెడ్డి : రెండోపెళ్ళి : 28 / 5'4" / B.Sc/ M.Sc/ 5L P/A/ 50L వధువుకి తెలంగాణ వరుడు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి. Ph No. 9246573006



కళ్యాణ వేదికలు

★ T.Bhoom Reddy Marriage Bureau for Local, Abroad Matches. Cont: H-13/1, Near Ahobilamutt, D.D. Colony, Hyd. Ph: 040-27425273, 8790123939, 9347225273

★ శ్రీశ్రీశ్రీ కొమురవెల్లి మ్యారేజ్ బ్యూరో: ప్రత్యేకముగా మాల, మాదిగ లకు లేట్, 2వ & ఇతర కులముల సంబంధాలు చూడబడును. సంప్ర||రాంనగర్'X' రోడ్స్, Hyd. 9701552985. Mail ID:avula.ramulu@yahoo.com

★ రజక మ్యారేజ్ బ్యూరో: Drs., Engrs., A.E., Bank, J.T.O., Teachers, USA, Kamala Pandu, New Bowenpally, Sec-bad-11. kp.rajaka@gmail.com. Ph: 9676673789, 9949871493.

★ Pushpalatha Marriages for all Caste, SC, Mala, Madhiga Gouds/ Brahmin's/Yadavs. Contact: 9494450649, 9063782365.

★ SC మ్యారేజ్ బ్యూరో: మాల (మాదిగ) సంబంధాలు చూపబడును. HCL Main రోడ్ ప్రక్కన, Dr. B.R. అంబేద్కర్ హాల్, Hyd-51, Ph: 9989397757, 7032117247, 96040836488

★ SC మాల, హిందూలకు మాత్రమే Engineers/ Doctors/PG M.Sc. & USA. Contact: Sri Laxmi Marriage Bureau Sai Ram: 8008988513, 9000919182.

★ కేవలం ముదిరాజ్ సంబంధాల కొరకు బ్యాంక్, Govt. Job, S/W మొదలగు సంబంధాల కొరకు సంప్రదించండి. ఫోన్: 9848057130



వధువు కావలెను

★ కుమ్మరి:26సం.,5'9",M.Tech (CSE), SWE జాబ్ చేస్తున్న వరునికి B.Tech/ M.Tech/MSC చేసిన వధువు కావలెను. Ph: 9989187844, వాట్సాప్: 9704824886

★ చాకలి/డైవర్సీ/46/MBA / ఫ్లాట్స్ మిడియేటర్ /కుల కట్నం ప్రసక్తి లేదు. డైరెక్ట్ సెల్ : 9573293378



వరుడు కావలెను

★ SC మాల: 40 సం.లు, 2nd, అందమైన వధువుకు కులపట్టింపులేని వరుడు కావలెను. పెన్షనర్స్ కూడా OK. ఇల్లరికం OK. Ph: 9490570029, 9154969331.

★ GOUDS: Age: 27, Height: 5'4", Qly: M.Sc.B.Ed., Presently: Private Job. Salary:12,000/-. Ph: 9652659684, Direct, No Brokers

www.avinashreddy.com

రెడ్డి వధూవరుల వివాహ సంబంధాలకై సంప్రదించండి: 690, RoadNo.3, BanjaraHills, Hyd.

Tuesday Holiday, Timings: 10 AM to 5 PM, avinash11818@gmail.com

93933 11818

వధువు కావలెను

★ Reddy 50 Crores, 27, 6', BE, MBA, Business. Cont: Road - 3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com.

★ Reddy Bengaluru, BE,MBA, 27, 5' 10", 30 Crores. Cont: Road-3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy MBBS, MD 30, 5' 5", Doctor, Handsome. Cont:Road-3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy Telangana, 28, 5' 11", USA, BE, MS. Cont:Road-3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy 28, 5' 9", BE, Civil Engineer, 5 Crores, Hyd. Cont: Road-3, BanjaraHills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy MBA (USA) 25, 5'10", 75 Crores, Hyd, Handsome Cont: Road- 3, BanjaraHills, Hyd.93933 11818. www.avinashreddy.com

వరుడు కావలెను

★ Reddy Pharm D, 25, 5' 5" Hyderabad, 4 Crores. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy Doctor, 25, 5' 5", USA, Rich Family, Fair & Slim. Cont: Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy Bengaluru, BE, 26, 5' 4" , Software, Fair & Slim. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com.

★ Reddy BE, 24, 5' 1", Software, 55,000 P/M, Hyderabad. Cont: Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com.

★ Reddy 27 , 5' 7", 2 Lakhs P/M, Fair & Slim. Cont: Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com.

★ Reddy 22, 5' 4", BE, 5 Crores, Hyderabad. Cont: Road - 3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com.

★ Reddy BE, 23, 5' 7", SWE, 8.5 L P/A, Hyd. Cont: Road - 3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com.

★ Reddy BE, MBA, 26, 5' 2", H1, 5 Crores, Hyd. Cont: Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy BE, 21, 5' 3", 3.5 Crores, Hyderabad, Fair & Slim Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy BE,MS, 25, 5' 5", SWE, 8 Crores, Fair & Slim. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy BE, MS, 5'4", 2 Crores, USA, Fair. Cont: Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy CA, 24, 5' 6", Hyd, Rich Family, Fair & Slim. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy MBBS, MS, 26, 5' 2", 5 Crores, Fair & Slim. Cont: Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com



www.avinashreddy.com

అవినాష్ రెడ్డి మ్యారేజెస్

తెలంగాణ రెడ్డి

వివాహ సంబంధాలకు సంప్రదించండి

D.V. Koti Reddy 690, Road No-3, Banjara Hills, HYDERABAD

98480 11818

★ Reddy Business, BE, MS 26, 6', 150 Crores. Cont: Road-3, BanjaraHills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy BE, 29, 6', 100 K, SWE, 10 Crores. Cont: Road-3, BanjaraHills, Hyd.93933 11818. www.avinashreddy.com

★ Reddy BE,MS, USA, 29, 5' 9", 140 K, H1, 7 Crores. Cont:Road-3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy BE,MS, USA, 30 Crores, 100K, System Engineer Cont:Road-3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy 27, 5'11", BE, MS USA, SWE, H1, 25 Crores. Cont:Road-3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy BE(IIT), MTech (IIT), 29, 5' 6", SWE, 20 L P/A. Cont:Road-3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy BE, MS, 27, 5' 10" Software, 10 Crores, USA. Cont:Road-3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy BE, M Tech (Arch), 20 Crores, 6' 26 , Handsome. Cont: Road - 3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy 29, 5' 5" , BE,MS, 100 K, H1, Design Engineer. Cont: Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy BDS, 22, 5' 4", Rich Family, Fair & Slim Cont: Road - 3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy BE,MS, 24, 5' 6", Rich Family, Fair. Cont: Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy H1, BE,MS, 26, 5' 4", H1, 8 Crores, Fair. Cont: Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

"శుభమస్తు" మ్యారేజ్ బ్యూరో

TM EST: 1995

గౌడ, ఈడిగ, శెట్టిబలిజ 1st, 2nd, దేశ, విదేశ సంబంధాలకై సంప్రదించండి.

ఎస్. శారదా గౌడ్

లింగాల కాంప్లెక్స్, DSNR, HYD.

24150704/9490479371

Email: subhamastu_saradagoud@yahoo.co.in

ముదిరాజ్ స్పెషల్



సాఫ్ట్‌వేర్, ఇంజనీర్స్, డాక్టర్స్, Govt/Pvt, బిజినెస్, 2వ & లేటు మ్యారేజ్ సంబంధాలకై సంప్ర:

అన్ని కులముల వారికి సంబంధాలు చూడబడును.

కులజులు ఆదరిస్తున్న విశ్వసనీయమైన నెం.1 సంస్థ

RADHAKRISHNA MARRIAGE BUREAU app డౌన్‌లోడ్ చేసుకోండి.

Email: shakunthalamudiraj@gmail.com

RADHA KRISHNA MARRIAGE BUREAU

Kavadiguda, Sec-bad. Ph: 9059345081 / 8328404537

కుమ్మర కళ్యాణ వేదిక

కుమ్మరి కులస్తుల పెళ్ళి సంబంధాల కోసం సంప్రదించండి

దేవరుప్పల యాదగిరి కుమ్మర

బడంగ్‌పేట్, హైదరాబాద్ జిల్లా

Cell: 9640972206

కురుమ-యాదవ ప్రత్యేకం



కోశిక శ్రీనివాసరావు కురుమ
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

కురుమ-యాదవ విదేశీ, ఇంజనీర్స్, SWE, డాక్టర్స్, Govt/PVT., బిజినెస్ మరియు 2వ సంబంధాలకైసంప్ర:

కులజులు ఆదరిస్తున్న విశ్వసనీయమైన నెం.1 సంస్థ

www.kurumapellipandhiri.com

Kuruma Pelli Pandhiri app డౌన్‌లోడ్ చేసుకోండి.

కురుమ పెళ్ళి పందిరి, DSNR, HYD.

9396649499, 9393001666

భాగ్యలక్ష్మీ రెడ్డి మ్యాట్రిమోని (2nd Match స్పెషల్)

2వ సంబంధములకు సంప్రదించండి

HEAD OFFICE: తార్నాక, షాప్ నెం.48, హుడా కాంప్లెక్స్,
Konala Bhagyalakshmi Reddy, M.A.
Vice-President: Telangana Marriage Links.
Cell: 9246960888. Whatsapp: 9866044439
NEW BRANCH: Dilsukhnagar, Shop No.3, Vedera complex,
Opp: Bus Depot, Dilsukhnagar, Ph: 7207930999, Whatsapp: 9701960229
bhagyalakshmireddymatrimoni@gmail.com

వధువు కావలెను

★ రెడ్డి రెండవ పెళ్ళి : 36Y, 6ft, B.E, BITSPILANI, Sr.Manager, USA 150K PA వరునికి తగిన వధువు కావలెను. 7207930999

★ రెడ్డి రెండవ పెళ్ళి : 42Y, 5'10", BE, SWE, USA, 130K PA, వరునికి తగిన వధువు కావలెను. 9030315599

★ రెడ్డి రెండవ పెళ్ళి : 37Y, 5'7", MS, SWE, USA, 78K PA, వరునికి తగిన వధువు కావలెను. 9248064777

★ రెడ్డి రెండవ పెళ్ళి : 34Y, 6ft, SWE, USA, 60K PA వరునికి తగిన వధువు కావలెను. 9246960888

★ రెడ్డి రెండవ పెళ్ళి : 35Y, MBA, Civil Contractor, 4L PM, Australia వరునికి తగిన వధువు కావలెను. 7207930999

★ రెడ్డి రెండవ పెళ్ళి : 38Y, 5'9", M.Sc, B.Ed, Govt Lecturer, 46,000 PM వరునికి తగిన వధువు కావలెను. 9030315599

★ రెడ్డి రెండవ పెళ్ళి : 36Y, 5'8", B.Sc, B.Ed, Govt, Teacher, 43,000 PM వరునికి తగిన వధువు కావలెను. 9248064777

★ రెడ్డి రెండవ పెళ్ళి : 42Y, 5'8", MA Govt, Employee, 40,000 PM వరునికి తగిన వధువు కావలెను. 9246960888

★ రెడ్డి రెండవ పెళ్ళి : 39Y, 5'8", MBA, SWE, 1.32 PM వరునికి తగిన వధువు కావలెను. 7207930999

★ రెడ్డి రెండవ పెళ్ళి : 37Y, 6'2", MBA, Business, 1L PM, 10Crores ఆస్తి గల వరునికి తగిన వధువు కావలెను. 9030315599

వరుడు కావలెను

★ రెడ్డి రెండవ పెళ్ళి : 31Y, 5'5'', B.Tech, SWE, USA, 120K PA వధువుకు వరుడు కావలెను. 9030315599

★ రెడ్డి రెండవ పెళ్ళి : 32Y, 5'4'', MS, SWE, USA, 1L PM వధువుకు వరుడు కావలెను. 7207930999

★ రెడ్డి రెండవ పెళ్ళి : 37Y, 5'5'', MBA, SWE, USA, 110K PA వధువుకు వరుడు కావలెను. 9246960888

★ రెడ్డి రెండవ పెళ్ళి : 33Y, 5'2", PG, MBA, SWE, USA, 80K PA, వధువుకు UK or USA వరుడు కావలెను. 9248064777

★ రెడ్డి రెండవ పెళ్ళి : 31Y, 5'4", D.Pharmacy, Cheif Executive Officer 10L PA వధువుకు వరుడు కావలెను. 9030315599

★ రెడ్డి రెండవ పెళ్ళి : 29Y, 5'5'', M.Sc, Teacher, 10,000 PM వధువుకు వరుడు కావలెను. 7207930999

★ రెడ్డి రెండవ పెళ్ళి : 30Y, 5'7'', MCA, SWE, 6L PA, వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888

★ రెడ్డి రెండవ పెళ్ళి : 29Y, 5'5'', MBA, SWE, 30,000 PM వధువుకు వరుడు కావలెను. 9248064777

★ రెడ్డి రెండవ పెళ్ళి : 27Y, 5'2", M.Pharmacy, Bank Employee, 15,000 PM వధువుకు వరుడు కావలెను. 9030315599

★ రెడ్డి రెండవ పెళ్ళి : 26Y, 5'4'', B.Tech, SWE, 6.5L PA వధువుకు వరుడు కావలెను. 7207930999

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో



అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి.

HEAD OFFICE: తార్నాక, షాప్ నెం.48, హుడా కాంప్లెక్స్,
Konala Bhagyalakshmi Reddy, M.A.
Vice-President: Telangana Marriage Links.
Cell: 9246960888. Whatsapp: 9866044439
NEW BRANCH: Dilsukhnagar, Shop No.3, Vedera complex,
Opp: Bus Depot, Dilsukhnagar,
Ph: 7207930999, Whatsapp: 9701960229
srisowbhagya.hyd@gmail.com

వధువు కావలెను

★ కాపు: 28Y, 5'11", B.Tech, S/W/E, 70,000 PM వరునికి వధువు కావలెను. 9246960888

★ మున్నూరుకాపు: 29Y, 5'8", B.Tech, S/W/E, 7Lakhs PA వరునికి వధువు కావలెను. 9248064777

★ పద్మశాలి: 27Y, 5'6", B.Tech, S/W/E, 8Lakhs PA వరునికి వధువు కావలెను. 9030315599

★ గౌడ్స్: 29Y, 5'9", M.Tech, S/W/E, 9Lakhs PA వరునికి వధువు కావలెను. 7207930999

★ ముదిరాజ్: 28Y, 5'5", MBA, Assistant Lead, 10 10Lakhs PA వరునికి వధువు కావలెను. 9246960888

★ గంగపుత్ర: 30Y, 5'6", B.Tech, S/W/E, 9Lakhs PA వరునికి వధువు కావలెను. 9248064777

★ యాదవ: 29Y, 5'11", B.Tech, S/W/E, 9Lakhs PA వరునికి వధువు కావలెను. 9030315599

★ నాయిబ్రాహ్మణ: 29Y, 5'11", MCA, S/W/E, 9.5Lakhs PA వరునికి వధువు కావలెను. 7207930999

★ హిందూమాల: 29Y, 5'8", B.Tech, S/W/E, 10Lakhs PA వరునికి వధువు కావలెను. 9246960888

★ హిందూమాదిగ: 26Y, 5'7", B.Tech, Central Govt Employee,25,000 PM వరునికి వధువు కావలెను. 9248064777

వరుడు కావలెను

★ కాపు: 26Y, 5'4", MBA, SAP Consultant, 30,000/- PM వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777

★ మున్నూరు కాపు: 24Y, 5'6", M.Tech, SWE, 7LPA వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888

★ పద్మశాలి: 24Y, 5'4", B.Tech, Bank Assistant Manager, 6LPA వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999

★ గౌడ్స్: 25Y, 5'6", B.Tech, Sr.Engineer, 12LPA వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599

★ ముదిరాజ్: 25Y, 5'2", B.Tech, Central Govt Employee, 30,000/- P.M వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777

★ గంగపుత్ర: 25Y, 5'4", MS, SWE, USA, 100KPA వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888

★ విశ్వబ్రాహ్మణ్స్: 28Y, 5'2", B.Tech, SWE, 6.2LPA వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999

★ నాయీబ్రాహ్మణ్స్: 27Y, 5'6", B.Tech, MBA, Manager, 40,000/- P.M వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599

★ హిందూ మాల: 30Y, 5'3", B.Tech, SWE, 8.2LPA వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777

★ హిందూ మాదిగ: 29Y, 5'2", M.A, SWE, 25,000/- P.M. వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888

4 లైన్ల ప్రకటనకు 400/-

ప్రతి అదనపు లైనుకు 100/-

గమనిక: "కళ్యాణమస్తు" ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటన దారులకు సంబంధించిన హామీలకు పత్రిక బాధ్యత వహించదు. ప్రకటనల అన్ని విషయాలలో వధూ వరులు, పెండ్లి పెద్దలే నిర్ణయాలు తీసుకోవాలి. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

కళ్యాణమస్తు

8-2-603/1/7, 8, 9, Krishnapuram, Road. No.10 Banjara Hills, Hyderabad - 500034.

80966 77819

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై|| లి||

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, abroad Matches Fast Settlement: (For Reddy's Only) (Telangana) Cont:K.C. Reddy, Address: 106, A.K. Enclave, Phase-II, 8-2-350, Road No.3, Banjara Hills (Near A.P.Furniture Mall), Hyd.

Ph: 9849321309 / 9347807015

Email: kcreddy43@gmail.com

వధువు కావలెను

★ Reddy/(Christian)/ B.Tech/ MS/ Now Businees (Builder) Hyd/ 27/5'10"/ 12Cr (Prop) 2 L/M-Rents *Cont: K.C. Reddy-Hyd. Ph:9849321309/ 9347807015.

★ Reddy/(Business) V.Smart/ 200Cr/ (Prop) Hyd/MBA/Very Smart boy *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph:9849321309/ 9347807015.

★ Reddy/MBBS/ MD (Gen-Med) 27/5'7 1/2" 5Cr *MS (Opth) 31/5'10"/ 10Cr *DM/29/ 5'11"/ 80Cr *MD (Paed) 28/5'9"/25Cr. *Cont: K.C. Reddy-Hyd. Ph:9849321309/ 9347807015.

★ Reddy/B.Tech/ MBA/ Business/ V.Smart/ 27/6'/ 100Cr * 31/5'9"/ 200Cr *33/6'/400Cr *29/ 5'8"/ 225Cr*Cont: K.C. Reddy-Hyd. Ph:9849321309/ 9347807015.

★ Reddy/ V.Big Business/ 31/5'10"/ 150Cr (Prop) B.Tech/ MBA *B.Tech (Civil) Builder/ 29/5'10"/40Cr *Cont: K.C. Reddy-Hyd. Ph:9849321309/ 9347807015

★ Reddy/ USA/ (Green Card) 28/5'8"/ 100K/ 40Cr (Prop) *Cont: K.C. Reddy-MAr-Bureau-B-Hills-Hyd. Ph:9849321309/ 9347807015

★ Reddy/ (Divercee) B.Tech/ 38/ 5'9"/ 60Cr/ Hyd/Big-Contractor/Big House in Banjarahills *Cont: K.C. Reddy -Hyd. Ph:9849321309.

★ Reddy/(Business) B.Tech/ MBA/ V.Smart boy/ 100Cr (Prop) 27/6feet. *Cont: K.C. Reddy -Mar- Bureau - Hyd. Ph:9849321309/ 9347807015.

★ Reddy/B.Tech (IIT)/ M.Tech (IIT) Ph.D USA/ 300K/ 32/6'/ 10Cr *VIT/ GMAT/ MBA/ (USA) (KELLY) 30/5'11"/ 180K * Cont: K.C. Reddy, Hyd. Ph:9849321309/9347807015.

★ Reddy/ B.Tech/ MBA/ USA/ 26/5'9"/ 75Cr *BS/USA/ 25/6'/150 Cr * MS/ 24/6'/ 40Cr * Cont: K.C. Reddy-Hyd.Ph:9849321309/9347807015.

★ Reddy/ B.Tech/MS/H1/USA *28/6'/ 200Cr * 28/5'11"/ 60 Cr *34/5'10"/70 Cr * 30/5'7"/150K/ 70 Cr *28/5'8"/100K/ 30 Cr *Cont: K.C. Reddy-Hyd. Ph:9849321309.

★ Reddy/(NLG) B.Tech/ MS/ Aus/30/5'8"/ 6L/M Rental income/ 25Cr(Prop) Hyd/ 75K *Cont: K.C.Reddy- Mar- Bureau-Banjarahills-Hyd. Ph:9849321309/ 9347807015.

★ Reddy/(Wgl) MBBS/ Res-Doc-USA/ 31/6'/ *Cont: K.C.Reddy-Mar-Bureau-Banjarahills-Hyd. Ph:9849321309/ 9347807015.

★ Reddy/R.R.Dist/ B.Tech/ MS (Australia) V.Smart (Aus-Citizen) 29/5'9"/ 30Cr (Prop) *Cont: K.C.Reddy- Mar- Bureau-Hyd. Ph:9849321309/ 9347807015.

★ Reddy/(US-Green Card) Medak/ B.Tech/ 95K/ 30Cr (Prop) 28/5'9"/ *Cont: K.C.Reddy- Mar- Bureau-Banjarahills-Hyd. Ph:9849321309/ 9347807015.

★ Reddy/R.R.Dist/ Business/ 34/ 5'5"/ 60Cr (Prop) Hyd - Good factory *Cont: K.C.Reddy- Mar- Bureau-Hyd. Ph:9849321309/ 9347807015.

★ Reddy/R.R.Dist/Business/ Builder/ 29/5'10"/ 40Cr (Prop) Hyd. *Cont: K.C.Reddy- Mar- Bureau-Banjarahills-Hyd. Ph:9849321309/ 9347807015.

★ Reddy/(WGL) B.Tech/ MBA (USA) 26/5'9"/ 75 Cr- Fr-Big Contractor- in Hyd *Cont: K.C.Reddy- Mar- Bureau-Hyd. Ph:9849321309/ 9347807015.

★ Reddy/(NZB) BS / USA/ 25/ 6/150Cr-Fr big- Business Man- Hyd *Cont: K.C.Reddy- Mar- Bureau-Banjarahills-Hyd. Ph:9849321309/ 9347807015.

★ Reddy/Business/ 31/5'9"/ 200Cr *B.Tech MBA *30/5'8"/200Cr* 30/5'10"/ 200Cr *Cont: K.C.Reddy- Mar- Bureau-Banjarahills-Hyd. Ph:9849321309/ 9347807015.

వరుడు కావలెను

★ Reddy/M.Tech/ Most beautiful/ 33/5'4"/ 4Cr (Prop) her Share *SWE/ 24/5'4"/ *Pharm-D/ 27/5'5"/4Cr *Cont: K.C. Reddy -Hyd. Ph:9347807015.

★ Reddy/BBA/ 20/ 5'8"/ 30Cr *B.Tech/ 22/5'5"/ 10Cr *26/ 5'3"/ 10Cr *M.Phar/ 28/ 5'6"/ 10Cr* 23/ 5'3"/ B.Tech/ 10Cr *26/5'5"/ 10Cr *Cont: K.C.Reddy-Hyd. Ph:9849321309.

★ Reddy/B.Tech/ SWE/ 28/ 5'5"/ 1Cr *27/5'4"/ 6Cr *27/5'7"/ 50L *25/5'3"/ 3Cr *28/5'4 1/4"/ 10Cr * 27/5'5"/ 20Cr *Cont: K.C.Reddy-Hyd. Ph:9849321309/9347807015.

★ Reddy/B.Com/ MBA (USA) Now INDIA/ 25/5'7 1/2/10Cr (Prop)/ Needs India or USA - boys *Cont: K.C. Reddy -Hyd. Ph:9849321309.

★ Reddy/B.Tech/ SWE/ Hyd/ 10L/Yr/ 26/5'4"/ 5Cr (Prop) *Cont: K.C.Reddy-Mar-Bureau-Banjarahills-Hyd. Ph:9849321309/ 9347807015.

★ Reddy/ MBBS/ Most Beautiful/ 22/5'5"/ 30Cr (Prop) *Cont K.C. Reddy-Mar-Bureau-Road-No3 B-Hills-Hyd. Ph: 9849321309.

★ Reddy/ B.Tech/ MS/ Most Beautiful/ 26/5'3"/ 50Cr (Prop) *Cont K.C. Reddy -Mar- Bureau- Road - No - 3- B-Hills-Hyd. Ph: 9347807015.

★ Reddy/ B.Tech/ MS/ 26/5'3"/ 150Cr *26/5'3 1/2"/ 40Cr/ 28/5'5"/ 40Cr *26/5'7"/ 30Cr *28/5'4"/ 30Cr *27/5'6"/ 100Cr *Cont K.C. Reddy - Hyd. Ph: 9849321309/9347807015.

★ Reddy/ B.Tech/ (IIT) MS/ USA *30/5'5"/ 200K/ 15Cr *29/5'4"/ 180K *27/5'4" *26/5'7"/ 30Cr *27/5'2" /5Cr *27/5'5" *Cont K.C. Reddy - Hyd. Ph: 9849321309/9347807015.

★ Reddy/ MBBS/ Res-Doc-USA *26/5'7"/ 50Cr *26/5'4"/ 120Cr* 27/5'7"/ 10Cr *29/5'3" *29/5'5"/ 10Cr* 30/5'4" *Cont K.C. Reddy - Hyd. Ph: 9849321309/9347807015.

★ Reddy/ MBBS/ PG *28/5'3" (SUR)/ 27/5'6"/ GM/ 29/5'3" / (Rad) *30/5'6" / (DER) *28/5'8"/ GM *29/5'4" /GY *28/5'4" ENT *26/5'5" (Path) * Cont: K.C. Reddy-Hyd. Ph:9849321309/ 9347807015.

★ Reddy/ RICH *B.Tech/ 27/5'6" /100Cr 30/5'2 1/2"/ 100 Cr * 28/5'7"/50 Cr *28/5'3"/20Cr * 28/ 5'5"/40 Cr * 29 / 5'3'/ 30Cr* Cont: K.C. Reddy, Hyd. Ph:9849321309/9347807015.

★ Reddy/ Rich * B.Tech/ 26/5'5"/ 10Cr *27/ 5'5"/ 25Cr *27/5'2" /20Cr * 27/5'5"/20Cr *28/5'3"/20Cr *26/5'6"/30Cr *20/5'8"/30Cr *Cont K.C. Reddy - Hyd. Ph: 9849321309/9347807015.

★ Reddy/ (divercee) Most beautiful/ 26/5'3"/ BBA/ 10Cr *32/5'6"/ M.Tech/20Cr *28/ 5'6"/ 25Cr/ B.Tech *31/5'2 1/2"/10Cr *Cont K.C. Reddy - Hyd. Ph: 9347807015.

★ Reddy/ B.Tech/ 21/ 5'5"/10 Cr * 20/5'8"/ 30 Cr * 24/ 5'4"/ 50 Cr *BDS/ 30/5'3"/ 100Cr *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph:9849321309/ 9347807015.

★ Reddy/B.Tech/IIT/BITS/India Job*29/5'6"/12L/Y*25/5'9"*28/ 5'3" *Cont K.C.Reddy-Hyd. Ph:9849321309/9347807015

★ Reddy/USA-CITIZEN *Doctors/25/5'5"/ 100Cr *25/5'7"/50Cr *28/5'5"/10Cr*30/5'2"/ 10Cr*Engineer/22/5'6"*32/5'5"*Cont K.C.Reddy-Hyd. Ph:9849321309


★ Reddy/Catholic.H1/USA*B.Tech/ MS/25/5'7"/30Cr*27/5'6"*34/5'4"* IND/ 23/5'5"/15Cr*27/5'4" *Cont K.C.Reddy-Hyd. Ph:9849321309/9347807015

★ Reddy/B.Tech/Working/Hyd*B.Tech (CBIT)M.Tech IIT/26/5'4"/14 L/Y/2Cr*25 /5'5"/10Cr*27/5'5"*26/5'7"*28/5'5"/12/yr" *Cont K.C.Reddy-Hyd. Ph:9849321309

★ Reddy/Divercee USA *B.Tech/27/ 5'2"/ 4Cr *30/5'6"/4Cr*40/5'5" *34/5'3"/ 10Cr*31/5'5" *36/5'2" *Cont K.C. Reddy -Hyd. Ph:9849321309/9347807015

నమస్తే తెలంగాణ కళ్యాణమస్తు

...మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు



పోలీస్‌శాఖలో ఏడుగురు

ఏవోలకు పదోన్నతి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్ర పోలీస్‌శాఖలో వివిధ విభాగాల్లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు (ఏవో)గా పనిచేస్తున్న ఏడుగురికి చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లుగా పదోన్నతితో పాటు పోస్టింగ్ ఇస్తూ హోంశాఖ ముఖ్య కార్యదర్శి రాజీవ్ త్రివేదీ ఉత్తర్వులు విడుదలచేశారు. పదోన్నతి పొందినవారిలో మహమూదా బేగం (హైదరాబాద్ సిటీ పోలీస్), ఎంబీ మల్లిక (రాచకొండ), ఎం.శ్రీనివాసమూర్తి (సైబరాబాద్), టీ శ్రీనివాసశాస్త్రి (ఇంటెలిజెన్స్), ఎల్ సువర్ణ (టీఎస్ఎస్పీ), ఎస్ పార్వతిరెడ్డి (ఎస్టాబ్లిష్‌మెంట్, డీజీపీ ఆఫీస్), మహ్మద్ అబ్దుల్ రజాక్ (రిక్రూట్‌మెంట్, ట్రైనింగ్) ఉన్నారు.

ఆరుగురికి

డీఈవోలుగా పదోన్నతి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: పాఠశాల విద్యాశాఖలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఆరుగురికి జిల్లా విద్యాధికారులుగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పదోన్నతులతోపాటు పోస్టింగ్ ఇస్తూ శనివారం జీవో విడుదల చేసింది. పీ మదన్‌మోహన్‌కు ఖమ్మం డీఈవో, ఎస్ఎస్ఏ పీవోగా పోస్టింగ్ ఇచ్చారు. పీ సరోజినికి నల్లగొండ డీఈవోగా, ఎస్ఎస్ఏ పీవోగా, బీ వెంకటనర్సమ్మకు హైదరాబాద్ డీఈవో, ఎస్ఎస్ఏ పీవోగా, ఎం దీపికకు కరీంనగర్ డీఈవో, ఎస్ఎస్ఏ పీవోగా, ఈ విజయలక్ష్మికి సంగారెడ్డి డీఈవో, ఎస్ఎస్ఏ పీవోగా, సీహెచ్ శివరామ్‌ప్రసాద్‌కు ఆదిలాబాద్ డీఈవో, ఎస్ఎస్ఏ పీవోగా పదోన్నతి కల్పిస్తూ పోస్టింగ్ కూడా ఇచ్చారు.

25 వరకు ఎల్జీపోస్టుల దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్-2 పోస్టులకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మరో అవకాశం కల్పిస్తున్నట్టు సైతం పరిగణనలోకి తీసుకుంటున్నట్టు టీఎస్‌పీఎస్సీ తెలిపింది. ఈ నెల 25వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్టు కమిషన్ కార్యదర్శి శనివారం తెలిపారు.

ఏపీలో మిత్రపక్షాల

మధ్య మాటలయుద్ధం

■ దూకుడు పెంచిన వీర్రాజు

అమరావతి, నమస్తే తెలంగాణ: కేంద్ర బడ్జెట్ తర్వాత ఏపీలో మిత్రపక్షాలైన టీడీపీ, బీజేపీ మధ్య పరస్పర విమర్శల దాడి పెరిగింది. బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు శనివారం దూకుడు పెంచారు. రాజీనామాల పేరుతో టీడీపీ, వైసీపీ డ్రామాలాడుతున్నాయంటూ విమర్శించారు. పార్టీ ఏపీలో ఎదుగుతుంటే టీడీపీ దీనులు పట్టుకుంటున్నారు. కేంద్రం ఇవ్వాల్సింది ఇచ్చేసిందని, ఎవరో సంఘాలు పెట్టి నంత మాత్రాన ఒరిగేదేమీలేదని పవన్‌కల్యాణ్ గురించి పరోక్షంగా ప్రస్తావించారు. విభజన బిల్లు అమలు గడువు 2020 వరకు ఉన్నదని, ఇప్పుడే ఉద్యమం ఎందుకని ప్రశ్నించారు. ఏపీకి తాము ఇంకేమీ బాకీ ఉన్నామో సీఎం చంద్రబాబు చెప్పాలని డిమాండ్‌చేశారు.

న్యాయం జరిగేవరకు

పోరాటం: చంద్రబాబు

అమరావతి, నమస్తే తెలంగాణ: కేంద్రం వైఖరి తప్పుగాను శిక్ష అనుభవిస్తున్నామని, హేతుబద్ధతలేని విభజనతో ఏపీ ప్రజలు నష్టపోయారని, తెలుగుజాతికి అన్యాయం జరిగితే ఊరుకోబోమని ఏపీ సీఎం చంద్రబాబు హెచ్చరించారు. రాష్ట్రానికి న్యాయం చేస్తారన్న భావనతో బీజేపీతో పొత్తుపెట్టుకున్నట్టు చెప్పారు. గుంటూరు జిల్లా కాజాని జేఎన్టీయూ భవనాల శంకుస్థాపన సభలో శనివారం ఆయన మాట్లాడుతూ విభజన హామీలను నెరవేర్చాలని కోరుతూ 29సార్లు ఢిల్లీకి వెళ్లినా, కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి సరైన కేటాయింపులు లేవని విమర్శించారు. విభజన చట్టంలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాల్సిందేనని డిమాండ్‌చేశారు. పోరుగు రాష్ట్రాలతో సమానంగా ఎదిగేవరకు న్యాయం చేయాలని కేంద్రాన్ని కోరారు. ఏపీకి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు.

డైసన్ కొత్త ఉత్పత్తులు


హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఇంగ్లండ్‌కు చెందిన ప్రముఖ టెక్నాలజీ సంస్థ డైసన్ కార్డ్ ఫ్రీ వాక్యూమ్ క్లీనర్లు, ఎయిర్ ప్యూరిఫయర్లు సహా ఇతర ఉత్పత్తులను శనివారం మార్కెట్లోకి విడుదల చేసింది. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చినట్టు సంస్థ వ్యవస్థాపకుడు, చీఫ్ ఇంజనీర్ జేమ్స్ డైసన్ వెల్లడించారు. దేశంలో సింగిల్ బ్రాండ్ రిటైల్ ద్వారా అనుమతి పొందిన నేపథ్యంలో హైదరాబాద్ సహా దేశంలోని మిగతా మెట్రో నగరాల్లో ఒకే రోజున విడుదలచేసినట్టు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లిలో నిర్వహిస్తున్న ఆయుష్య హోమం

ఎర్రవల్లిలో 64 జంటలతో ఆయుష్య హోమం

గజ్వేల్, నమస్తే తెలంగాణ: సీఎం 64వ పుట్టిన రోజు సందర్భంగా శనివారం కేసీఆర్ దత్తత గ్రామం సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లిలో ఆయుష్య హోమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన 64 జంటలు ఉదయం 9 నుంచి 2గంటల దాకా హోమాన్ని నిర్వహించాయి. ముందుగా పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. 40క్రైస్తవ కుటుంబాలు చర్చిలో కేక్ కట్ చేసి ప్రార్థనలు చేశాయి. ముస్లింలు మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. సీఎం కేసీఆర్ నిండు నూరేండ్లు ఆరోగ్యంగా ఉండాలని వేడుకున్నారు. నాచగిరి క్షేత్రంలో నిర్వహించిన హోమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ భూంరెడ్డి పాల్గొన్నారు.



మంచిర్యాల జిల్లా దండేపల్లిలోని కేసీఆర్ ఆలయంలో అభిమాని గుండ రవీందర్ పూజలు నిర్వహించారు. సరిగ్గా రెండేండ్ల క్రితం ఆయన కేసీఆర్‌కు గుడి కట్టించి పూజలు చేస్తున్నారు. సీఎం కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా శనివారం క్షీరాభిషేకం చేశారు. - దండేపల్లి



సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్దగుండవెల్లిలోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న గురువు నక్కల పున్నారెడ్డి దంపతులు



సిద్దిపేట జిల్లా దుబ్బాక ప్రభుత్వ దవాఖానలో శనివారం నిర్వహించిన ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే రామలింగారెడ్డితో కలిసి కేక్ కట్‌చేస్తున్న కేసీఆర్ గురువు గన్నె బాల్‌రెడ్డి.

టీఆర్ఎస్‌లో కొనసాగుతున్న చేరికలు



కామారెడ్డి జిల్లా బోనాల్ గ్రామంలో టీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి

నమస్తే తెలంగాణ, నెట్‌వర్క్: టీఆర్ఎస్‌లో వివిధ పార్టీల నుంచి చేరికలు కొనసాగుతున్నాయి. సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా శనివారం కూడా పలువురు పార్టీలో చేరారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో వంద మందికి పైగా గంగపుత్ర కులస్తులు మంత్రి జోగు రామన్న సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. వికారాబాద్ జిల్లా బొంరాస్‌పేట మండలం మెట్లకుంట, బుర్రితండాలకు చెందిన వందమంది కాంగ్రెస్, టీడీపీ కార్యకర్తలు మంత్రి హరీశ్‌రావు పర్యటన సందర్భంగా టీఆర్ఎస్‌లో చేరగా, ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం బోనాల్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు.







కేసీఆర్ బర్త్‌డే సందర్భంగా సూర్యాపేటలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల లబ్ధిదారులతో కలిసి కేక్ కట్‌చేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి.. ఖమ్మంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆదిలాబాద్‌లో మంత్రి జోగు రామన్న

కార్యసాధకుడికి జేజేలు

ఊరూరా ఘనంగా సీఎం కేసీఆర్ జన్మదిన వేడుక

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను శనివారం ఊరూరా ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆయా సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందిన వారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవా కార్యక్రమాలను నిర్వహించారు. వేడుకల్లో భాగంగా కేకులు కట్‌చేశారు. కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకాలు నిర్వహించారు. రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలతోపాటు ఆలయాల్లో పూజలు చేశారు. ఆదిలాబాద్‌లో మంత్రి జోగు రామన్న, సూర్యాపేటలో మంత్రి జగదీశ్‌రెడ్డి, ఖమ్మం జిల్లా కూసుమంచిలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వికారాబాద్ జిల్లా బొంరాస్‌పేట మండలం మెట్లకుంట, మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేటలో మంత్రులు హరీశ్‌రావు, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. నారాయణపేటలో మంత్రులతోపాటు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ భాస్కర్, ఎమ్మెల్యేలు రాజేందర్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, చిట్టెం రాంమోహన్‌రెడ్డి, టీఆర్ఎస్ ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు బాద్మి శివకుమార్, టీఆర్ఎస్ నాయకుల మధ్య కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. పెద్దపల్లిలో రాజస్థాన్ రాష్ట్ర మంత్రి హరీశ్ కుమరవత్, మాజీ మంత్రి రాజేందర్ గెలోతు పాల్గొన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరు మండలాల్లో యువతకు క్రీడా పోటీలు ఏర్పాటు చేశారు. వరంగల్ అర్బన్ జిల్లా భీమారంలోని చింతగట్టులో రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతారావు, ఆగ్రోస్ చైర్మన్ లింగంపల్లి కిషన్‌రావు కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి, కేక్ కట్ చేశారు. కరీంనగర్‌లో ఎంపీ బీ వినోద్‌కుమార్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, జెడ్పీ అధ్యక్షురాలు ఉమ, ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కశిరెడ్డి నారాయణరెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో వేడుకలు నిర్వహించారు. జోగుళాంబ గద్వాలలో జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, ఇటిక్యాల మండలం ఉదండాపురంలో మాజీ ఎంపీ మంద జగన్నాథం వేడుకలు నిర్వహించారు.



వరంగల్ అర్బన్ జిల్లా చింతగట్టులో కిషన్‌రావుకు కేక్ తినిపిస్తున్న ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతారావు





పెద్దపల్లిలో కేక్‌కట్ చేస్తున్న రాజస్థాన్ మంత్రి హరీశ్ కుమారవత్, మాజీ మంత్రి రాజేందర్ గెలోతు.. కరీంనగర్‌లో ఎంపీ బీ వినోద్‌కుమార్..

యాదాద్రి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి, నమస్తేతెలంగాణ: రాష్ట్రంలోనే అతిపెద్ద నృసింహ క్షేత్రమైన యాదాద్రిలో 11రోజులపాటు జరిగే బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. స్వస్తీవాచనం నిర్వహించి జాతరకు అంకురార్పణ చేశారు. అర్చకులు, వేదపండితులు, యాజ్ఞీకుల వేదఘోషలో విశ్వక్సేనుడి ఆరాధనతో తొలిపూజ నిర్వహించారు. శ్రీలక్ష్మీ నరసింహుడిని ఉత్సవ మండపంలో అధిష్ఠింపజేసి ఉత్సవ కైంకర్యాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఆలయాన్ని విశేష పుష్పాలతో అలంకరించారు. నవవిధ శోభితుడు... నరమృగ తేజుడైన యాదాద్రీశుడి ఉత్సవాలకు సాయంత్రం అంకురార్పణ, మృత్సంగ్రహణం జరిపారు. కార్యక్రమంలో రాచకొండ సీపీ మహేశ్ భగవత్, యాదాద్రి కలెక్టర్ అనితారామచంద్రన్, జాయింట్ కలెక్టర్ రవినాయక్, ఈవో గీత, అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి, యాదాద్రి డీసీపీ రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆదివారం ఉదయం 11గంటలకు ధ్వజారోహణం, సాయంత్రం 6 గంటలకు భేరీ పూజ, దేవతాహ్వానం, హవనం నిర్వహిస్తారు.

కాకతీయ పిల్లర్ల స్థాపన ప్రారంభం

యాదాద్రి ప్రధానాలయ నిర్మాణ పనుల్లో అత్యంత ప్రాధాన్యత కలిగిన మొదటి అంతస్తు పనులు బ్రహ్మోత్సవాల మొదటి రోజు ప్రారంభించారు. మొదటి అంతస్తులో 12 కాకతీయ పిల్లర్లను స్థాపించనున్నారు. సీఎం కేసీఆర్ ఈనెల 24న యాదాద్రి రానున్నందున అప్పటివరకు పూర్తి చేయాలని లక్ష్యంతో పనులు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో స్తపతులు సుందర్‌రాజన్, డాక్టర్ ఆనందాచారి వేలు, మొగిలి మోతీలాల్ పాల్గొన్నారు.



యాదాద్రీశుడి బ్రహ్మోత్సవాల ప్రారంభం సందర్భంగా తొలిపూజలో పాల్గొన్న కలెక్టర్ అనితారామచంద్రన్, జేసీ రవినాయక్, ఈవో గీత, సీపీ మహేశ్ భగవత్ తదితరులు

రిమ్స్‌లో నాణ్యమైన వైద్య సేవలు

కేంద్ర మంత్రి హన్స్‌రాజ్ కితాబు

ఎదులాపురం: ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ వైద్యశాలలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి హన్స్‌రాజ్ గంగారాం ఆహీర్ కితాబిచ్చారు. ఆదిలాబాద్ జిల్లాలో రూ.150 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ వైద్యశాల పనులను శనివారం ఆయన పరిశీలించారు. పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రిమ్స్ ఆవరణలో కలెక్టర్ దివ్య దేవరాజన్‌తో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ ఎక్స్‌రే, సిటీస్కాన్ పరికరాలను పరిశీలించి వైద్యులతో మాట్లాడారు. మారుమూల జిల్లాకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. 'సబ్‌కా సాత్', 'సబ్‌కా వికాస్'.. నినాదంతో ప్రధాని ముందుకు సాగుతున్నారన్నారు.



ఆదిలాబాద్ రిమ్స్ ఆవరణలో చెత్తాచెదారాన్ని శుభ్రం చేస్తున్న కేంద్రమంత్రి

విద్యుత్ వాహనాలదే భవిష్యత్



పుదుచ్చేరిలో నిర్వహించిన ఎస్సార్పీసీ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ డీ ప్రభాకర్‌రావు

- 2030 నాటికి ప్రజారవాణాలో 100 శాతం.. వ్యక్తిగత వాహనాల్లోనూ 40 శాతం అవే
- దక్షిణాది విద్యుత్ సంస్థల సమావేశంలో ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: దేశంలో విద్యుత్ వాహనాల (ఎలక్ట్రికల్ వెహికిల్స్) పరిశ్రమ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నదని, దీనికి తగినట్టుగా విద్యుత్ సంస్థలు సంసిద్ధంగా కావాలని దక్షిణాది విద్యుత్ సంస్థల సంఘం (సదరన్ రీజినల్ పవర్ కమిటీ- ఎస్సార్పీసీ) చైర్మన్, తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ డీ ప్రభాకర్‌రావు పిలుపునిచ్చారు. పుదుచ్చేరిలో నిర్వహించిన రెండురోజుల ఎస్సార్పీసీ 33వ సదస్సులో ఆయన శనివారం అధ్యక్షోపన్యాసం చేశారు. సదస్సులో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యుత్ సంస్థల అధికారులు వెలిబుచ్చిన అభిప్రాయాలు, సమస్యలు, అంశాలపై స్పందించారు. కాలుష్యాన్ని బాగా తగ్గించడానికి, పర్యావరణ పరిరక్షణకు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు ఎకో ఫ్రెండ్లీ వాహనాల వాడకాన్ని ప్రోత్సహిస్తున్నాయని, భారత దేశంలో కూడా విద్యుత్ వాహనాల పరిశ్రమ బాగా అభివృద్ధి చెందుతున్నదని ప్రభాకర్‌రావు తెలిపారు. 2030 నాటికి ప్రజారవాణా వ్యవస్థలో నూటికి నూరు శాతం, వ్యక్తిగత వాహనాల్లో 40 శాతం వరకు విద్యుత్ వాహనాల వినియోగం ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఆయన వివరించారు. పెట్రోల్ పంపుల మాదిరిగానే వాహనాలకు విద్యుత్ చార్జింగ్ సదుపాయాలను త్వరితంగా విస్తృతస్థాయిలో ఏర్పాటుచేయాలని డిమాండ్ ఆటోమొబైల్ పరిశ్రమల నుంచి విద్యుత్ సంస్థలకు ఉండనిది. దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యుత్ సంస్థలు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన బొగ్గు నిల్వలు చాలినంత లేకపోవడం వల్ల ఇబ్బంది కలుగుతున్న విషయాన్ని కేంద్ర విద్యుత్ సంస్థ (సీఈఏ)కు తెలిపామని ప్రభాకర్‌రావు చెప్పారు. గ్రిడ్ ఆపరేషన్లకు సంబంధించి సైబర్ నేరాలు జరుగుతున్నాయని, వీటిపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

రాష్ట్రంలో 24 గంటల విద్యుత్‌కు ప్రశంసలు

తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేయడంపై దక్షిణ ప్రాంత విద్యుత్ కమిటీ సమావేశం హర్షం వ్యక్తంచేసింది. సమావేశానికి ఆతిథ్యమిచ్చిన నైవేలీ లిగ్నైట్ కార్పొరేషన్ డైరెక్టర్ తంగ పాండ్యన్ తన ప్రారంభ ఉపన్యాసంలోనే తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. రైతులకు ఇది ఎంతగానో ఉపయోగకరమని అభినందించారు. తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్, పుదుచ్చేరి, రైల్వేస్, కోల్ ఇండియా, పీజీసీఐఎల్ నుంచి వచ్చిన ప్రతినిధులు కూడా తమ అభినందనలు తెలిపారు. తెలంగాణలో 3200 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఉందని, 2018-19 లో మరో 1800 మెగావాట్లు అదనంగా సమకూరుతుందని సీఎండీ ప్రభాకర్‌రావు చెప్పారు.

67 మందికి ప్రిన్సిపాళ్లుగా పదోన్నతులు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న 67 మంది జూనియర్ లెక్చరర్లకు ప్రిన్సిపాళ్లుగా ఇంటర్మీడియట్ విద్యాశాఖ పదోన్నతులను కల్పించింది. జోన్ ఐదులో 43 మంది, జోన్ ఆరులో 18 మంది, హైదరాబాద్ సిటీ జోన్‌లో ఆరుగురు జూనియర్ లెక్చరర్లకు ప్రిన్సిపాళ్లుగా పదోన్నతులు ఇచ్చారు. ప్రభుత్వ నిర్ణయంపై పదోన్నతులు పొందిన ప్రిన్సిపాళ్లు హర్షం వ్యక్తంచేశారు.

నేడు హైదరాబాద్‌కు శ్రీలంక ప్రధాని

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: శ్రీలంక ప్రధాని రానిల్ విక్రమ్‌సింఘే దంపతులు ఆదివారం హైదరాబాద్ పర్యటనకు రానున్నారు. వారు నగరంలో మూడురోజులపాటు పర్యటించనున్నారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ ఏర్పాట్లు చేసింది.



శనివారం హైదరాబాద్‌లో ఎర్రజొన్న కొనుగోళ్లపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

రేపటి నుంచి ఎర్రజొన్న కొనుగోళ్లు

- మొదటిదశలో ఐదు కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- క్వింటాల్‌కు రూ.2,300 చొప్పున చెల్లింపు
- వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఎర్రజొన్న రైతులు తమ పంటను అమ్ముకొనేందుకు అంతాసిద్ధమైంది. సోమవారం నుంచి క్వింటాల్‌కు రూ.2,300 చెల్లించి మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వం ఎర్రజొన్నలు కొనుగోలు చేయనున్నది. ఇందుకోసం ఐదు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేస్తున్నట్టు వ్యవసాయశాఖమంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. అవసరం మేరకు కొనుగోలు కేంద్రాలను పెంచనున్నట్టు తెలిపారు. నిజామాబాద్, ఆర్మూర్, వేల్పూర్, కమ్మరపల్లి, బాల్కొండ వ్యవసాయమార్కెట్ కమిటీల్లో ఈ కేంద్రాలను ఏర్పాటుచేస్తున్నట్టు చెప్పారు. ఎర్రజొన్నల కొనుగోలు విధివిధానాలపై మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో వ్యవసాయ, మార్క్‌ఫెడ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని మూడుజిల్లాల్లో రైతులు ఎర్రజొన్నను సాగుచేస్తున్నారని, ఈ ఏడాది యాభైవేల ఎకరాల్లో ఈ పంట సాగైందని చెప్పారు. ఏఈవోలు గ్రామాల్లో పర్యటించి, రైతులు సాగుచేసిన పంటలను పరిశీలించి విస్తీర్ణం, దిగుబడి ఆధారంగా రైతులకు టోకెన్లు జారీచేస్తారని తెలిపారు. టోకెన్‌లో పేర్కొన్న తేదీ ఆధారంగా రైతులు తమ సరకును కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా ఏర్పాట్లుచేయాలని అధికారులకు మంత్రి సూచించారు. రైతులు ఈ ఏడాది పండించిన పంటను మాత్రమే మార్క్‌ఫెడ్ కొనుగోలు చేస్తుందని, గత ఏడాది నిల్వలకు కొనుగోలు చేసేదిలేదని మంత్రి పోచారం స్పష్టంచేశారు. ఇతర రాష్ట్రాల నుంచి ఎర్రజొన్నల దిగుమతులను అనుమతించవద్దని అధికారులను ఆదేశించారు. సమావేశంలో వ్యవసాయశాఖ ముఖ్యకార్యదర్శి సీ పార్థసారథి, కమిషనర్ డాక్టర్ ఎం జగన్ మోహన్, ఏడీ విజయ్‌కుమార్, మార్క్‌ఫెడ్ జీఎం రాములు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఇంటర్ పరీక్షలు

- ప్రైవేటు విద్యాసంస్థలది బెదిరింపు ధోరణి: ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఇంటర్ పరీక్షలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం లేదని ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పీ మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం లేదని ఇంటర్ పరీక్షలను బహిష్కరించాలని కేజీ టు పీజీ ప్రైవేటు విద్యాసంస్థల జేఏసీ నాయకులు నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. మోడల్ స్కూళ్లు, గురుకుల విద్యాసంస్థలు, కేజీబీవీల్లో పరీక్షలను షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తామని ఆయన చెప్పారు.

పదిమంది ఇంజినీర్లపై చర్యలకు రంగం సిద్ధం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: నాగార్జునసాగర్ ఆధునీకరణ పనుల్లో అవకతవకలను సంబంధించి నీటిపారుదలశాఖలో పలువురు ఇంజినీర్లపై చర్యలకు రంగం సిద్ధమైంది. రూ.24 కోట్ల విలువైన ఒక ప్యాకేజీ పనుల్లో నిర్మాణ లోపాలతోపాటు గడువులోగా పనులు ముగియకపోవడంపై విజిలెన్స్ విభాగం విచారణ చేపట్టింది. దీనికి సంబంధించిన నివేదికను ఇటీవల ప్రభుత్వానికి సమర్పించింది. దానిని పరిశీలించిన నీటిపారుదలశాఖ అవకతవకలు వాస్తవమని తేలడంతో పది మంది ఇంజినీర్లకు చార్జీ మెమో జారీచేయాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసినట్టు తెలిసింది.

వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులిచ్చాం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: వీధి వ్యాపారులకు గుర్తింపుకార్డులు జారీ చేసినట్టు ఉమ్మడి హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం నివేదించింది. హైదరాబాద్‌తోపాటు ఇతర పట్టణ ప్రాంతాల్లోని మొత్తం 67,313 మంది వీధి వ్యాపారులు వెండింగ్ లైసెన్స్‌లు జారీచేయనున్నట్టు పురపాలకశాఖ సంయుక్త కార్యదర్శి వీ వెంకటేశ్వర్లు హైకోర్టులో ప్రమాణపత్రాన్ని సమర్పించారు. వ్యాపారుల జీవనాధారానికి ఇబ్బంది కలుగకుండా చర్యలు చేపడుతున్నామని అందులో పేర్కొన్నారు.

పతక విజేతలకు ఘన సన్మానం



క్రీడాకారులను సన్మానిస్తున్న రాష్ట్ర క్రీడా మంత్రి పద్మారావు, సాట్స్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు

కొత్త పాలసీ తీసుకొస్తామన్న మంత్రి పద్మారావు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ ఆట ప్రతినిధి: రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదినం సందర్భంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలతో రాణించిన 350 మంది క్రీడాకారులను రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ(సాట్స్), రాష్ట్ర ఒలింపిక్ సంఘం శనివారం ఎల్బీ స్టేడియంలో ఘనంగా సన్మానించాయి. రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి పద్మారావు గౌడ్, సాట్స్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బీవీ పాపారావు, జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రకాశ్, బెవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ దేవీప్రసాద్, గ్రంథాలయ సంస్థల చైర్మన్ అయాచితం శ్రీధర్, ఫిల్మ్ డెవలప్‌మెంట్ చైర్మన్ రామ్మోహన్‌రావు, సాట్స్ ఎండీ దినకర్‌బాబు, రాష్ట్ర ఒలింపిక్ సంఘం అధ్యక్షులు రంగారావు, కార్యదర్శి ప్రేమ్‌రాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొని సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. మంత్రి పద్మారావు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని స్థాయిల క్రీడాకారులకు ఆర్థిక సహాయం అందే విధంగా కొత్త పాలసీని రూపొందించామన్నారు. రాష్ట్రంలో క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ప్రయత్నం జరుగుతున్నదని తెలిపారు. సాట్స్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌ను ఆదర్శంగా తీసుకుని క్రీడాకారులందరూ అత్యున్నత స్థాయికి ఎదుగాలని ఆకాంక్షించారు.


గత నెలలో కురుక్షేత్రలో జరిగిన 55వ జాతీయ రోలర్ హాకీ టోర్నమెంట్ సీనియర్ మహిళల విభాగంలో కాంస్య పతకం సాధించిన తాళ్ల శ్రియను అభినందిస్తున్న రాష్ట్రక్రీడా మంత్రి పద్మారావు.

సిరీస్‌పై గురి

■ నేడు భారత, దక్షిణాఫ్రికా మహిళల మూడో టీ20


మ.1.15 నుంచి సోనీ టెన్-1, టెన్-3లో

జొహన్నెస్‌బర్గ్: భారత పురుషుల క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించిన సఫారీ గడ్డపై మహిళల టీమ్ కూడా సరికొత్త రికార్డుకు అడుగుదూరంలో ఉంది. ఇప్పటికే వన్డే సిరీస్ గెలిచిన టీమ్‌ఇండియా పొట్టి ఫార్మాట్‌లోనూ తనదైన ముద్ర వేయాలని తహతహలాడుతున్నది. ఆదివారం జరిగే కీలకమైన మూడో టీ20లో దక్షిణాఫ్రికాతో అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధమైంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో హర్మన్‌సేన 2-0 ఆధిక్యంలో కొనసాగుతున్నది. ఈ మ్యాచ్‌లో టీమ్‌ఇండియా గెలిస్తే ఒకే పర్యటనలో రెండు సిరీస్ (వన్డే, టీ20)లు గెలిచిన తొలి భారత జట్టుగా రికార్డులకెక్కుతుంది. తుది జట్టు విషయానికొస్తే.. ఈ మ్యాచ్ కోసం భారత్ ఎలాంటి మార్పులు చేయడం లేదు. ఖాయం.గాయపడ్డ జులన్ స్థానంలో సీనియర్ ప్లేయర్ రుమేలిధర్‌కు అవకాశం ఇచ్చారు.ఆరేండ్ల తర్వాత జట్టులోకి వచ్చిన ఆమెకు తుది జట్టులో చోటు దక్కుతుందో లేదో చూడాలి.

చెన్నై ఓపెన్ రన్నరప్ బాంబ్రీ


బాంబ్రీ

చెన్నై: భారత టెన్నిస్ ఆటగాడు యూకీ బాంబ్రీ చెన్నై ఓపెన్ ఫైనల్లో ఓటమిపాలయ్యాడు. శనివారం ఇక్కడ జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో బాంబ్రీ 5-7, 6-3, 5-7తో జోర్డాన్ (ఆస్ట్రేలియా) చేతిలో ఓడిపోయాడు. రెండున్నర గంటల పాటు హోరాహోరీగా సాగిన మ్యాచ్‌లో తొలి సెట్‌లో ఇద్దరూ పరస్పరం పదునైన సర్వీస్‌లతో ఆకట్టుకోగా.. జోర్డాన్ సెట్‌ను కైవసం చేసుకున్నాడు. ఇక రెండో సెట్‌లో బాంబ్రీ దూకుడుగా ఆడి ప్రత్యర్థిని ఖంగు తినిపించాడు. నిర్ణయాత్మక మూడో సెట్‌లో ఆస్ట్రేలియన్ టాప్ సీడ్ ఆధిపత్యం కనబరిచి మ్యాచ్‌ను కైవసం చేసుకున్నాడు.

ధనాధన్‌కు సిద్ధం

- నేటి నుంచి టీ20 సిరీస్
- ఏడాది తర్వాత జట్టులోకి రైనా
- ఐపీఎల్ కుబేరుడు జైదేవ్‌పై అందరి కండ్లు
- ప్రయోగాల బాటలో దక్షిణాఫ్రికా

వన్డే సిరీస్ గెలుపు నింపిన ఉత్సాహంలో భారత్.. ఓటమి బాధను లెక్కచేయకుండా ప్రయోగాల బాటలో దక్షిణాఫ్రికా..ఇరుజట్లు మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు సిద్ధమైన వేళ, కొత్త ముఖాల చేరికతో పొట్టి ఫార్మాట్ సరికొత్త జోష్‌ను సంతరించుకున్నది. జోరు కొనసాగిస్తూ ఈ సిరీస్‌నూ దక్కించుకోవాలని విరాట్ సేన తపిస్తుండగా, నాలుగోసారి సారథి మారడంతో సఫారీల ఆటతీరు ఎలా ఉంటుందనేది ఆసక్తికరం. తిరుగులేని టీమ్‌ఇండియా తమ ఆధిపత్యాన్ని మరోసారి కొనసాగిస్తుందన్న నమ్మకం అభిమానుల్లో నెలకొన్న ఈ నేపథ్యంలో తొలి టీ20 మ్యాచ్ ధనాధన్ పండుగను తీసుకొచ్చేందుకు సిద్ధమైంది.


కోహ్లీ

పిచ్, వాతావరణం
వాండరర్స్ వికెట్ బ్యాటింగ్‌కు అనుకూలం. భారీ స్కోర్లు నమోదయ్యే అవకాశం ఉంది. సాయంత్రం జల్లులు కురువొచ్చు.

సా.6 నుంచి సోనీ టెన్-1, టెన్-3లో

43 టీ20ల్లో 2వేల పరుగుల మైలురాయిని అందుకునేందుకు కోహ్లీకి కావాల్సిన పరుగులు.

6 దక్షిణాఫ్రికాపై టీ20ల్లో భారత్ రికార్డ్

జొహన్నెస్‌బర్గ్: వన్డే సిరీస్‌ను రికార్డు స్థాయిలో కైవసం చేసుకున్న టీమ్‌ఇండియా గెలుపు సంబురాలను పూర్తి చేసుకుందో లేదో..అప్పుడే టీ20 సిరీస్ కూడా మొదలవుతున్నది. దక్షిణాఫ్రికాతో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా ఆదివారం ఇక్కడ తొలి మ్యాచ్ జరుగనున్నది. మిడిల్ ఆర్డర్ ఆల్‌రౌండర్ సురేశ్ రైనా, ఐపీఎల్ కుబేరుడు జైదేవ్ ఉనద్కట్, కర్ణాటక యువ సంచలనం కేఎల్ రాహుల్ భారత జట్టులో చేరారు. ఈ ముగ్గురు ఆరో వన్డే ఆరంభానికి రెండు గంటల ముందు నెట్స్‌లో సాధన చేశారు. ఇక సీనియర్లందరికీ విశ్రాంతి ఇచ్చి 2019 ప్రపంచకప్ దృష్ట్యా ప్రయోగాల బాట పట్టిన దక్షిణాఫ్రికా జట్టు బలహీనంగానే కనిపిస్తున్నది. జేపీ డుమినీ సారథ్యంలోని దక్షిణాఫ్రికా జట్టులో కొత్త ముఖాలు చేరాయి. జూనియర్ దాల, జాంకర్, స్మట్స్, రీజా జట్టులో చేరారు. స్పిన్ బౌలర్ ఆరోన్ ఫాంగిసో, షమ్సికి జతకలువనున్నాడు.


రైనా, బంగర్

ఈసా'రైనా'..

టీ20 సూపర్‌మాన్ సురేశ్ రైనా ఏడాది తర్వాత తిరిగి జట్టులో చేరాడు. 12 నెలల క్రితం ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌లో రైనా చివరిసారిగా ఆడాడు. 2015 నుంచి వన్డేలకు దూరమైన ఈ మిడిల్ ఆర్డర్ ఆల్‌రౌండర్‌ను వన్డే జట్టుకు ఎంపిక చేయకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యాడు. 2017 ఐపీఎల్‌లో గుజరాత్ లయన్స్ తరపున ఆడి 442 పరుగులు చేసిన రైనాను ఫిట్‌నెస్ నెపంతో పక్కకు పెట్టారు. అయితే గతేడాది డిసెంబర్‌లో యోయో పరీక్షను నెగ్గి ఫిట్‌నెస్ నిరూపించుకున్నాడు. తాజాగా ముగిసిన సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నీల్లో 314 పరుగులు (ఒక శతకం, 2 అర్ధశతకాలు) చేసి జోరు చూపించాడు. నాలుగో స్థానంలో అతికినట్టు సరిపోయే రైనా బౌలింగ్‌తోనూ సత్తా చాటగలడు. దీంతో ఇతడికి తుది జట్టులో స్థానం దాదాపుగా ఖాయమనే చెప్పాలి. ఈ సిరీస్‌లో సత్తా చాటితే, మార్చిలో శ్రీలంకతో జరుగబోయే టీ20 సిరీస్‌లోనూ అవకాశం లభిస్తుంది. అక్కడా ప్రతిభ కనబరిచి వన్డే జట్టులో అవకాశం సంపాదించాలని, 2019 ప్రపంచకప్ ప్రాబబుల్స్‌లోనూ చోటు దక్కించుకోవాలని రైనా ప్రణాళిక సిద్ధం చేసుకున్నాడు. దీంతో ఈ డ్యాషింగ్ ఆల్‌రౌండర్ దక్షిణాఫ్రికాపై కళ్లు చెదిరే ఇన్నింగ్స్ ఆడేందుకు సిద్ధమయ్యాడు.

'జై'కొట్టేనా..

టీమ్‌ఇండియా పేస్ విభాగంలో జైదేవ్ ఉనద్కట్ చేరడంతో కెప్టెన్ విరాట్ కోహ్లీ తుది జట్టులో ఎవరిని తీసుకుంటాడనేది ఆసక్తికరంగా మారింది. బుమ్రా, భువనేశ్వర్ జోడీ ఈ పర్యటనలో విజయవంతమైంది. దీంతో ఆ జోడీనే కొనసాగిస్తాడా లేక బుమ్రాకు జతగా జైదేవ్‌కు అవకాశం ఇస్తాడో చూడాలి. గతేడాది అక్టోబర్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 మ్యాచ్ నుంచి భారత్ లెఫ్టార్మ్ సీమర్‌ను కొనసాగిస్తూ వస్తున్నది. శ్రీలంతో జరిగిన టీ20 సిరీస్‌లోనూ భువీ విశ్రాంతి తీసుకోవడంతో జైదేవ్ ఆడిన సంగతి తెలిసిందే. తాజాగా ఐపీఎల్ వేలంలోనూ ఈ స్టార్ బౌలర్‌ను రూ.11.5 కోట్లకు రాజస్థాన్ దక్కించుకోవడంతో, టీ20 సిరీస్‌లో ఇతని ప్రదర్శన ఎలా ఉండబోతుందన్నది ఆసక్తికరంగా మారింది. ఆరో వన్డేలో అదురగొట్టిన శార్దూల్ ఠాకూర్ కూడా తుది జట్టులో చోటు కోసం రేసులో ఉన్నాడు.

ఎవరెవరుంటారు

టీమ్‌ఇండియా తుది జట్టులో ఎవరెవరుంటారనేది ప్రస్తుతం ఉత్కంఠగా మారింది. కేఎల్ రాహుల్ చేరికతో బ్యాటింగ్ ఆర్డర్‌పైనా చర్చ జరుగుతున్నది. ధవన్, రోహిత్ కొనసాగే అవకాశం ఉండటంతో మూడో నంబర్‌లో కోహ్లీ, నాలుగో స్థానంలో రైనా ఆడుతారు.


డుమిని

ఐదో నంబర్ ఆటగాడిగా శ్రేయాస్ అయ్యర్, మనీశ్ పాండేల్లో ఒకరిని తీసుకోవచ్చు. ధోనీ, పాండ్య ఎలాగూ చివర్లో దుమ్మురేపేందుకు సిద్ధంగా ఉన్నారు.

త్రీ'డీ'తో ప్రమాదం

డివిలీయర్స్, డుమినీ, డేవిడ్ మిల్లర్..ఈ ముగ్గురు సీనియర్లతోనే భారత్‌కు ప్రమాదం పొంచి ఉన్నది. వన్డేల్లో తన స్థాయికి తగ్గ ఆట చూపించలేకపోయిన డివిలీయర్స్ పొట్టి ఫార్మాట్‌లో గట్టిగానే దంచేందుకు సిద్ధమయ్యాడు. ఏబీని అడ్డుకోవడంపైనే భారత విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి. కెప్టెన్ డుమినీ, మిల్లర్ వన్డే సిరీస్ చివర్లో కాస్త ఆకట్టుకోవడం సఫారీలకు ఊరటనిచ్చే అంశం. వన్డేల్లో పెద్దగా అవకాశం రాని బెహార్డిన్ టీ20ల్లో శక్తిమేర రాణించేందుకు సిద్ధమయ్యాడు. పెలుక్వాయో, మోరిస్ జట్టులో కొనసాగనుండగా.. నాలుగో వన్డే హీరో క్లాసెన్, దాల, రీజా అరంగేట్రం చేసే అవకాశం ఉన్నది.

టీ20 సిరీస్ షెడ్యూల్

మ్యాచ్	తేది	వేదిక
తొలి టీ20	ఫిబ్రవరి18	జొహన్నెస్‌బర్గ్
రెండో టీ20	ఫిబ్రవరి21	సెంచూరియన్
మూడో టీ20	ఫిబ్రవరి24	కేప్‌టౌన్

జట్లు (అంచనా)

భారత్: కోహ్లీ (కెప్టెన్), ధవన్, రోహిత్, రైనా, పాండ్య, ధోని, శ్రెయాస్/మనీశ్, చహల్, కుల్దీప్, బుమ్రా, జైదేవ్/శార్దూల్. **దక్షిణాఫ్రికా:** డుమినీ (కెప్టెన్), డివిలీయర్స్, రీజా, స్మట్స్, బెహార్డిన్, క్లాసెన్, మిల్లర్/బెహార్డిన్, జాంకర్/ మోరిస్, ఫాంగిసో, పెలుక్వాయో, షమ్సి

“ ప్రపంచ మేటి బ్యాట్స్‌మెన్‌లో కోహ్లీయే అత్యుత్తమం.వన్డే సిరీస్ గెలుపు ఘనత పూర్తిగా కోహ్లీకే దక్కుతుంది. ఎందుకంటే బ్యాటింగ్‌లో, జట్టును ముందుండి నడిపించడంలో అతని తీరు అనిర్వచనీయం. కోహ్లీని ప్రశంసించడానికి మీకు పదాలు దొరకవు. మీ స్థానంలో నేను ఉంటే కొత్త ఆక్స్‌ఫర్డ్ నిఘంటువు కొనుక్కుని పదసంపదను పెంచుకుంటా. – **రవిశాస్త్రి**